ప్రసవ వైద్యము

అను

ప్రసూతి తంత్రము

దేశీయవైద్యులకు "ప్రసవవైద్యము అను ప్రసూతితంత్రము" లనబడు
నట్టియు యల్. ఐ. యమ్. వైద్యవిద్వాన్. భిషక్ ఆయుర్వేద
విశారదులకు ఉపయోగించునట్టిదియు
నగు గ్రంథము

-: గ్రంథకర్తలు :-

డా. పసుమంటి దొడ్డయాచార్యులు

రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు

భిషక్, ఆయుర్వేదవిశారద, ఆయుర్వేదాచార్య, హిందీప్రచారక్ అండ్
మెడలిస్టు, ఆయుర్వేద-హిందీ పండితులు, ఆలిండియా ఆయు
ర్వేద మహామండలి అండ్ విద్యాపీఠము లాహోరువారి
ఆయుర్వేదవిశారదవరకు పరీక్షలకు ఛీఫ్ ఎగ్జామినరున్ను
హిందీపండిట్, పి. యమ్. హైస్కూలు
రేణిగుంట (చిత్తూరుజిల్లా)

&

లక్ష్మీదేవి

రిజిష్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు
మెంబరు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్
గవర్నమెంటు ఆఫ్ మద్రాసు

1950

దేశీయవైద్య వేసంగి పాఠశాల

[ఈ ఉపన్యాసము జూలై 1941 ఆయుర్వేదకళలో ప్రకటింపబడినది.]

15-5-41 తేదీన ఈపాఠశాల ప్రారంభించబడినది. దీని కనుబంధముగా ఒక వైద్యాలయము స్థాపించబడినది. ఈపాఠశాలకు ౬౦ మంది విద్యార్థులుగలరు.

దీనికి ప్రిన్సిపాలు డా॥ యం. దొడ్డయాచార్యులుగారు,
ఆయుర్వేదాచార్య, రేణిగుంట.

దీని ప్రారంభోత్సవము జరిపిన
డా. యస్. లక్ష్మీదేవి
(మెంబరు, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్) గారి
ఉపన్యాస సారాంశము :.

అధ్యక్షా, సోదరులారా!

ఈనాడు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ సభ్యులుగు మాకుచూపిన సన్మానమునకు, స్వాగతపత్రమునకు వందనములు. మాసోదర మెంబరగు శ్రీజియ్యరుదాసుగారును, పాలకవర్గమువారును, ఈదేశీయవైద్య వేసంగి పాఠశాలయొక్క వైద్యశాలకు ప్రారంభోత్సవము జరుపవలసినదిగా నన్ను కోరిరి.

ఇంగ్లీషుడాక్టర్లలో లేడీడాక్టర్లు, మంత్రసానులు ప్రాముఖ్యతవహించినట్లే మన దేశీయవైద్యమునకూడ స్త్రీవైద్యురాండ్రు, దేశీయ మంత్రసానులు అభివృద్ధిగాంచిననే మనదేశమునకు ఉన్నతినందగలదు. ఇట్టిదేశీయ వైద్యశాలలందు స్త్రీవైద్యురాండ్రకు గూడ ప్రాముఖ్యతగలదని సూచించుటకే నన్నీ మహత్కార్యమునకు నియమించిరని తలంతును. అందుచే ఈవైద్యశాలను ప్రారంభించుచు, నాశక్తికొలది స్త్రీరోగులకు సేవచేయునటుల శపథము చేయుచున్నదానను.

ఇట్టి సన్మానసభ జరుపు గౌరవము బెజవాడ తర్వాత కుంతీరాలకే లభించుట ప్రశంసనీయము.

ఇట్టి సమావేశములవలన బోర్డుమెంబర్లయొక్క అభిప్రాయములను, కార్యములను, వైద్యసోదరులు, దేశీయులు తెలిసికొనుటకును వైద్యసోదరుల అభిప్రాయములను బోర్డుమెంబర్లమగు మేము తెలిసికొని మాకార్యవిధానమును నిర్ణయించుకొని బోర్డునందు పనిచేయుటకును మిగులతోడ్పడ గలవు.

మాస్వీయచరిత్ర.

దేశీయ వైద్యముతోటి నా సంబంధమును, సేవనువివరించుటకు ముందు నాజీవితమునందలి అభిరుచులను చరిత్రముకొంత చెప్పుట అవసరము. నేను రసప్రదీపిక గ్రంధకర్తలగు శ్రీమాన్ ముడుంబ వెంకటాచార్యులవారి కుటుంబమున పుట్టితిని. ఈగ్రంథమునకు వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారు వ్యాఖ్యానము వ్రాసియుండుటయే మాపూర్వీకుల వైద్య విద్యాపారంగతత్వమును తెలుపుచున్నది. మేము [illegible]సంస్థానపు రాజవైద్య కుటుంబము వారము. ఆనువంశిక వైద్యులము.

కమలానెహ్రూ ఆసుపత్రి.

దేశీయనాయకులుగా తలచబడు శ్రీగాంధీగారు విదేశీయవైద్య విధానమునకై పరదేశములకు పంపుటకై దేశీయులనుండి ౯ లక్షల రూపాయలు పిండి గొప్పదేశద్రోహమొనర్చుట చాల విషాదకరము. వారిజాతీయత నేతిబీరకాయలోని నేతివంటిదే. వారి దేశద్రోహకర ప్రయత్నమునకు విరాళములిచ్చి ద్రోహమొనర్చిన దేశీయులు విచారశూన్యులు! సదరు ఆసుపత్రియందు దేశీయ వైద్యవిధానమునకు నూదిమోపునంతైనతావీయబడలేదు. తమప్రక్రమను ఈదారుణము అలహాబాదు (ప్రయాగ)లో జరుగుచుండగా ఆల్ ఇండియా ఆయుర్వేద మహామండలి (లాహోర్) పెద్దలు నిద్రించుట బాగులేదు. మన మద్రాసుకూడ ఈదేశద్రోహకార్యమున పాలుపంచుకొనుట మరింత విషాదకరము. ఇంగ్లాండునందు ఇట్లు పరదేశవైద్య విధానమునకై చందాలు వసూలు చేయుటకు వీలగునాఅని ప్రశ్నింతును,

మద్రాసు ప్రభుత్వము—ప్రార్థన గాథలు:—

మద్రాసు రాష్ట్రమునందు ఆరోగ్యరక్షణ భారమును వహించుటకై 6 వేలవైద్యులు తరతరములనుండి వేలకొలదిగ్రామాలయుల దారిబత్తెములను, జీతములనయిచ్చి విదేశీయుని స్వగ్రామజనరంజనా గవర్నమెంటువారు తెచ్చుచున్నారు. వీరికి దేశీయవైద్యము, వైద్యులు అనిన గిట్టదు. ప్రభుత్వదేశీయవైద్య పాఠశాల ఇట్టివారివలన దిగజారక యేమగును!

డా॥ లక్ష్మీపతి, ప్రొఫెసర్ జి. రాజన్, ఆరోగ్యస్వామిముదలియార్, తిరుమలరావు మున్నగువారు మనదేశమునపుట్టిన పాపముచే ఇందుకు అనర్హులా! మనపాలకుల స్వదేశమగు ఇంగ్లండున యిట్టివిజరగునా? మన భారతదేశమునుండి భారతీయుని యెందుకు ఆహ్వానించి నియమింపరు! మన స్వజనులు మన భారతదేశీయవైద్య విధానమునందు చిరానుభవముగలవారై యుండితీరవలెను.

సెంట్రల్ యిండియన్ మెడిసిన్ బోర్డులో చేయవలసినపని

వైద్యులలో రాజకీయభేదములవు

ఎ. బి. సి. తరగతి విభేదమువలె దేశీయవైద్యులలో ఏ. బి. తరగతిభేదము మనకు గొప్పచిక్కు. ఇది ఇంగ్లీషువారికికూడ లేదేమి! కాన దీనిని వెంటనే బోర్డువారు తొలగించితీరవలెను.

రిజిష్ట్రేషనులో యిప్పుడు అవకాశమునుండుటచే మానవమునకల వేలకొలది వైద్యులు రిజిష్టరు చేయించుకొనలేదు. కాన రిజిష్ట్రేషను కాలమును 1, 2 సం॥ లు పొడిగింపుము.

రిజిష్టరైనను కొందరికి మాత్రమే వారిలో ఉద్యోగార్హతగలదను జి. ఓ. ను గవర్నమెంటువారు ఎవరు సృజించిరో కాని మనలోనిపాపము యొక్క ప్రతిబింబమేయది! విభేదములను కల్పించుపిశాచమేయది! గ్రామపంచాయతులందలి వైద్యశాలలందు ఉద్యోగముల కర్హులగు బి. క్లాసు వైద్యులు పలువురుగలరు. కాన ఈ జి. వో. ను రద్దుపరచింపుము.

ప్రభుత్వ దేశీయవైద్య పాఠశాలను కళాశాలగచేయించి దేశీయవైద్యము నేర్పుటకు ఆచార్యులు మున్నగు సమర్థులగు లెక్చరర్లను, శస్త్రకర్మాదులను

నేర్పుటకు ఉన్నత పరీక్షలనిచ్చిన యం. డి. వగైరా లెక్చరర్లను యేర్పరచి 5 సం॥ ప్రణాళికచే దేశీయ పద్ధతులపై శస్త్రవైద్యమును, ఆయుర్వేద ఇంజక్షనులను నేర్పించు పురస్కారణములను తెప్పింతుము.

జనరలు హాస్పిటలువలె దేశీయకేంద్రవైద్యశాలను మద్రాసున పెట్టింతుము.

దేశీయ స్త్రీ వైద్యురాండ్రు—
దేశీయ మంత్రసానులు:—

దేశీయ స్త్రీ వైద్యురాండ్రు, దేశీయ మంత్రసానులు ఉద్ధరింప బడవలయునని దేశమునకుచాటి ఆ కార్యముల నెరవేర్చుటకే, నాకు చాల అవమానకరమైన ఈక్లాసిఫికేషను రిజిష్ట్రేషను చేయించుకొని మెడికలుబోర్డున ప్రవేశించితిని.

బోర్డున ప్రవేశించి పనిచేసిననేగాని బయటనుండిన సమముగ పని చేయుటకు అవకాశముండదని రిజిష్టరు చేయించుకొంటినేగాని నిజముగ నిది అవమానకరమే!

దేశీయ స్త్రీ వైద్యురాండ్రకు ప్రత్యేకశిక్షణ శాలాశాల ఒక్కటైనను స్థాపింపవలయును. దేశీయమంత్రసానులు మన రాజధానియందు 20 వేల మందిగలరు. వీరందరు తరిఫీదుపొంది రిజిష్టరుచేయబడి అభివృద్ధి గాంచిననే దేశీయవైద్యులకు గ్రామములందు పరపతికొండును.

ఈ పనులన్నియు పురుషవైద్యులకు అంతగాపట్టవు. స్త్రీ మెంబరు నాళిఘులలో ఇవి ముఖ్యములు.

లేనిచో ఇంగ్లీషు మంత్రసానులు లేడీడాక్టర్లు పట్టణములేకాక గ్రామములగూడ ఆక్రమించి దేశీయవైద్యులకు నిలువ నీడలేకుండ తమసహచరులగు ఇంగ్లీషువైద్యులను, ఆవైద్యవిధానమును వ్యాపింపచేతురు.

బహిరంగసభలు - ప్రచారము:-

ఈకేంద్ర దేశీయవైద్య సంఘసభ్యులు అటు రామేశ్వరమునుండి ఇటు బరంపురంవరకును, అందునుండి బెంగుళూరు, బళ్ళారి, హైదరాబాదు

వరకు ప్రతిపట్టణము, పల్లెతిరిగి సభలుచేసి. ఉపన్యాసములు వగైరాలద్వారా దేశీయ వైద్యసంఘములను స్థాపించుచు కాంగ్రెసుసంస్థవంటి బలీయమగు సంస్థగా నేర్పడవలెను.

వైద్యులసభల నేగాక ప్రజలలో ప్రబోధము గల్గించుటకు బహిరంగ సభలను ప్రతిసారను తమప్రచారసమయమున ఏగాంధీపార్కునో, మైదానమునో జరిపిన చాల ప్రయోజనము చేకూరగలదు. ముఖ్యముగ వైద్యులను, వైద్యాభిమానులనుగూడ మన ఆయుర్వేద పరిషత్తున పావలా చందాదారులుగా చేర్పించిననాడు కాంగ్రెసుసంస్థవంటి సంస్థయగును. దానిచే దేశీయ వైద్యులు, దేశీయవైద్యము ఉద్ధరింపబడి ఇంగ్లాండునందలి ఇంగ్లీషు వైద్యమువలె, మనదేశమునందు మన దేశీయవైద్యము ఉన్నతస్థానము నందగలదు.

శ్లో॥ భిషజాం సాధు వృత్తానాం భద్రమాగమశాలినాం
అభ్యస్తకర్మణాం భద్రం భద్రం భద్రాభిలాషిణాం॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

—000—

అనుబంధము 2

1928 సం||రం|| డా. ముదుంబ లక్ష్మీదేవిగారి వ్యాసము.

దీపావళిపండుగ.

ఉప్పుపట్టేని ఒకబాలుడు బజారులో చిత్రముగా త్రిప్పుచు మనుష్యులగుంపును చిత్రముగా తప్పించుకొనుచు కెవ్వున కేకవేయుచు పరుగెత్తి పోవుచున్నాడు. ప్రక్క కొట్టుదగ్గఱ ఎవరో పొడుగుపాటిమనిషి నిల్చుండి మేజాబల్లమీది నీళ్ళబాల్చీలో రకరకాల మందుబిళ్ళలువైచి పాములు, బాతులు, పడవలు, పిట్టలు ఒకటేమిటి అనేకరూపాలు పుట్టించి చూడ వచ్చినవాళ్ళందరిని బొమ్మలవలె నిల్చిపోయేలాగు చేయుచున్నాడు.

నేను మనస్సులో "ఆహా ! దీపావళి ఎంతమంచిపండుగ !!" అనుకొన్నాను. రేపువచ్చి తప్పక యిటువంటి చిత్రాలన్నీ కొని తీసికొనిపోవలె ననుకొనుచు నేను బజారువీధిమళ్ళి ఇంటివైపుకు వచ్చుచున్నాను.

అప్పుడే మోతేవారి జ్యాటుమిల్లు ఆరుగంటలకూత కూసినది. నా జతగాడు సత్యనారాయణ కసరత్తుచేసి బడినుండి యింటికిపోవుచు దారిలో నా కెదురుపడినాడు. మేమీలాగు మాట్లాడినాము.

నేను—ఈవేళ బజా రేలాగున్నదనుకొన్నావు ? కేవలము కన్నుల వైకుంఠమే. బాణసంచా కొనుక్కొందుకు-మఱి- మన మెప్పుడు వెళ్లుదము?

సత్య—నేనీయేడు ఏమీకొనను. నేనేకాదు. మనతరగతిలో పిల్లలందఱము బాణసంచాకాల్చడము మానివేయవలెనని నిశ్చయము చేసికొన్నాము.

నేను—(ఆశ్చర్యముతో) ఇదేమి ప్రారబ్ధము? విదేశపుబాణసంచా మానితే మానవచ్చును కాని- స్వదేశపువాటికేమి?

సత్య—ఏవీ కాల్చకూడదు. మనవాక్యరచనమాష్టరుగారు శ్రీమాన్ ముదుంబ, నరసింహాచార్యులుగారు ఈవేళ ఆపండుగు పుట్టుపూర్వోత్తరాలన్నియు. చెప్పినారు. ఇప్పుడు మనమున్నస్థితిలో బాణసంచా కాల్చడము ఎంతబుద్ధితక్కువో మాకు బాగుగా తెలిసినది.

ఆమాట వినగానే నామనస్సు చివుక్కు మన్నది. నిజముగా నాకా మేష్టరుగారిమీద చాలకోపము వచ్చినది.

నేను—ఆయనమాయలోపడి మానితే మీరు మానండి. నేనుమాత్రము మానను. ఏడాదికొకసారి గాలిని శుభ్రపరచుటకు మనవాళ్ళు పెట్టిన ఈ పండుగమానుతానా !! ఎంత తెలివితక్కువ !

సత్య—నాకెందుకు ? రేపు ఆకథవింటే నీవే మానుతానంటావు.

నేను—నేనంత పిచ్చివాడను కాను.

సత్య—సరే. రేపు మరల కలుసుకొందము.

అనుచు అతడు తన ఇంటికి పోయినాడు. నాకేదో మాయబెంగవచ్చి పడినది. ఎంతప్రయత్నము చేసినను తోచుటపడలేదు. నడిచి యేలాగో యిల్లు చేరినాను.

రాత్రిసరిగా నిద్రపట్టలేదు. తెల్లవారినది. ఆవేళ నరకచతుర్దశి. "ఈరెండురోజులు ఆ మేష్టరుగారి కంటబడకుండ దీపావళినాడేలాగైన బాణసంచా కాల్చితీరవలెను" అని నిశ్చయముచేసికొన్నాను కాని ఆరోజు సాయంకాలము మాబడిలో స్నేహితులలో బల్చికొట్టుకొనుచు ఇట్టే ప్రక్కకు చూచితినిగదా; చేత బెత్తము తీసుకొని నిలువబడి ఆ వాక్యరచన మేష్టరుగారు ప్రత్యక్షమైనారు. నాగుండె గుబలుమన్నది. "నాకెందుకు ఈభయం. ఆయన ఎన్ని చెప్పినను నేను లొంగను. మనస్సు నల్లరాయిగా చేసికొందును" అని నాకు నేనే ధైర్యము చెప్పుకొన్నాను. ఇంతలో మా తరగతి దుడుకుకుర్రవా డొకడు ముందుకువెళ్ళి "పంతులుగారూ! నరసింహమూర్తి బాణసంచా కాల్చడము మానడట. హరిహరబ్రహ్మాదులు దిగివచ్చి నను నాచేత మాన్పించలేరనుచున్నాడండి" అన్నాడు.

"అతనిమాట కేమిగాని రేపు నీవేమి చేయుటకు నిశ్చయించుకొన్నావు?" అన్నారాయన. ఆ పిల్లవాడు "నేనెంతమాత్రము కాల్చను. అసలు మా యింటిలోనికి బాణసంచా అన్నమాటే రానివ్వనన్నాడు.

అప్పు డిద్దరుముగ్గురు కుర్రవాళ్ళు ముందుకు వచ్చి 'పంతులుగారూ! ఆకథ మళ్ళీచెప్పండీ! నిన్న మేము వినలేదు. మేముకూడ బాణసంచా కాల్చుట మానివేయుదుము'' అన్నారు.

ఉపాధ్యాయులు నావైపుతిరిగి ''ఏమి నరసింహమూర్తి! చెప్ప మన్నావా?'' అన్నారు.

నాకు ఇష్టములేకపోయినను వెంటనే ''చెప్పండి'' అనుమాట నానోటినుండి జారివచ్చివేసినది.

''మరి-ఆటమానివైచి అందఱునాపమీదకువచ్చి శ్రద్ధగావినెదరా?'' అనుచు ఆయన ఆచార్యాశ్రమముదగ్గఱ సావిడిమీదిచాపపై కూర్చున్నారు. మేమందఱమువెళ్ళి చుట్టును కూర్చున్నాము. ఆయన ముందుగాచెప్పిన మాటలివి.

''మీరు నాకు భయపడికాని, తొందరపడి కాని నేను చెప్పినట్లు నడచుకొందుమని మొగమిచ్చకపుమాటలు చెప్పవద్దు. నిర్భయముగా అడిగి మీకుతోచిన సందేహములన్ని తీర్చుకొని మనస్సు మార్చుకోవలసి యుండిన తప్పక మార్చుకొనుడు. ఎవరేమనుకొన్ననుసరే నేనీతప్పుపని చేయుట మానననిచెప్పే మొండివాడు ఎందుకుపనికిరాడు. ఎన్ని ప్రయత్నాలైన చేసి చెడు కోరికలను చెడు అలవాటులను తరిమివైచి మనమనస్సులు బాగుపఱచుకొనుట కొరకే మనమీ ప్రపంచకమున మనుష్యులముగా పుట్టినామన్నమాట మఱచి పోకుడు.''

నేనూరుకోలేదు ''ఏమండీ మేష్టరుగారూ; మంచివని తోచినపనులన్నీ మనము చేయగలమా? చెడ్డవి పూర్తిగ మానివేయగలమా? చదువుకొనేపిల్లలు బ్రహ్మచర్యవ్రతంపూని కారపుతిండ్లుమాని మునులవలె నిష్ఠగా ఉండవలె నన్నారుకదా? ఈకాలములో ఎవరైన అలాగున ఉండగలరా?'' అన్నాను.

పంతులుగారు అన్నారు. ''అబ్బాయీ! నూతిలో కప్పలాగున అందఱు నీవంటివారే అనుకోకు. ఏకాలములోనైనా మంచిచెడ్డ లుండక మానవు. నీవు అహమ్మదాబాదు సబర్మతీ ఆశ్రమమునకును హరిద్వార గురు

కులాశ్రమమునకును పోయిచూచినట్లయితే అక్కడ చదువుకొను పిల్లలనిష్ఠకు నీవు చాల ఆశ్చర్యపడెదవు. అట్టి దీక్షగలవా రక్కడ నీకు వందలకొలది కాన్పింతురు. దేవునిదయ ఉన్నట్లయితే పవిత్రచరిత్రులైన మనపాఠశాల ఉపాధ్యాయుల మంచిబోధలవలన మీరును చిత్తసంశుద్ధి పొందినవారై మన మహావిద్యాలయమును ఆంధ్రదేశమున కంతటికి ఆదర్శప్రాయంగా ఉండే లాగున చేయగలుగుదురు.

ఈమాటలు వినగానే నాకెంతో సంతోషము వచ్చినది. "అలాగున జరిగించినట్టె మనము జన్మమెత్తినందుకు ఫలము అనుకొన్నాను. ఉత్సాహముతో తలవూపుచు "చెప్పండి, చెప్పండి. కథ అన్నాను.

౨

పగలు నాలుగుగంటలు కొట్టుచున్నప్పు డాయన. కథ ప్రారంభించినారు. కథ పూర్తి అగునప్పటికి సాయంత్రము రమారమి 7 గంటలైనది. పిమ్మట ఆకథకును మనదేశములో ఇప్పుడు జరుగుచున్న గాంధిగారి సహాయ నిరాకరణ కథకును సంబంధము కలిపిచెప్పిన సంగతులు పూర్తియై నేను తెల్లబోయి లేచి ఆకాశ మంటుకొనుచున్న ఊహాలతో ఇంటికి వెళ్ళబోయేసరికి రాత్రి ఎనిమిది దాటిపోయినది.

ఎంత తెలస్యమైతే నేంగాని నాకుచాలా క్రొత్తసంగతులు తెలిసినని దీపావళిపండుగ గుట్టుమట్టులన్నీ పూర్తిగా తెలిసిపోయినవి. నాకు తెలిసిన సంగతులన్నియును మన తెనుగుదేశములో ఉండే పిన్నపెద్ద లందరికి తెలిసేలాగుచేసి ఈబాణసంచాపిచ్చి పోగొట్టవలెనని నాకు గట్టిపట్టుదల కలిగినది. ఏమంచిపనియైనను లోకములో వ్యాపించవలెనంటే మాటలవల్లకంటె, చేతలవల్లనే త్వరగా అవుతుందని మాపంతులుగారి ఉద్దేశ్యము. "ముందు నీవు చేసి, తర్వాత స్నేహితులచేత చేయించు. అదేక్రమముగా లోకమెల్ల వ్యాపించు" నని వారిబోధ. వారు చెప్పినది కొంతవరకు నిజమే కాని నాకు తెలిసిన సంగతులన్నియును నావంటికుఱ్ఱవాళ్లకు తెలియజెప్పితే వారు వెంటనే

మాబడిపిల్లలవలె చేయడమునకు సిద్ధపడుదురని నాకొక గట్టినమ్మకమున్నది. అందుచేత నామనస్సులో బాగుగా నాటుకొనిపోయిన కథలోని ముఖ్యమైన సంగతులుమాత్రము పిల్లలకు తెలిసేలాగు నేనిందు వ్రాయుచున్నాను. మిగిలినవి మీరే ఆలోచించి తెలిసికొండు.

పదునైన పెద్దకోరలు. పొడుగయిన ముట్టె బలముగల గిట్టలు. పొట్టితోక, మెడనిండజూలు చూడగానే గుండెబ్రద్దలయేలాగు భయంకరమైన అడవిపంది అవతారమెత్తినాడు విష్ణుమూర్తి. ఎత్తి ఏమిచేసినాడు? అన్నిలోకాలు గజగజవణకిపోయేలాగు మొదట గట్టిగా ఘర్జించినాడు. వెంటనే తిన్నగా పోయి హిరణ్యాక్షుని గుండెలలో ఒక్కపోటుపొడిచి పడగొట్టి కోరలతో ఒడలంతా చీల్చివైచి గిట్టలతో మట్టించి ఆరక్తప్రవాహములో రెండుసార్లుపొర్లి తోక త్రిప్పుకొనుచు ముందుకుపోయి కనబడిన దుష్టరాక్షసుల నందరిని ఈలాగే చిత్రవధచేసివచ్చి రూపముపొందిన కోపదేవతలాగు భయంకరాకారముతో నిలబడినాడు.

హిరణ్యాక్షుడు చాలాదుర్మార్గుడు. తాను చెడిపోవడమే కాకుండ లోకమంతా పాపములో పడిపోయేలాగు చేసినాడు. వానిచంపి ఆపడిపోయిన భూదేవిని పైకి తేవడానికే విష్ణుమూర్తి ఇంత తామసాకారము తాల్చవలసివచ్చినది. భూజనులంతా విష్ణుమూర్తి చేసినపనికి చాలా సంతోషించినారు. "దుర్మార్గపురాక్షసులను చంపి ప్రజలకు సౌఖ్యము కలుగచేయుటకు నీవంటి అద్భుత పరాక్రమముగల రాజునే మాకు దయచేయవలె" అని వాళ్లంతా వెఱ్ఱివాళ్ళయి హరిని కోరినారు. "నావంటి తామసమూర్తిప్రాణులను చంపడమునకే కాని ప్రజలను రక్షించడమునకు పనికిరాడు" అన్నారాయన. వాళ్లు నమ్మలేదు. గట్టిపట్టు పట్టినారు. హరి దయాసముద్రుడు. 'సరే' అని మాయమైపోయినాడు.

వెంటనే వాళ్ళకోరికకు ఫలముగా నరకుడు పుట్టినాడు. వాని పరాక్రమము చెప్పశక్యముకాదు. పెద్దవాడై పశుబలమువల్లనే లోకమునకంతకు

చక్రవర్తి అయినాడు. ఎంతబాగుగా పరిపాలించినాడు అనుకొన్నారు? త్రాగుబోతులు, జూదగాళ్ళు, దొంగలు, హంతకులు, డాంబికులు, కుల ద్రోహులు, దేశద్రోహులుకూడా విచ్చలవిడిగా తిరుగుచు నరకుని పాలనక మువల్ల హాయిగా బ్రతికేవారు. కాని, ఇంకను ధర్మమే పట్టుకొని ప్రాకులాడుచున్న సత్యకాలపువాళ్ళకి మాత్రము కష్టాలు, దుఃఖములు తప్పినవి కావు. "మనకీ కష్టమెందుకు? నలుగురితో పాటు నారాయణా. మనమూ అధర్మముగా నేడుంటే తీరుపోతుంది" అని మిగిలినవాళ్ళుకూడ ఒక్కొక్కరే అధర్మపరులైపోయినారు. అంతా ఒక్కరకమైపోగానే స్వసౌఖ్యంకోసము పోట్లాడుచు కాట్లకుక్కలలాగు చెలరేగినారుప్రజ. భూలోకమంతా నరకలోకమైపోయినది. నరకుడును ఆయన పరిజనమును చేసేదుండగాలు చూచితే ప్రజలందరికి అసహ్యము వేసినది. రాజు ధర్మమూర్తిగా లేనియెడల రాజ్యానికెంతనష్టమో వాళ్ళకి బాగుగా నాటిపోయినది. అయితే ఏమిచేయగలరు మనసార చేసికొన్న పనికి? ఎంతవిచారించితే ఏమిలాభము? అప్పుడు రాజ్యములో వింతవింత మార్పులు ఎన్నికావలెనో అన్నీ ప్రత్యక్షమైనవి.

లోకములోఉన్న లేమాషాయే ఇది. ఒకసారిజరిగిన సంగతులవంటివే మరలమరల జరుగుచుండడము స్వభావము. పాశ్చాత్యవ్యామోహముపోగొట్టి మనకందరకు దేశభక్తి కలిగించవలెనని కిప్పుడు వైశ్యకులములో గాంధిగారు పుట్టినట్లే అప్పుడు ప్రజలలోఉండే అజ్ఞానము, భయము, చపలత్వము మొదలైనవి పోగొట్టి ప్రజలందరిని ధర్మమందాసక్తిగలవారినిగా చేసి వారి బాధలు పోగొట్టుడమునకు శ్రీకృష్ణమూర్తి యాదవకులములో అవతరించినాడు. యాదవులంటే ఇప్పటి మనగొల్లలతో సమానము. ఆకులములో పుట్టినాడు గనుకనే ఆయన సామాన్యజనుల కందరికి తెలిసేలాగున ధర్మబోధ చేయగలిగినాడు. ఆయన ముఖ్యముగా చెప్పినదేమంటే "మంచిపనులన్నీ మీరు చేయండి, ఫలం కలుగుననే ఆశతో చేయవద్దు. దేవుడనైన నేను చేయుమన్నానని నాయందు భక్తిచేతనే చేయండి. పనిచేయడమే

మీకంతుగాని ఫలముజోలి మీకక్కరలేదు. అది కలిగించేవాడను నేనే. ఆభారము నాకు వదలిపెట్టి మీ పనిమీద మీరుండండి."

దేశాలన్నీ తిరిగి ఇంకా అనేక ఉపన్యాసాలిచ్చినారాయన. "దైవాంశతో పుట్టిన మహానుభావుల సంచిబోధలువిని మనస్సులు మార్చుకోలేని నిర్భాగ్యులకు కఠినచిత్తులకు నరకుని పరిపాలనలో కష్టాలుపొందుచు తమ హక్కులన్నీ పోగొట్టుకొనడమే శిక్ష. మీరెప్పటికైనను పశ్చాత్తాపానికివచ్చి "నిజముగా మేము ధర్మమే నమ్మినాము. అధర్మము మాకక్కరలేదు." అని దైవసాక్షిగ చెప్పగలిగినట్లయితే తక్షణమునుండియే నరకుని ఆశ్రయించుట మానివేయండి. మీరందరూ ధర్మమే నమ్ముకొనిఉంటే మీకు మేలుకలుగుతుంది. తుచ్ఛమైన యిహసుఖము కోసము అమూల్యమైన ధర్మమును అమ్ముకోకండి. మీ ఆత్మలను నరకుడు బెదిరించునే కాని చంపలేడు. మీకే నిజముగా ధర్మనిష్ఠవుంటే ఆతడు చేసే అపచారాలన్నీ మీ పాలిటి ఉపచారములై పోకమానవు. ఒకవేళ చంపుతాడే అనుకోండి. ఎవరిని చంపుతాడు? మీ ఆత్మలకు చావులేదుకదా! ఈశరీరం పోగొట్టునా? అది పోతేమీకు మరీమంచిది. ఒక్కధర్మముతప్ప ఈ జన్మములో మీరు సంపాదించుకొన్నవేవీ మీతో రావు. ఆధర్మముమీదనే మీముందు జన్మముయొక్క సౌఖ్యమంతా ఆధారపడియుండును. కనుక ధర్మముకాపాడుటకోసము ఎంత కష్టమునైన పడుటకు వెనుదీయకూడదు" ఈలాగున ఒకటేమిటి చాలసంగతులు బోధించినారు.

ఆయన బోధవిన్న దేశభక్తియనే పవిత్రమైన అగ్ని ప్రజల అంతఃకరణములలో పుట్టి హృదయాలనుండి బయలుదేరి రక్తనాళాలలో దూరి కేశనాళికలగుండా ప్రవహించి శరీరమంతా ఆక్రమించి తృణప్రాయమైన స్వార్థచింతను పూర్తిగా దహించివైచి వారిని అత్యద్భుత స్వార్థత్యాగులుగా మార్చివైచినది.

ఈలాగున ఉంటూండగానే ఒకనాడు నరకుడు అపరాధం ఎఱుగని చాలామంది స్త్రీలను, పురుషులను పట్టి దిక్కులేని బాలికలను పదహారు వేలమందిని తెప్పించి చెఱయందుంచి అనేకవిధముల వారిని బాధించడము మొదలుపెట్టినాడు.

దారుణమైన ఆసంగతి జరిగిన మఱునాడే శ్రీకృష్ణుడు అనేకచోట్ల సభలుచేయించి ప్రజలందఱికి బాగా హుషారెక్కించినాడు. ఒకనాడు ఉదయము వారందఱు తీర్థప్రజలాగు బయలుదేరి యమునానదికి వెళ్ళి పవిత్రమైన ఆనీటిలో స్నానాలుచేసి తూర్పువైపు తిరిగి అంతా ఒక్కసారిగా సూర్యనమస్కారాలు చేయుచు "మేము ఈరోజు మొదలు ఈ నరకునకు ఇష్టమైన సహాయము చేయము. తిండిలేక ప్రాణముపోయిననుసరే, వీనిని తొలగించుటకు సిద్ధపడెదము. మమ్మింతటను ముక్కలుగ కోయుచున్నను సరే అహింసను విడము. అధర్మమునకు ఒడబడము. ఓకర్మసాక్షియగు భగవంతుడా! మేము మాట తప్పితిరిగే యెడల నీచండకిరణములచే మమ్ములను మాడ్చివేయుము!" అని ప్రమాణములు చేసిరి. ఈలాగే పంచభూతములను తలచుచు దృఢ ప్రతిజ్ఞలు పట్టిరి.

3

నరకరాజ్యములో ఆనాటికానాడు దైవప్రార్థనలు, హరిభజనలు ఎక్కువైపోవుచున్నవి. కొందఱు దేశభక్తులు అనేకచోట్ల ప్రచారము చేయుచు శ్రీకృష్ణుని దివ్యబోధ అనే అమృతవర్షమును జనుల హృదయక్షేత్రములమీద కురిపించివైచుచున్నారు. కొందఱు చాలానియమముగల వారై నిద్రాహారాలుమాని తపస్సుచేయుచు స్వార్థపరులగు కఠినచిత్తులకు మూగతనముచేతనే పాఠాలు నేర్పుచున్నారు.

నరకుడిదేమిటిరా చిలికిచిలికి గాలివాన అయేటట్లున్నది అని ప్రజాశక్తిచూచి చాలా గాబరా పడిపోయినాడు. అయితేనేమి? ఆతడేమీ ఊరకు

కోలేము. సామదాన భేదదండోపాయాలు పూర్తిగా ఉపయోగించినాడు. కాలిచ్చి కృష్ణుని తిట్టించినాడు. స్వార్థపరులు పాపానికి భయపడక శ్రీకృష్ణలీలలన్ని టికి పెడఅర్థాలుతీసి నోటికివచ్చినట్లెల్ల ప్రేలుట మొదలుపెట్టినాడు. ఆపాప పుమాటలు వినేవారెవరు? నరకుని ఏకపుత్రుడు భగదత్తుడే తండ్రి పరి పాలనావిధానము నాక్షేపించుచు శ్రీకృష్ణభక్తులైన తుంటురులైనవారి కారు లను ఖండించుచు ఎక్కడచూచిన తానేయై ఉపన్యాసా లిచ్చుచున్నాడు.

"శ్రీకృష్ణమూర్తి దైవాంశతో పుట్టిన మహానుభావుడు. దయాసము ద్రుడు. కులముకన్న గుణము గొప్పదని చూపుటకు ఆయన యదుకులమున పుట్టినాడు. సంసారములో నుండియు మోహమును గెల్వవచ్చునని చూపు టకు అనేకమంది భార్యలమధ్య నతడు అస్ఖలిత బ్రహ్మచారిగా నుండగలిగి నాడు. భక్తియు మంచినడతయు నున్నవాడు. వేదము, చదువరాని శూద్రు డైనను దైవసమానుడే అని ఆయన ప్రత్యక్షముగా నిదర్శనము చూపుచు న్నాడు." అని భక్తిపరవశుడై సంతోషబాష్పములు రాల్చుచు అతడు చెప్పేసంగతులు కఠినహృదయములను సైతము వెన్నవలె కరగించివైచు చుండెను,

నరకునికి కావలసినన్ని అస్త్రశస్త్రము లున్నవి. కాని, స్తంభించి పోయిన పరిపాలనను సాగించుట కివి ఏమీ పనికిరాలేదు. శ్రీకృష్ణుడు దేశస్థితిఅంతా కనిపెట్టుచునే ఉన్నాడు. చాలామందిప్రజలు గర్భదరిద్రులై పోయినారు. తిండి, బట్ట, దీపము, ఇల్లు ఒకటేమిటి అన్నీ కఱవైపోయినవి ప్రత్యక్షంగా నరకబాధలే అనుభవించుచున్నారు. కాని, వక్రులైన నరకుని సహాయముపొంద నిష్టపడలేదు.

భూదేవి దీనావస్థచూచి రుక్మిణీ సత్యభామలు చాలవిచారించినారు ఒకనాడు సత్యభామ కన్నీళ్లు చీరచెరగుతో వొత్తుకొంచు శ్రీకృష్ణునిదగ్గ ఱకువెళ్ళి ఏదైనా అవతారమెత్తి మఱల భూమిని రక్షించమని చాలసేపు బ్రతిమాలినది.

"ఏ అవతారం ఆక్కఱలేదు. నరకుడు తన అధర్మముచేత బలమం తయు పోగొట్టుకొని శవమై బోయినాడు. ఇప్పుడట్టివానిని నీవంటి ఆడుదైనను సులభముగా ఓడించగలదు." అని శ్రీకృష్ణుడామెతో వేళాకోళమాడినాడు.

"ఆమాట నిలుపుకొం" డని చెప్పి సత్యభామ యుద్ధానికిసిద్ధపడినది.

"నరకుడు నాచేతిలో చచ్చి మోక్షము పొందవలెనని చాలా ఉబలాటము పడుచున్నాడు. అందుచేత వాడు నీచేతిలో చావడు" అన్నాడు. శ్రీకృష్ణుడు.

దానితో వారిద్దరికి వాదోపవాదాలు పెరిగి పెద్దనాటకమంతపని జరిగినది. తుదకేలాగైతేనేమి శ్రీకృష్ణుడు గరుడవాహనమెక్కి సత్యభామతో కూడ యుద్ధరంగమునకు పోయి ఆమెచేతనే యుద్ధముచేయించి ఒకసారి నరకునిమూర్ఛ పొందింపజేసి సత్యభామను సంతోషపెట్టినాడు. తరువాత నరకుని తన చక్రాయుధముచేత చంపి అతనికి మోక్షమిప్పించినాడు.

శ్రీకృష్ణనరకాసురులయుద్ధము జరుగుచున్నదంటే ప్రజల ప్రాణాలు పీచుపీచు మనుచున్నవి. గుండెలు దడదడ కొట్టుకోవడము మొదలుపెట్టినవి. ఏమో! ఎటుండి ఎటువచ్చునో అని ఎంతధర్మమూర్తులైనను సందేహపడకుండా ఉండలేకపోయినారు. నరకుని పక్షమువారలకు మాత్రము భయము సందేహము లేకపోయినది. ఆడారిఅచ్చన్నలాగ గొల్లకొంపలలోతిరిగే కుర్రవాడేమిటిలోక భయంకరుడైన శ్రీనరకమహారాజుగారితో యుద్ధము చేసి జయించడమేమిటని నవ్విచప్పట్లుకొట్టినారు.

మెఱుపుకాంతిలాగు వచ్చిపడినది. శ్రీకృష్ణుడుజయించినాడన్న శుభవార్త. ఇంక చెప్పేదేమిటి? "శ్రీకృష్ణునకు జయ్" అనేకకేకలకు విధివిరామము లేదు. చిన్నలు పెద్దలు, స్త్రీలు, పురుషులు అనే భేదము లేకుండ అంతాఆడిపోయినారని నమ్మండి. ఒకటిరెండు రోజులవరకుగుళ్లలోఉండే గంటలు, బళ్లలో ఉండేబడిగంటలు, ఇళ్లలో ఉండే [illegible]

మోగిపోయినవి. ఆధ్వనులతో భూమి ఆకాశము నిండిపోయినవి. కాని వాళ్లకు కలిగిన అసంతోషమునకు ఈధ్వను లేమిలెక్క? ఊరూరను విడవకుండ ఫిరంగులుకూడ మోగించినారు.

గరుడువాహనారూఢుడై సత్యభామతోగూడి శ్రీకృష్ణమూర్తి ఊరి లోనికివచ్చినాడు. అప్పుడుప్రజలుచేసినమన్ననలు, పాడినభక్తిగీతాలు, అర్పించిన స్వాగతపత్రములు వర్ణింపశక్యముకాదు. ఆసంతోషసమయములోనే నరకుని కుమారుడును తనభక్తులలో శ్రేష్టుడును అగు భగదత్తునకు ప్రజల అనుమతిచొప్పున పట్టాభిషేకమహోత్సవము చేయించి శ్రీకృష్ణుడు సత్యభామతో తన నగరమునకువెడలిపోయినాడు. భగదత్తుడు దేశభక్తులకుచేయించిన సంతర్పణలు, బీదలకు ఏర్పాటుచేసిన అన్నవస్త్ర దానములు మొదలగునవి మీరూహించుకొనవలసినదే.

ప్రజల ఆనందానికి పరిమితిలేదు. అందరు తమ తమ గృహములు పెండ్లియిండ్లవలె కలకలలాడులాగున అలంకరించినారు. ఇన్నాళ్ళనుండియు ఉపవాసాలున్న బడలికంతా వడ్డీతో కూడా తీరేలాగున జనులందరు పిండివంటలతో భోజనాలుచేసినారు. పరిమళము వెదచల్లుతాంబూలాలు వేసికొన్నారు కొత్తబట్టలు కట్టినారు. దేహమున సుగంధద్రవ్యాలు పూసుకొన్నారు. వారముదినములవరకు ప్రతివారు ఇండ్లలోను వాకిండ్లలోను వేలకొలది దీపములుపెట్టి రకరకాలవెలుగు వెలుగుల బాణసంచులు కాల్చి సంతోషము వెలిపుచ్చినారు.

అసంతోషసమయము శాశ్వతముగా జ్ఞాపకముంచుకొని వచ్చేతమ సంతతి వారికి పశుబలమును నాశనముచేసే సాధనము తెలియపర్చడమునకే అప్పటిప్రజలీదీపావళిపండుగను ప్రతిసంవత్సరముచేయడమారంభించినారు.

ఎంతోకాలమునుండి మఱువక కాపాడుకొనుచువచ్చిన * ఈపండుగ యొక్క అంతరార్థము గ్రహించి ఆఫలితమును పొందదగిన మహాభాగ్యము

మనకింకను తటస్థింపలేదు. దాదాభాయి, గోక్లె, తిలకు, దాసు, మొదలగు మహానుభావు లెందరో మనకుస్వరాజ్యమును సంపాదించుటకై కావలసినంత ప్రయత్నించి విఫలులై చనిపోయినారు. శ్రీకృష్ణుని అపరావతారము మహాత్మా గాంధిగారు త్వరగా స్వరాజ్యము కలిగించడము కోసమై విసుగు, విశ్రాంతిలే కుండ అనేక బాధలు పడుచున్నారు. ఇపుడు మనము నిరాడంబరముగ జీవించు స్వరాజ్యసంపాదనకై విడువకుండ కృషిచేయుచు భగవంతుని అనుగ్రహ మునకై వేచియున్నాముకదా! ఆకోరినఫలము పొందనిదే ఆనందమును తెలియజేయు దీపావలి పండుగను ఏమాత్రములేకుండ సౌఖ్యవంతమైన పూర్వ యుగములోవలెనే మనమిప్పుడు చేయుటయందేమైన అర్థమున్నదా!

ప్రతిదినము దేహపరిశ్రమము ముఖ్యమని పెద్దలుచెప్పినారు కదాయని టైఫాయిడ్ జ్వరపీడితుడై నెలదినములనుండి లంఖణములు చేయుచున్న రోగి కసరత్తుచేయుటకు సిద్ధపడిన మన మేమందుము. మన మిప్పుడు చేయడమును సూచించే ఫిరంగువంటి టపాకాయలును, సౌఖ్యము కలిగినదని వెల్లడించు సంతోషకాంతి ప్రసరణము తెలియజేసే మతాబులు మొదలైనవియును కాల్చుటము ఎంత సిగ్గులచేటు!! దేవగణము మనలను జూచియెంతనవ్వును? మన పితృదేవత లెంత పరితపింతురు!

వ్యాధి నిర్మూలించిన వాడారోగ్యస్నానముచేయుట తగునుకాని తీవ్రమైన వ్యాధిచేతపీడింపబడి మూల్గుచుండే మందభాగ్యునికి ఆరోగ్యస్నాన మెందుకు! మంచముపట్టిప్రక్కకు ఒత్తిగిలలేనిరోగి "ఆహా! నా జబ్బంతయు పోయినది. ఇప్పుడు నేనులేచి పరుగెత్తెద ఓహోహో! నాకిప్పుడెంతసౌఖ్యముగా నున్నది!" అని రానినవ్వు నవ్వినంతమాత్రమున ఆతని బంధువులుసంతో షింతురా! మందిచ్చు వైద్యునకు రోగిజీవించునను ధైర్యముకలుగునా!

మనకు స్వరాజ్యము వచ్చినట్లైతే మనమెన్ని టపాకాయలుకాల్చినను మనసంతోష మింకను ఎంతయెక్కువగా వెల్లడించినను మంచిదే. పూర్వ

మెప్పుడో మనవారికి మంచి పరిపాలన అబ్బినదని ఇప్పుడు మా రోచంకలు కొట్టుకొనుచు కూర్చుండుట మనకేమి లాభము! వారేలాగు తమ ఆపదలు అంతరింప జేసికొన్నారో తెలిసికొని అలాగే నడుచుకోవడము మనధర్మము కాదా!" అని ఇంకను ఎన్నో ఉపమానములు చెప్పెను. అయన ఈదీపావళి ప్రస్తుతస్థితిలో టపాకాయలు కాల్చుట ఎంత తెలివితక్కువో పరమమూర్ఖునికైన తెలిసిపోవులాగునను కఠినచిత్తుని మనస్సైనను కరిగిపోయి దేశభక్తి అంకురించే లాగునను ఇంకొకగంటసేపు అనేక సంగతులుబోధించి మా అందరి సందేహాలు పోగొట్టినారు. మామనస్సు లన్నియు పరిశుద్ధి పొందినవి. అప్పుడు ఎవరియిండ్లకు వారు వెళ్లిపోయినాము.

ఇంటికిపోవునప్పుడు దారిలో నామనస్సు ఊరుకోలేదు. "ఆహా మనదేశములో ఈబాణసంచా వ్యసనము ఎంత బలవత్తరముగా నాటుకొని పోయినది! తుదకుపాకీవాడుకూడవచ్చి "బాబూ! మీగుల్లా ప్రోడ్లు. మీపిల్లలు కాల్చగా మిగిలిన రెండుటపాకాయలీలాగ పారవేయుండయ్యా, కాపుంటాలు" అని అతిదీనత్వముతో అడిగిపుచ్చుకొని కాల్చి కొండెక్కినంత సంతోషము పొందుచున్నాడే! ఈ పనికిమాలిన టపాకాయలకు ఖర్చుపెట్టెడబ్బుఅంతయు ప్రతివాడు తనవిధి అనుకొని ఆరోజున తిలకుస్వరాజ్యనిధికి ఇచ్చివేసిన ఎంతబాగుండును! ప్రతిసంవత్సరము మనబీదదేశములో ఈటపాకాయలకోసము ఒకకోటి ఏబదిలక్షల రూపాయలుకంటె ఎక్కువఖర్చుఅగుచున్నదనిగదా విన్నాను. ఇంతడబ్బు వృథాగా ఖర్చుపెట్టుచున్నదీపావళిపండుగ, స్వరాజ్యముకోసము ఆడబ్బంతయు సద్వినియోగము చేయుంత పరమపవిత్రము గామారిపోయినట్లయితే మఱిసంవత్సరమునకు మనకోరికలు నెరవేరడమున కాశ్చర్యమేమున్నది! మనవారు గట్టికృషిచేసి యీదీపావళినాడు స్వరాజ్య నిధి జాతీయవిద్యాలయనిధి మొదలైన చందాలువసూలుచేసి ప్రజలలో కార్యోత్సాహము వృద్ధిపొందించి దీపావళిని అర్థవంతముగా చేసిన బాగుండును. ప్రస్తుతము బందరు జాతీయకళాశాలవారుమాత్రము ప్రతిసంవత్సరము విద్యుపక

పందాలు పనూలుచేయుచున్నారు. ఏడాదికి ఎనిమిదివేలు మొదలు పదివేలవ రకు వారికి దొరకుచున్నవట.

దీపావళికి నూటయేబదిలక్షల రూపాయలు దుర్వ్యయముచేసే మన దేశములో స్వరాజ్య సంపాదనకుఆవశ్యకమైన జాతీయవిద్యకు పాఠశాల లొక్కొంటికి పదివేల రూపాయలచొప్పున ఒకవేయి పాఠశాలలనారైన చందాలు సంపాదింపలేకపోతే—ఈమాత్రము దేశభక్తి ప్రజలలో పుట్టించడము మనకు చేతగాకపోతే—మనకు స్వరాజ్యము ఏలాగువచ్చును! స్వరాజ్యవాంఛ టపా కాయ సరదాపాటి లేకపోయెగదా మనవారలకు" అనియేమేమో ఆలోచించుకొనుచు సంతుష్టహృదయముతోనే నేనిల్లుచేరినాను.

ఇంటికిబోయి చూచినప్పటికి మా అన్నయ్య అప్పుడేనాల్గురూపాయల బాణసంచా కొని తెప్పించి యింట్లోఉంచినాడు. అదిచూడగానే నేనెంతో సంతోషించెదనని మాఅన్నయ్య ఊహ. కాని చిత్తశుద్ధిగాంచిన నాకన్నుల కవి మల్లుతాసుల మడతలంత నీచముగా కనబడినవి. తాకుటకుకూడ నామనస్సు ఒప్పుకోలేదు. మా అన్నయ్యను బ్రతిమాలి ఏలాగైతేనేమి అవిమరల బజారునకు పట్టించుకొనిబోయి పావలాతక్కువ నాల్గురూపాయలకు అమ్మివేసినాము.

మాఅన్నయ్య అందులో రెండురూపాయలు మాత్రము స్వరాజ్యనిధి కివ్వమని నాచేతికిచ్చినాడు. అది అంతా స్వరాజ్యనిధికి యివ్వమని నావాదము. మాఅన్నయ్య ఒప్పుకోలేదు, "నీవు బాణసంచా మానిన లాభము కేవలము దేశమునకే కాకుండ నీయింటి యజమానికికూడ కొంత గలుగ నీయుము. నీకుసంతోషభంగము కలిగించడమున కిష్టములేక ఇంక అఘోరించుటావనితప్పనిసరివచ్చి కొన్నాను కాని తిండికే సరిగా గడువక తంటాలుపడుచున్న మనము ఈపనికిమాలిన బాణసంచాకుకూడ దుర్వ్యయము చేయగల స్థితిలో ఉన్నామా" అన్నాడు. నేను మరల మాట్లాడలేదు.

దీపావళినాటి రాత్రి మారెండు అరుగులమీద మంచిగానెతో పన్నెండు ప్రమిదలదీపములు మాత్రము పెట్టించినాము. నేనును నామిత్రులు కలసి కొంతసేపు హరిభజనము చేసినాము. తరువాత నేను యజ్ఞవరాహమూర్తి పుట్టుకగురించియు నరకాసురవధను గూర్చియు శ్రీమదాంధ్రభాగవతములో వున్న కథాభాగములు చదివి మాఉపాధ్యాయులు చెప్పిన విషయములనుబట్టి వాని యంతరార్థములు గ్రహించి సంతోషించినాను.

బాణసంచులు మానిన ఎంతవిచారము కలుగునో అని నేను మొదట భయపడినాను. కాని నే నవి మానకలుగునంత మనోనిగ్రహము సంపాదించినందుకే నాకా రాత్రి యెంతో సంతోషము కలిగినది.

మఱునాడు నేనుచేసిన స్వల్పత్యాగమునకు పాఠశాలయందు నాతో చదువుకొనుపిల్లలును ముఖ్యముగా మాపంతులుగారును నన్నెంతో మెచ్చుకొని నన్నుగురించి ప్రశంసావాక్యములు పలికినప్పుడు నాకు కలిగిన ఆనందము నేను ఈజన్మలో మఱచిపోలేను. అప్పటినుండియే నాకు నిజమగు చిత్తసంశుద్ధి కలిగినది. మనోదార్ఢ్య మేర్పడినది. ఆచార్య జననీజనకులు చెప్పినట్లువిని వారిని సంతోషపెట్టుటవలన కలుగు ఆనందము వేయిరూపాయల బాణసంచా తగులబెట్టినప్పుడైన కలుగజాలదను సత్యమును నేనారోజుననే గ్రహించినాను. నాజీవితము ధన్యవంతమగుటకు అవకాశమున్నదని నాకప్పటినుండియే దృఢమైన మనోవిశ్వాసము కలిగినది.

సమాప్తము.

విషయసూచిక



అంకితం

కీ. శే. ఆయుర్వేదాచార్య శ్రీ చావలి రామమూర్తిశాస్త్రి
& A. M. A. C.

చావలి శేషమ్మ

రాజమహేంద్రవరం

దంపతులకు

భక్తిపూర్వకముగ అంకితము.

దొడ్డయాచార్య, లక్ష్మీదేవి దంపతులు

గ్రంథకర్తలు.



డా. యం. దొడ్డయాచార్యులు.



డా. యం. దొడ్డయాచార్యులు
డా. యం. లక్ష్మీదేవి,
వెంకట రంగనాయకీదేవి [పుత్రిక]
నరసింహ పార్ధసారధి ఆచార్యులు [పుత్రుడు]

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

ప్రసవ వైద్యము

అను

ప్రసూతి తంత్రము

—* ప్రార్థన *—

శ్లో. నమామి ధన్వంతరిమాదిదేవం
సురాసురైర్వందిత పాదపద్మం
లోకేజరారుగ్భయ మృత్యునాశం
ధాతారమీశం వివిధౌషధీనాం.

— స్త్రీలవ్యాధులు - చికిత్సలు —

ప్రసూతితంత్రమునందు స్త్రీలకువచ్చువ్యాధులు తచ్చికిత్సలు గర్భిణీస్త్రీలకువచ్చువ్యాధులు తచ్చికిత్సలు గర్భిణీ విషయములు పిండోత్పత్తి శాస్త్రము (ఎంబ్రియాలజీ) ప్రసవవిధానము ప్రసూతికలకువచ్చు వ్యాధులు తచ్చికిత్సలు శిశుపాలనవిధి మున్నగు అనేకవిధములగు విషయములు వివరింపబడును.

ఇట్టిప్రసూతి తంత్రము ప్రధానముగా 6 భాగములను కల్గియుండును.

1. స్త్రీవ్యాధులు, 2. పిండోత్పత్తిశాస్త్రము (ఎంబ్రియాలజి) 3. గర్భిణీవ్యాధులు, 4. ప్రసవము - సూతికావ్యాధులు, 5. శిశుపాలనవిధి.

ఈప్రసూతితంత్రమునే పాశ్చాత్యులు (మిడ్వైఫరీ అని అందురు. ఈప్రసూతి తంత్రమున దీనికి సంబంధించిన శస్త్రవైద్యవిజ్ఞానము నైపుణ్యముకూడ ముఖ్యఅవసరములు కావున దీనికిసంబంధించినయంత్రశస్త్రాదులు వాటిని ఏయే సమయములం దెట్లుఉపయోగించవలసినదియు మున్నగు అనేకవిషయములు ఇందువివరింపబడును.

పాశ్చాత్య ప్రసవవైద్య విషయములుకూడా వివరింపబడును. పురుడుపోయు స్త్రీనిమంత్రసాని (మిడ్వైఫ్) అని అందురు. వైద్యుని(డాక్టరు)సహాయము లేక ఈమంత్రసాని(మిడ్వైఫ్) యే పురుడుపోయును. అందుచే మంత్రసానులకు (మిడ్వైఫ్‌లకు) సంబంధించిన విషయములన్నియుకూడ ఇందువివరింపబడును.

[శ్రీమతి డా॥ లక్ష్మీదేవిగారు
ప్రథమ బహుమానం పొందిన వ్యాసము]

ప్రదరవ్యాధి (అసృగ్దరము)

ప్రదరవ్యాధి స్త్రీలకుకల్గు ముఖ్యవ్యాధులలో నొకటి. దీనికి 1 కుసుమవ్యాధి 2 తెల్లలేక ఎర్రబట్టవ్యాధి అనునామాంతరములు కూడగలవు. దీనిని ఇంగ్లీషున Menorrhagia రక్తప్రదరము, Laeucorrrhoea శ్వేతప్రదరము, Dysmenorrhoea బాధకప్రదరము అని అందురు. దీనినే సంస్కృతమున "అసృగ్దర"మని అందురు.

ప్ర ద ర, శ బ్ద ని ర్వ చ న ము.

'స వేదనం సశూలం అసృక్ దీర్యతే చ్యవతే యస్మిన్ ఇతి అసృగ్దరం' అనువ్యుత్పత్తిచే బాధతోకూడినట్టియు, నొప్పితో కూడినట్టియు ఋతురక్తము స్త్రీలమర్మావయవమగు యోని నుండి బయలువెడలుచుండును. కావున ఈవ్యాధికి 'అసృగ్దరము లేక ప్రదరము, అని పేరువచ్చినది.

'ప్రదరవ్యాధి కల్గకుండుమార్గము'

'ప్రక్షాళనాద్ధిపంకస్య దూరాదస్పర్శనం వరం' అనుదశ్లోకానుసారము కాలుకడుగుకొనుటకు ప్రయత్నించుటకంటె బురద

దకు దూరముగా నుండుటయే మంచిదనునట్లు శరీరములను వ్యాధిగ్రస్తములుగా చేసుకొని అనంతరము వాటిని పోగొట్టు కొనుటకు బాధపడుటకంటె వ్యాధి రాకుండ చేసుకొనుట మేలు. 'Prevention is better than cure' వ్యాధిచికిత్సకంటె వ్యాధినిగ్రహము మంచిది. అందుచే ప్రదరవ్యాధియొక్క నిదాన చికిత్సలకు ముందు ఈవ్యాధియే కల్గకుండుటకు మార్గము వివరించెదను—

ఈప్రదరవ్యాధి శీతలదేశములందుకన్న ఉష్ణదేశములందలి స్త్రీలకు ఎక్కువగ కల్గుచుండును. మనహిందూదేశము ఉష్ణదేశమగుటచే ఇక్కడి స్త్రీలు బాల్యవయస్సుననే 11-14 సం వత్సరముల ఈడులోపుననే ఋతుమతురాండ్రగుచున్నారు. నరములు బలహీనముగ నుండుటచే వారిని ఈప్రదరవ్యాధి సులభముగ ఆక్రమించుకొనుచున్నది. ఇంతియేగాక రజస్వలాసమయమున గర్భాశయమును బాగుగా వికసింప జేయు నువ్వులు బెల్లముకలిపి తొక్కినచిమ్మిలి, పాయసము మున్నగు ఆహార నియమములను, దోషప్రకోపకరములగు పగటినిద్ర, స్నానము మున్నగు నిషేధములను, పాటించకుండుటచే ముఖ్యముగా ఈప్రదరవ్యాధి కల్గుచున్నది.

రజస్వలానియమములు.

శ్లో. ఆర్తవస్రావదివసాదహింసా బ్రహ్మచారిణీ
శయీతదర్భశయ్యాయాం పశ్యేదపి పతిం నహి

కరేణ గాత్రే పర్ణే వాహవిష్యం త్ర్యహ సమాచరేత్।
అశ్రుపాతం నఖచ్ఛేద మభ్యంగ మనులేపనం॥
నేత్రయోరంజనం స్నానం దివాస్వాపం ప్రధావనం।
అత్యుచ్చశబ్దశ్రవణం హాసనం బహుభాషణం॥
ఆయాసం భూమి ఖననం ప్రవాతం చ వివర్జయేత్॥

స్త్రీ రజస్వలయైనప్పుడు మూడుదినములవరకు అహింసావ్రతురాలుగను, బ్రహ్మచారిణిగను, దర్భలపైపరుండునదిగను, ఉండవలెను. భర్తను చూడరాదు. మట్టిపాత్రయందుగాని ఆకువిస్తరియందుగాని ఆమూడుదినములు మధురరస ప్రధానమైనవుగను, పాయసము, పాన్నగునవి భుజించవలెను. ఏడ్చుట, గోళ్ళుగిల్లుకొనుట, తలంటుకొనుట, చందనాదిలేపనములు, కండ్లకు కాటుకపెట్టుకొనుట, స్నానము, పగలునిద్రించుట, పరుగెత్తుట, ఇటునిటు తిరుగుచుండుట, పెద్దపెద్దశబ్దములను వినుట, అతిహాసవృత్తి, మాట్లాడుట, పరిశ్రమ, భూమిని కాలిగోళ్లుమున్నగు వాటితో గీరుట, ఈదురుగాలి, మున్నగు వాటిని వర్జించవలెను. ఇట్టి స్త్రీలకు ప్రదరవ్యాధి కలుగనేరదు.

శ్లో. ద్వాదశాద్వత్సరాదూర్ధ్వ మాపంచాశత్సమాః స్త్రియః।
మాసిమాసి భగద్వారా ప్రకృత్యైవార్తవం స్రవేత్॥

స్త్రీలకు 12 సం॥ లవయస్సునుండి 50 సం॥ లవయస్సు పర్యంతము ప్రతినెల స్వభావసిద్ధముగనే మర్మాశయమును

గర్భద్వారముగుండ యోనినుండి ఆర్తవము బైలు వెడలుచుండును. ఈఋతురక్తము స్రవమగునపుడు, వ్రణాదులు భేదించక, ఆమూడు దినములు నొప్పియున్నను బాధలేనియు లేకుండ, వెడలుచున్నచో ఈప్రదరవ్యాధి దరిచేర జాలదు.

— శుద్ధార్తవస్వరూపము —

శ్లో. శశాసృక్ప్రతిమం యచ్చ యద్వాలాక్షారసోపమం।
తదార్తవం ప్రశంసంతి యద్వాసోన విరంజయేత్॥

కుందేటిరక్తమునకు సమానమగు వర్ణముగలిగి నలరారునదియు, లక్కరసమునకు సమమగు రంగుగలదియు, ఉతికినచో వస్త్రముమరక తొలగునదియు నగు ఆర్తవము శుద్ధమైనది. ఇట్టి ఆర్తవముగల స్త్రీకి ప్రదరవ్యాధి జనింపదు.

అంతియు వివాహము కలుగుచుండగనే మనబాలికలకు రజస్వల అయినతోడనే గర్భాధానము చేయబడుటచే, లేతగర్భము గర్భధారణకు శక్తిహీనమై గర్భస్రావము, గర్భపాతము, అకాలప్రసవము, మున్నగునవి కలిగి ప్రదరవ్యాధి ప్రవేశించుచున్నది. గర్భము పెరిగినకొలది దుర్బలములగు ఆర్తవవహనాడులు చిత్తుకొనిపోయినతరువాత మాసికధర్మమును సరిగా వెడలనీయక, మలినము దేహమున చేరియుండి, బాధకప్రదరము అనగా ఋతుశూలను కల్గించుచున్నది. నరములవాటు

త్వము క్షీణించుటచే మూడు దినములుదాటినను రజోస్రావము నిలువక అతిగా వెడలుచు రక్తప్రదరము (Menorrhagia) ను, అకాలగర్భధారణము కల్గజేయుచున్నది. ఇట్లే రజస్వలా నియమోల్లంఘనము వలనను, బాల్యముననే గర్భధారణము చేయబడుచుండుటవలనను, రక్తక్షీణతకల్గి శరీరమునందలి బలాధారములగు ధాతువులు శ్వేతాదిరూపముల బైలువెడలుచు శ్వేతప్రదరము (Laeucorrhaea) ను కల్గించుచున్నవి.

ఈవ్యాధికి ఉష్ణతోపాటు నాటకములు, సినిమాలు, నగ్నచిత్తరువులు మున్నగు ఉద్రేకకరములగు విషయములు నవలలు, నాటకములపఠనము కారము, నిషావస్తువుల సేవనాదులు, కోపము అనునవి కూడ కారణములు. వీటిని సాధ్యమగునంతవరకు తగ్గించినచో ఈకాలమునందలి పలువురు యువతులు క్రూరమగు నీప్రదరవ్యాధులచే పీడింపబడుచుండెడివారు కారు. మనపూర్వకాలపు స్త్రీలు వీటిని కల్గియుండకపోవుటచేతనే ఇట్టి ప్రదరాది వ్యాధులచె పీడింపబడెడివారుకారు. చిన్నతనమున వ్యక్తురాండ్రైనను అవయవ దృఢత్వమేర్పడువరకు అనగా 20 సం॥లవయస్సువచ్చు వరకు స్త్రీలకు గర్భాధానమాచరింపకుండినచో సామాన్యముగ నావ్యాధికలుగనేరదు.

రూపిత్. ప్రియముగు పసుపుఉండను ఋతుస్నానదినమునసేవించుట, పసుపు దేహమునకు ముఖ్యముగ కాళ్ళకు, ముఖమునకు రాసుకొనుట, కుంకుమ తిలకధారణము, కేవలము తులసిమాత పూజనమేగాక సాలిగ్రామ పూజకముగు తులసి తీర్థపానము, మున్నగువాటిచే మన స్త్రీల ఆరోగ్యము కాపాడబడి ప్రదరాది వ్యాధులు దరిచేర జాలవు.

శీతలదేశప్రయువతులు చలిష్టురాండ్రై శీతలతచే యుక్తవయస్సువచ్చిన తరువాత 13 సం॥ లు 21 సం॥ ల మధ్యరజస్వలలై గర్భధారణకు పలయుక్తలవారగుచున్నారు. నరములలో వలసినంత దృఢత్వముండుటచే వారిలో ఈప్రదరవ్యాధి అంతగ కానరాదు. కొందరకు రజస్వలగుటకు యోనియందలి గర్భద్వారపు పొరను శస్త్రము (Operation) చేయించుకొనుట కూడ అవసరమగుచున్నది.

స్త్రీలకు స్త్రీవైద్యురాలి ఆవశ్యకత ఇట్టిస్త్రీవ్యాధులను పరీక్షించుటకును, చికిత్సచేయుటకును స్త్రీవైద్యురాండ్రు (Lady doctors) ఉన్న చాలమంచిది. సిగ్గుపడకుండ స్త్రీలు తమ బాధలను విప్పి చెప్పుకొనుటకును, పరీక్షింపజేసుకొనుటకును వీలుగానుండును. అవసరమును బట్టి ఆమెసమర్థురాలగు వైద్యుని సలహాపొంది చికిత్సచేయవచ్చును.

“సంసారము గుట్టువ్యాధి రట్టు” అనునట్లు ఈప్రదర వ్యాధిని లజ్జచేదాచబెట్టి యుంచక వెంటనే తగు స్త్రీవైద్యురాలిచే బాగుగ పరీక్షచేయించుకొని చికిత్సచేయించుకొనవలెను. ఇదిగర్భాశయవ్యాధులన్నింటికి మూలము. దీనిచే స్త్రీజీవితమే దుర్భరమై పోవుచున్నది. కాన వెంటనే చికిత్సింపజేసుకొనవలెను.

ప్రతివ్యాధి 1 రోగనిదానము Diagnosis 2 రోగచికిత్స Treatment అను రెండు ప్రధానభాగములు కల్గియుండును. ప్రథమమున వ్యాధిని ఎంతబాగుగా గుర్తించి తెలుసుకొనిన అంత బాగుగా చికిత్సచేసి కుదర్చగల్గుచున్నాము.

ప్రదరవ్యాధినిదానము

నిదానమునకు రోగవిజ్ఞానమని నామాంతరపేరు. ఈరోగవిజ్ఞానశాస్త్రమునకు Pathalogy అనిపేరు. "నిర్దిశ్యతే వ్యాధిరనేనేతి నిదానం" దీనిచే వ్యాధినిశ్చయింపబడును గావున నిదానమని పేరువచ్చినది. ఇట్టి వ్యాధిని పరీక్షించి గుర్తించుటకు ఆయుర్వేదవైద్యశాస్త్రమున ప్రధానముగ ౩ సాధనములు గలవు.

1 పంచలక్షణనిధానము, ౨, అష్టస్థాన పరీక్ష, ౩, త్రివిధోపాయములు.

ఇవేగాక పాశ్చాత్యుల 1 థర్మామీటరు Therma-meter ౨ స్టెతస్కోపు Stethoscope ౩ కార్డియోగ్రాఫ్ Cardiograph 4. స్ఫిగ్మోగ్రాఫ్ Sphygmograph అనునవీన ఉపకరణములు కూడ ఉపయోగించుదుము.

పంచలక్షణనిదానము

రోగవిజ్ఞానోపాయములలోకెల్ల ఈపంచలక్షణనిదానము శ్రేష్టమైనది. దీనిచే వ్యాధిని మిక్కిలి స్పష్టముగ గుర్తింపగలము.

శ్లో. నిదానం పూర్వరూపాణి
రూపాణ్యుపశయస్తథా
సంప్రాప్తిశ్చేతి విజ్ఞానం
రోగాణాం పంచధాస్మృతం.

1 నిదానము అనగా రోగకారణము Causes, 2 పూర్వరూపము Premonitary indications, 3 రూపము Symptoms, 4 ఉపశయము Administration of drug and diet, 5 సంప్రాప్తి Fulness or development అనునవి యైదును పంచలక్షణములు. ఈ లక్షణములను పరీక్షించి ప్రదరవ్యాధిని గుర్తింపవలెను.

1 ప్రదర నిదానము

శ్లో. విరుద్ధమద్యాధ్యశనాదజీర్ణాద్గర్భ ప్రపాతాదతిమైథునాచ్చ
యానాధ్వశోకాదతికర్షణాచ్చ భారాభిఘాతాచ్ఛయనాద్దివా
చ తం... ....ప్రదరం వదంతి.

విరుద్ధ పదార్థముల భుజించుట, మద్యపానము, భోజనముచేసిన వెంటనే మరల భుజించుట, అజీర్ణము, గర్భస్రావపాతములు, అతిమైథునము, ఏనుగు గుఱ్ఱము మున్నగు వాటిపై నెక్కి అతివేగముగ పరుగెత్తించుట, అధికముగా త్రోవ నడచుట, అత్యంతశోకము, మిక్కిలి కృశించుట, శక్తికిమించిన బరువును ఎత్తుట, గర్భాశయము నొరసి మున్నగువాటి గాయము పుండ్లు, పగటినిద్ర అనువాటిచే స్త్రీలకు ప్రదర వ్యాధికలుగును. ఇది ప్రదరవ్యాధికి విప్రకృష్టనిదానము. అనగా చాలాకాలముక్రిందటనుండి ఏర్పడియుండి యిప్పుడు రోగకారణమగునది. ఇంతేగాక 1 సన్నికృష్టనిదానము 2 విప్రకృష్టనిదానము 3 వ్యభిచారినిదానము 4 ప్రాధానిక నిదానము అని నిదానము 4 అంతర్గతభేదముల కల్గియుండును. కాని యివి అంత ప్రధానమైనది కాకపోవుటచే వివరించవలసిన అవసరము

ప్రదర పూర్వరూపము.

ప్రదరము గలుగఁబోవుటకు పూర్వము మర్మలక్షణము, రక్తక్షీణత, పొత్తికడుపు, నరములు బిగతీయుట, తలనొప్పి, కాళ్లులాగుట, ఆకలి మందగించుట, హస్తపాదములయందు తిమ్మిర్లు, అరికాళ్లు అరచేతులు మంటలు, మలబద్ధకము, కడుపులో గురగుర, మాసికధర్మము ఒక్కొక్కప్పుడు త్వరగను, మరియొకప్పుడు ఆలస్యముగను వెడలుట, యోనియందు అప్పుడప్పుడు నొప్పియున్నట్లు బాధలు, పురుషసంపర్కము సహించ లేకుండుట, శరీరవర్ణము మారుట, గుండెలయందు ఆయాసము, కోపిష్ఠితనము, అనుభవములు స్త్రీలకు కలుగును. వీటిచే ప్రదరవ్యాధి కల్గబోవుచున్నదని తెలుసుకొనవలెను.

శ్లో. ప్రాగ్రూపం యేన లక్ష్యేత ఉత్పిత్సు రామయో దోషః।
విశేషేణా నధిష్ఠితః లింగమవ్యక్త మల్పత్వాత్।
వ్యాధీనాం తద్యథాయథం॥

అనునట్లు పై పూర్వరూపములచే మొత్తము మీఁద ప్రదరవ్యాధి కల్గబోవుచున్నదని తెలియగలదు. అంతియేగాని ఇది వాతదోషముచే కల్గబోవు ప్రదరమని కాని, పిత్తదోషముచే కల్గబోవు ప్రదరమని గాని, శ్లేష్మదోషముచే కల్గబోవు ప్రదరమని కాని, మున్నగు విశేషజ్ఞానము మాత్రము కల్గజాలదు. ప్రదరరోగము కల్గుటకు కొన మొత్తము మీఁది కారణములు కల్గియుండుటచే కల్గబోవు రోగము మొత్తముపై [illegible]

మాత్రము ఈపూర్వరూపములచే తెలియును. దోషభేదజ్ఞానం మాత్రము ఈపూర్వరూపములచే తెలియబడజాలదు.

ఈపూర్వరూపము 1 సామాన్యపూర్వరూపము, 2 విశేష పూర్వరూపము అని 2 విధములు. అందు సామాన్య పూర్వ రూపముపైన వివరింపబడినది. 2 యగు విశేషపూర్వరూపము నందు ఈప్రదరవ్యాధిఫలానాదోషాధిక్యము చేగల్గబోవుచున్నదని కొంచెమస్పష్టముగ తెలియజేయును. ఐనను ఇదికొంచెము హెచ్చుతగ్గుగ ముందు వివరింపబోవు రూపముయొక్కలక్షణం బులతో సరిపోలునుగావున ఇచ్చట వివరింపబడదు.

3 రూపము.

దీనిని ఇంగ్లీషున Symptoms అందురు.

శ్లో. తదేవవ్యక్తతాంయాతం। రూపమిత్యభిధీయతే।

అస్పష్టముగా తెలియుచుండి పైపూర్వరూపములే స్పష్టముగా తెలియుటకు వీలైనస్థితి వచ్చినపుడు రూపమనబడును. దీని యందు పైపూర్వరూపములన్నియు స్పష్టముగా దోషభేదలక్షణ సహితముగ ప్రకటముగా తెలియవచ్చును.

రక్తప్రదరమైనచో ఎక్కువగ ఋతురక్తము ఋతు కాలమునందేగాక ఇతరసమయములందు కూడగాని ఎల్లప్పుడు గాని వెడలుచుండుట, ఆయాదోషభేదములనుబట్టి వాతజము నందు కొంచెము నలుపురంగుతోకూడియు, శూలతోకూడియు పిత్తజమునందు కొంచెము ఆకుపచ్చపసుపుపచ్చ వర్ణములతో కూడియు, శ్లేష్మజమునందు నురుగు చిన్నచిన్నమాంసఖండ

ములతో యోనియందు దురదగల్గును; వాతపిత్తజాది సంసర్గ దోషజములందు ఆయా ద్వంద్వదోషలక్షణములు కల్గియు. సన్నిపాతజమునందు మూడు దోషముల లక్షణములతో కూడియు రూపలక్షణములు స్పష్టముగ క్లేశములగును.

ఈరూపలక్షణములచే ఈప్రదరము వలన రక్తమనియు, వలనదోష భేదము చేకల్గినదనియు స్పష్టముగా తెలియును.

శ్వేత ప్రదరమునందు Laeucorrhoea యోని మార్గమునుండి శ్వేతధాతువు బైలువెడలిపోవుచు పైదోషభేద లక్షణరూపములనే కల్గియుండును.

బాధకప్రదరము Dismemnorrhoea నందు అల్పముగ ఋతురక్తము వెడలుచుండుట, అసలే వెడలకుండుట, శూల మున్నగురూపములే పైదోషభేదలక్షణ సహితముగ ప్రకటమగును.

ఈరూపలక్షణములయందు కొన్నియే కల్గియున్న ప్రదర వ్యాధి సాధ్యమనియు, ఎక్కువభాగము లక్షణములు కల్గియున్న కష్టసాధ్యమనియు, అన్నిరూపములు కలిగియున్నచో అసాధ్యమనియు మున్నగాగల విషయములు ఈరూపలక్షణములచే తెలియగును. ఇదిదీని ప్రయోజనము.

4 ప్రదర వ్యాధ్యుపశమము.

శ్లో. హేతువ్యాధి విపర్యస్త విపర్యస్తార్థకారిణాం।
ఔషధాన్న విహారాణా ముపయోగం సుఖావహం॥
విద్యాదుపశయం వ్యాధేః।

ఉపశయమును ఇంగ్లీషున Administration of drug and diet అందురు. 1 ఎట్టి ఔషధమును లేక ఓషధిని 2 ఎట్టి భోజనమును లేక పదార్థములను 3 ఎట్టి విహారమును లేక పడుటనుకల్గియున్న ఈ ప్రదరవ్యాధిగల స్త్రీకిసుఖముకల్గునో అట్టి ఔషధము భోజనము, విహారములు ఉపశయమనబడును. ఈ 3 ను మరల ఒక్కొక్కటి నాలిగొన్ని భేదములుకలవై మొత్తము 12 ఉపశయములు అగుచున్నవి.

1 ప్రదర హేతు విపరీత ఔషధము
2 ,, ,, అన్నము
3 ,, ,, విహారము.
4 ప్రదరవ్యాధి విపరీత ఔషధము
5 ,, ,, అన్నము
6 ,, ,, విహారము
7 ప్రదర హేతు విపరీతార్థ కృదౌషధము
8 ,, ,, అన్నము
9 ,, ,, విహారము
10 ప్రదరవ్యాధి విపరీతార్థ కృదౌషధము
11 ,, ,, అన్నము
12 ,, ,, విహారము

ఈ ఉపశయము నిదానాంతర్గతమైనదైనను చికిత్సా సౌకర్యముకొరకేర్పడినది కావున, విముఖకల్గించునదగుట చేతను, సూక్ష్మాంశములుగను, తరతమ భేదముగను వివరింపబడదు. మొత్తముపై సామాన్యముగా వివరింపబడును.

ప్రదర సామాన్య ఉపశయము :—

రాచఉసిరికకాయ రసమునందు మద్దపంచదార కలుపుకొని త్రాగినచో ప్రదరము ఉపశమించి స్త్రీకి సుఖముకల్గును. ఇది ఔషధోపశయము. మస్తుక, శీతల, లఘు జీర్ణకర, తాజా ఆహారపదార్థపానీయములచే ప్రదరమునందు సుఖము కల్గించును. ఇది అన్నోపశయము.

శీతలములగు మారుతసేవనము, పండువెన్నెల యనుభవము, ప్రాతఃకాల సాయంకాలముల సుఖసంచారము మున్నగునవి ప్రదరవ్యాధియందు విహారోపశయమగును.

ఈఉపశయపరిశీలనముచేకూడ రోగి తత్త్వము, ప్రకృతి మున్నగునవి వైద్యునకు బోధపడి చికిత్సాకర్మయందు సులభత్వమేర్పడును.

౬ సంప్రాప్తి.

దీనిని Fulness or Development అందురు.

శ్లో. యథాదుష్టేన దోషేణ యథా చాను విసర్పతా
నిర్వృత్తిరామయస్యాసౌ సంప్రాప్తిః.

వ్యాధియొక్క రాకడకు సంప్రాప్తియని పేరు. ఏయే దోషములు ఏవిధముగా చెడి శరీరమునందలి ఏయే అంగప్రత్యంగములందు వ్యాపించి ఈరోగమును ఏరీతిగా కల్గచేసినవో ఆవిధానమే సంప్రాప్తి యనబడును. సంపూర్ణముగ వ్యాధిసంప్రాప్తించు విధానము దీనిచే తెలియబడును. కావున దీనికి సంప్రాప్తియని పేరువచ్చినది. రజస్వలా నియమోల్లంఘనము

అతిసంభోగము, గర్భస్రావగర్భపాతాదులు, విషమభోజనాదులు, శక్తికిమించిన బరువులెత్తుట, గనేరియా, కొరుకు మున్నగు భగ సుఖవ్యాధుల సంపర్కము మున్నగు కారణములచే స్త్రీలగర్భాశయమునుండి బైలువెడలు మాసిక ధర్మపు ఆర్తవము ముఖ్యముగ శ్లేష్మముచేతను, మిగతా వాతపిత్తదోషములచేతను దూషింపబడి ఋతుప్రవర్తన రోగ్యముగ మూడురోజులుండేగాక చాలరోజులవరకుగాని ఎల్లప్పుడుగాని ఆయాదోషభేదము ననుసరించి, రంగుమారి, వాతపిత్తాదిలక్షణములగు వేదనలతో కూడి, బైలువెడలు చుండుటయే ప్రదర సంప్రాప్తి. ఈవ్యాధిముఖ్యముగ స్త్రీల గర్భాశయమును, యోనిమార్గమును బాధించును. అందుచే బాధపడుటతోబాటు, సంతానహీనత, మృతసంతానము, ఆయుర్దాయహీనమగు సంతానము, రోగిష్టిసంతానము, అనువాటికి మూలకారణమగును.

బాధకప్రదరమునందు, పైకారణములతోబాటు మాంసము క్రొవ్వుఎక్కువగా పెరుగుట, రక్తముదుష్టమగుట, శీతవయస్సుపై గర్భధారణము, రక్తక్షీణత, నరములఒత్తిడి, దౌర్బల్యము, ప్రసవకాలన అపత్యనాశము మున్నగు కారణములచే వాతము ఆర్తవమును క్షీణింపజేసిగాని, తనదౌష్ట్యగుణముచే శోషింపజేయుగాని లేక, గర్భాశయమునుండి ఆర్తవమును ఋతుకాలమున జారీగ కానీయక అడ్డుపెట్టిగాని, రోగమును గల్గించుచున్నది.

శ్వేతప్రదరమునందు పైకారణములచే శరీరమునందలి బలాధారములగు ధాతువులు ఆర్తవముతో కలసి తెల్లవు రూపున బైలువెడలుచుండును.

వింత విషయము.

ఋతుమతులుకాని కొద్దిమంది పసిగాలికలకు కూడ ఈశ్వేతప్రదరమువున్న గునవికల్గి భ్రమపెట్టుచున్నవి. ఇది ముఖ్యముగ ఆబాలికల జన్మకారణులగు తల్లిదండ్రుల దోష ముచేగాని లేక కేవలము అస్థిమజ్జామేదో స్రావరూపమునగాని కల్గుచున్నది. దీనియందు ఆర్తవసంబంధమేమియు నుండదు. గర్భమేవికసించక, రజస్వలకాని బాలికకు ఈవ్యాధివంటిది కల్గి నచో ఆర్తవసంపర్కమెట్లుండగలదు? రక్తధాతువు, ఇతర శ్వేతాదిధాతువులు కర్మచే ప్రేరితములై బాలికలయందు ఎక్కడనో యిట్టివ్యాధిని కల్గించుచున్నవి. వీనిలో వాతాదిదోషసం పర్కముకూడ సంతగనుండదు. ఇవివిచిత్రముగా వృద్ధి కర్మవిపాకము, వస్తికర్మ Douche మున్నగు మాతృకబాహ్యోపచారాదికములచేతను, నేర్పుచే శమింపజేయబడుచుండును.

సంఖ్యాసంప్రాప్తి

శ్లో. తంశ్లేష్మపిత్తానిలసన్నిపాతైశ్చతుష్ప్రకారంప్రదరంవదంతి.

1 శ్లేష్మజము లేక శ్వేతప్రదరము, 2 పిత్తజములేక రక్తప్రదరము, 3 వాతజము లేక బాధకప్రదరము, 4సన్నిపాతము అని ప్రదరము ముఖ్యముగా నాల్గువిధములై యుండును. ఇవిగాక అంతర్గతనుముకూడ ప్రదరభేదములలో నొకటిగాచెప్ప

ఆంధ్ర దేశపు ఆనువంశిక వైద్యులచే పరిగణింపబడి చికిత్సింపబడు చున్నది. మిగిలిన ప్రదరజాతులు అంతముఖ్యమైనవి కావు-

అంతర్ వసము లక్షణములు:- తక్కినవలెగడ వివరింపబడిన ప్రదరభేదములవలెగాక దీనియందు ఆర్తవము దూషింపబడి స్త్రీలలోపలి ఆశయములగు గర్భాశులను చెడగొట్టును. అంతర్గతస్రావము కల్గియుండును. బైటికి స్రావాదులు కన్పించవు. గర్భగోళముపొంగును, మూత్రాశయము సంకోచము, అంతస్స్రావము మంట, శరీరధాతువులు దుష్టముగ జేయుట, రోగినానాటికిఆర్చుకుపోయి చిక్కిపోవుట, క్షయఅనులక్షణములుకల్గును. ఇదికని పెట్టుటకు కష్టసాధ్యమైనది. ఇంకొకవ్యాధిగా భ్రమపెట్టును.

ఇట్లు ప్రదరము ఐదుగళములని చెప్పుటయే సంఖ్యాసంప్రాప్తి అనబడును. ఇదేగాక 1 సంఖ్యాసంప్రాప్తి 2 వికల్పసంప్రాప్తి 3 ప్రాధాన్యసంప్రాప్తి 4 బలసంప్రాప్తి 5 కాలసంప్రాప్తి అని సంప్రాప్తి ఐదువిధములు. మిగిలినవి అప్రధానములగుటచే నిచ్చట సంఖ్యాసంప్రాప్తిమాత్రమే వివరింపబడినది.

ముందువాతాదిదోషములు ప్రకోపించి, తరువాతవ్యాధి కలుగుటచే ప్రదరము నిజవ్యాధి ఆగంతుకవ్యాధి కాదు.

ఇట్లు ఈ పంచలక్షణనిదానముచే ప్రదరవ్యాధి, తజ్జాతులు బాగుగానిర్ణయింపబడి అనంతరము చికిత్స సులభముగా చేయుటకు వీలగుచున్నది.

2. అష్టస్థానపరీక్ష.

శ్లో. ఆదౌ సమస్త రోగేషు, హ్యష్టస్థానం పరీక్షయేత్
నాడీం స్పర్శంచ రూపంచ, శబ్దం నేత్రే పురీషకం
మూత్రం వర్ణంచ జిహ్వాంచ, దోషాన్ పశ్యేత్ భిషగ్వరః.

పంచలక్షణ నిదానానంతరము అష్టస్థానపరీక్ష వ్యాధిని గుర్తించుటయందు ద్వితీయస్థానము నాక్రమించు చున్నది. 'నిదానే మాధవః శ్రేష్ఠః' అనియున్నను, ప్రధానమగు నాడీ పరీక్ష, దానియందే గాక ప్రధానగ్రంథములగు చరక సుశ్రుత వాగ్భటములందుకూడ చెప్పబడకపోవుటచే మన ఆంధ్రదేశీయ చింతామణి బసవరాజీయమున్న అష్టస్థానపరీక్షకు ప్రాముఖ్యత యివ్వకతప్పదు.

1. నాడి 2. స్పర్శము 3. రూపము (రోగిఆకారము) 4. శబ్దము, 5. నేత్రములు, 6. పురీషము, 7. మూత్రము, 8. నాలుక అను అష్టస్థానములను పరీక్షచేసి వ్యాధిని నిర్ణయము చేయవలెను.

నాడి Pulse :- ప్రధరవ్యాధి స్త్రీలకే కల్గునుగా పున రోగిణియొక్క ఎడమచేతి బొటనవ్రేలిమూలమున, అరిచేతివైపు మణికట్టు మధ్యభాగమున, వైద్యురాలు తనకుడిచేతి (తాను కూడ స్త్రీ కావున వామకర్త్యర్థము) మూడువ్రేళ్ళతో ప్రాతః కాలమున నిదానముగ పరీక్షించి దోషగతిని, వ్యాధిని తెలుసు కొనవలెను.

— వాతజ ప్రదరము —

శ్లో. సర్ప జలౌకాదిగతం వదంతి, విద్వాంసః ప్రభంజనేనాడీం.

వాతజప్రదరమున నాడి పాము, జలగ మున్నగువాటి గతితో మసల్చెలికి తగులును.

— పిత్తజము —

శ్లో. పిత్తేచ కాక, లావక, భేకాది, గతిం విదుః సుధియః.

పిత్తజప్రదరమున కాకి, లావుకపిట్ట, కప్పలగమనమువను సరించి నాడి సంచరించుచుండును.

— శ్లేష్మ ప్రదరము —

శ్లో. రాజహంస మయూరాణాం, పారావత కపోతయోః
కుక్కుటాది గతింధత్తే, ధమనీ కఫసంవృతా.

కఫజప్రదరము నాడి హంస, నెమలి, పావురము గువ్వ కోడి మున్నగువాటి నడక కలిగి యుండును.

సంసర్గజ ప్రదరములందు ఆయారెండేసి దోషముల గమనములను సన్నిపాతజ ప్రదరమునందు మూడుదోషముల గమనమును నాడి కల్గియుండును.

— 2. స్పర్శము.

చేతితో వైద్యురాలు రోగిపొత్తికడుపు, అక్కుటీనరములు మున్నగువాటిని తాకి ఆయాదోష లక్షణములనుబట్టి, బాధలనుబట్టి, తాకుడునుబట్టి, ప్రదరమును పరీక్షింపవలెను. ఇంతియేగాక స్టెతస్కోపు (Stethoscope) చే స్త్రీలఎదను స్తనములక్రిందను హృదయముల స్పందనమును, రక్తచంక్రమణ వేగమును,

నాడీమండల గమనమును, పరీక్షించి వ్యాధిని, దోషభేదములను గుర్తించవలెను. ఇట్టి పరీక్షకు స్త్రీవైద్యశాలలు అవసరము.

3 రూపము 4 శబ్దము 5 నేత్రములు 6 పురీషము 7 మూత్రము 8 నాలుకల పరీక్షలు ఆయా సందర్భములయందు వివరింపబడుచున్నవి. లక్షణములనుబట్టియు, బాధలనుబట్టియు దోషభేదములను సులభముగ కనుగొనవచ్చును.

8 త్రి వి ధో పా య ము లు

అష్టస్థానపరీక్షానంతరము త్రివిధోపాయములచే కూడ ప్రదరవ్యాధిని, తజ్జాతులను గుర్తించవచ్చును.

శ్లో. దర్శన స్పర్శన ప్రశ్నైః । తంపరీక్షేతరోగిణాం

1 దర్శనము :- రోగి బాహ్యాకారదర్శనము చేతనేగాక ఆయుర్వేదశాస్త్రమునందును పాశ్చాత్యవైద్యమునందునుగల క్రింది యంత్రములచే యోనిమార్గమును పరీక్షించి పుష్ట మాంసాదులను వుండుటను చూడవచ్చును.

ఇవన్నియు యోన్యవేక్షణ యంత్రములలోని రకములు. వీటిలో ఆయుర్వేదీయ ఆంగ్లేయరకములు రెండునుకలవు. ప్రదరవ్యాధియందు శస్త్రకర్మ అవసరములేకపోయినను యోని మార్గమునవుండ్లు, గాయములు, కోరుకు, అధికమాంసము మున్నగునవి ఉండి ప్రదరవ్యాధి హేతువులైనవేమో పరీక్షించుటకు వీలగును.

2 స్పర్శము ఇదివరకే వివరింపబడినది. 3 ప్రశ్నః ఎన్ని పరీక్షలుచేసినను శూల, మంటలు, ఆకలి, నిద్ర, కాలవికేళ

నము, ఋతుప్రవృత్తి దినములు, సంతానము మున్నగునవి రోగిని ప్రశ్నించి తెలుసుకొనినగాని వ్యాధిపూర్తిగా గుర్తింపబడ జాలదు. అందుచే పొరపడకుండ నిస్సంశయముగ ఈప్రదర వ్యాధిని గుర్తించుటకు వైవిధ్యములగురించియు, అవసరమగు ఇతరసంగతులగురించియు, రోగిని ప్రశ్నించి ఈప్రదరవ్యాధిని నిశ్చయింపవలెను.

జ్వరం, వేడియున్నదనువాటిని ఉష్ణమాపకయంత్రము Therimometer ను రోగినాలుక, చంకలలో ఐదునిమిషముల సేపు ఉంచి పాదరసము 98.4 డిగ్రీలపైకెక్కినచో వేడిజ్వర మనియు, తగ్గినచో వాతమనియు తెలుసుకొనవలెను. 98.4 డిగ్రీలు ఆరోగ్యవంతుని నాలికయందు ఉష్ణము.

ఇతరములగు Cardiograph, Sphygmograph అను నవీన ఉపకరణములు కూడ వ్యాధి పరీక్షకు ఉపయోగించును.

ప్రదర సామాన్య లక్షణము

శ్లో. అసృగ్దరో భవేత్సర్వః। సాంగమర్దః సవేదనః।

అన్ని ప్రదరవ్యాధులయందును ఒళ్ళునొప్పులు, శూల, నొప్పి, దుష్టరజస్రావము అనునవి సామాన్యలక్షణములు.

—: అతిగా స్రవించిన కలుగు ఉపద్రవములు :—

శ్లో. తస్యాతివృత్తౌ దౌర్బల్యం । శ్రమో మూర్ఛామదస్తృషా
దాహః ప్రలాపః పాండుత్వం । తంద్రారోగాశ్చ వాతజాః

ప్రదరమున ఎక్కువగ ఆర్తవము బైలువెడలిపోవుచున్నచో దౌర్బల్యము, ఆయాసము, మత్తు, దప్పిక, మంట,

ప్రలాపము, పాలిగ్రృట, తంద్ర ఆక్షేపకాది వాతవ్యాధులు, మున్నగు ఉపద్రవములు కలుగును.

అసాధ్య లక్షణములు

ఎల్లప్పుడు అధికముగా ఆర్తవము స్రవించుచుండుట, అతిదప్పిక, జ్వరము, ఎక్కువనీరసము, అభ్యంతర శక్తి తగల స్త్రీయొక్క ప్రదరవ్యాధి కుదురుట అసాధ్యము. అయినను 'కుదురదు ప్రయత్నించెదను'నిచెప్పి చికిత్స చేయవచ్చును.

ఇట్లు పైజెప్పినయుపాయములచే స్త్రీవైద్యురాలు ప్రదరవ్యాధిని చక్కగా పరీక్షచేసి గుర్తించినచో చికిత్సించుట సులభమగును.

ప్రదర చికిత్స

చికిత్సకు ఇంగ్లీషున Treatment అందురు. ఈచికిత్స విధానములు 1 కాయచికిత్స General treatment 2 శస్త్ర చికిత్స Surgical treatment అనిరెండురకములు. ఈప్రదరము పరీక్షించుటకు శస్త్రవైద్యాంతర్గతములగు యోన్యవీక్షణాదియంత్రములు అవసరమైనను చికిత్సకుమాత్రము శస్త్రములవసరములేదు అందుచేనీవ్యాధి కాయచికిత్సాప్రధానమైనది.

'చరకస్తు చికిత్సితే' అనునట్లు కాయచికిత్సకు చరకము ప్రధానము. చికిత్సకు 1 పంచకర్మలు 2 ఉపకర్మలు 3 శోధ

ధములు 4 పరిచర్యావిధి Dressing & Nursing 5 పథ్యవిధి 6 రసాయనవిధి అనగా కోల్కొనుట Recovery అనువిషయములు ముఖ్యములు.

1 పంచకర్మలు.

వ్యాధికితగు ఔషధములను సేవింపజేయుటకుముందు, రోగిశరీరమునందలి ప్రకోపించిన దోషములను జయించి, ఔషధము శరీరమునందు పనిచేయుటకు తగినట్లు, శరీరమును తయారుచేయవలెను. పంచకర్మ, ఉపకర్మలలో అవసరమగువాటిని చేయుట చేతనే దోషములు శోధింపబడి సగమువ్యాధి వెంటనే తగ్గుచున్నది. దీనినే Ground preparation అనవచ్చును.

శ్లో. ప్రథమం వమనం పశ్చాత్, విరేకశ్చానువాసనం
ఏతాని పంచకర్మాణి, నిరూహో నావనంతథా.

1. వమనము, 2. విరేచనము, 3. అనువాసనవస్తి, Enema 4. నిరూహవస్తి. 5. నస్యకర్మ అనునవి పంచకర్మలు. పాశ్చాత్యులుకూడ కొలదిమార్పులతో చికిత్సాప్రారంభమున వీటిలో అవసరమగువాటిని చేయుచున్నారు. పంచకర్మలకు ముందు స్నేహస్వేదముల చేసినచో తైలముచే శుష్కకాష్ఠము వంగునట్లే శరీరముకూడ జిడ్డుగలదై లోపలి దోషములాదులు తమస్థానములనుండి శిథిలములై వమనాదికర్మలచే శరీరమునుండి వెడలిపోవు వ్యాధులను హరించును.

ప్రదరవ్యాధు లన్నిటియందు సామాన్యముగ మొదట శరీరమంతకును ముఖ్యముగ పొత్తికడుపునకును తైలమురాసి

బిడ్డకలుగజేసి అనంతరము పసుపునీటిఆవిరి బాగుగా చెమట పట్టునట్లు పట్టించవలెను. దీనిచే ప్రకోపించిన వాతాదిదోషములు శిథిలములై ఒకచోట ప్రోగుచేయబడును. అదివరకు బరువుగానుండు ప్రసూతికడుపు, ఇతర అవయవములు లఘువులుగ నగును. నొప్పిమున్నగునవి శమించును. 2రోజులఅనంతరం శ్లేష్మజప్రదరమున పాలలో వంగచూర్ణమును, చక్కెరను కలిపి త్రాగించి నాలుగైదువమనములుచేయించవలెను.

పిత్తజమున తెగడచూర్ణమునందు పాతబెల్లపుపాకికలిపి తెల్లవారుజామున సేవింపజేసి వేడినీరు అనుపానముగ త్రాగించవలెను. నాలుగైదువిరేచనములై పేగులు శుభ్రపడును.

వాతజమునందు మర్రి, జువ్వి, రావి అనుపాలుకారు చెట్లపట్టకషాయమునందు తైలం క్షీరముకలిపి 4 వంతుగాకాచి వడబోసుకొని మనఆంగ్లేయవైద్యులుపయోగించు ఎనిమాగొట్టముతో గుదములోనికెక్కించి 1, 2 గంటలు అట్లేఉంచి విసర్జింపజేయుటయే అనువాసనవస్తి. 3 వ రోజున తైలము, ఘృతము, వంగచూర్ణము 1/4 వంతు, సైంధవలవణము, తేనె, గోమూత్రము 1/4 వంతు కషాయముగా తయారుచేసి గుదములోఎక్కించి కొంతసేపునిరీక్షించి విసర్జింపజేయవలెను. ఇదియే నిరూహవస్తి. ఇట్లు అవసరమును బట్టికొన్నిసార్లుచేయవలెను. ఇదిఅన్నిరకపు ప్రదరవ్యాధి బాధలనునివారించును.

ఆముదతైలమునుగాని, స్వచ్ఛమగునువ్వులతైలమునుగాని

చందనాది తైలమునగ్గాని, ప్రదరరోగిణిముక్కులలో 2,3చుక్కలను కొన్నాళ్ళపాటు వేసినప్రదరహరము.

ముఖ్యముగ ప్రదర వ్యాధియందు గర్భమును శుద్ధిచేయుటకై పొటాసియం పెర్మాంగనేట్ లేక బోరిక్ యాసిడ్, జింకైలలో ఒకదానిలో వేడినీరుఎక్కువగాకలిపి గర్భాశయమునకు పోవు యోనిమార్గమునందు, ప్రత్యేకముగా 5, 6 రంధ్రములు కలిగియుండు గొట్టముగల ఎనిమా కేన్‌తో ఉత్తరవస్తి Douche చేయవలెను. దీనిచే యోని, గర్భాశయమార్గములు, శ్వేతాది స్రావరహితములై శోధింపబడును.

ప్రదరరోగికిస్నానము, తలంటు, శుభ్రవస్త్రధారణము విచారములేకుండుట, మున్నగునవి ఆరోగ్యకరము.

2 ఔ ష ధ ము లు. [Medicines]

1 అశోకారిష్టము 2 రజఃప్రవర్తనీవటి 3 చంద్రప్రభా మాత్రలు 4 ద్రాక్షాసవము 5 చందనాదితైలము 6 ఫలఘృతం 7 అశోకఘృతము 8 చ్యవనప్రాశావలేహ్యము 9 పుష్యానుగ చూర్ణము 10 ముసల్యాదిచూర్ణము 11 శంశమనిమాత్రలు 12 ప్రదరఘ్నవటి 13 కేసరిగారిలోధ్ర, 14 దార్వ్యాదిక్వాథం 15 ద్రాక్షాదిచూర్ణము అను 15 ఔషధములును రక్త, శ్వేత, బాధక ప్రదరవ్యాధులన్నిటియందును వాడబడి వ్యాధిని నివర్తింపజేయుచున్నవి.

అ ను పా న ము లు

బియ్యపుకడుగు, క్షీరము, ముద్దపంచదార, ఉసిరికపళ్ళ రసము, తేనె, ఉదకము, మున్నగు అనుపానములను పైఔషధ ములకు దోషభేదములను బట్టియివ్వవలెను.

అ శో కా రి ష్ట ము.

అశోకపట్ట 400 తు॥లు, ఉదకము 27 1/2 మానికెలు (102పౌనులు) 1/4 వ వంతు కషాయముకాచుకొని వడబోసి పాతబెల్లపుపొడి 800 తు॥ లు కలిపి.

ఇప్పపువ్వు	64 తు॥ లు		జీలకఱ్ఱ	4 తు॥ లు	
వాము	4	,,	అడ్డసరపుఆకు	,,	,,
తుంగముస్తలు	,,	,,	మంచిగంధపుచెక్క	,,	
శొంఠి	,,	,,	కిరకబెరడు	,,	,,
మానుపసుపు	,,	,,	తాడిబెరడు	,,	,,
ఎండిన కలువదుంపలు	,,	,,	ఉసిరికపప్పు	,,	,,
మామిడిజీడి	,,	,,			

అనువాటిని కచ్చాగానలియగొట్టి పైకషాయమునందు కలిపి నేతితో మానికకుండలోపోసి చీలమన్నిచ్చి ధాన్యరాశి యందు 1 నెలదినములుంచి తీసి పైతెట్టతీసి పారవేసి వడ బోసుకొని, గాజుకాయ్కలుగల గాజుసీసాలయందు భద్రపరచు కొని సేవించవలెను.

మాత్ర Doze :- 1/4 నుండి 1 ఔన్సువరకు
అనుపానము:- రెట్టింపు శీతలోదకము
సమయము;- సాయం ప్రాతఃకాలములు.

గుణము;- రక్త, శ్వేత, బాధక ప్రదరములు; గర్భాశయ, దోష, ఋతుశూల, రజోదోష, యోనిరోగ, ఋతు బద్ధ, వంధ్యాదోషములను తప్పక పోగొట్టును.

2 దార్వ్యాది క్వాదము

శ్లో. ధార్వీరసాంజన కిరాతవృషాబ్దబిల్వా।
సక్షౌద్రచందన ది నేశ భవప్రసూనైః।
క్వాదఃకృతోమధుయుతో విధినానిపీతో।
రక్తంసితంచ సరుజం ప్రదరంనిహంతి॥

1 మ్రానిపసుపు	4 తు॥ లు	6 మారేడు		4 తు॥ లు
2 రసాంజనము	,,	,, 7 తేనె		,, ,,
3 నేలవేము	,,	,, 8 రక్తచందనము		,, ,,
4 అడ్డసరము	,,	,, 9 జిల్లేడుపువ్వులు (ఎండువి)		
5 తుంగముస్తలు ,,		,, 4 రెట్లు	ఉదకమునుపోసికాచు	

కొన్న 1/4 వంతు కషాయమునకు దార్వ్యాదిక్వాదమని పేరు. తేనె అనుపానము. పూతార్గుణాదులు అశోకారిష్టవలెనే.

3 పుష్యానుగచూర్ణము

1 చిరుబొద్ది 1 తులం. 2 నేరేడువిత్తులపప్పు 1 తులం 3 మామిడిటెంక 1 తులం, 4 కొండపిండిచెట్లు 1తులం,5 రసాం

జనము వండినది 1 తులం, 6 మామిడికాయ 1 తులం, 7 తెల్ల వాకుడు 1 తులం, 8 బూరుగుబంక 1 తులం, 9 మంజిష్ట 1 తు 10 తామర మొగ్గలు 1 తు, 11 యిరుగువ 1 తు 12 అతివస 1 తు, 13 తుంగముస్తలు 1 తు, మూరేడుగుడ్డు 1 తు, 15లొద్దుగచెక్క 1 తు, 16 చేగురురాయి 1 తు, 17 కాయఫలచెక్క 1 తు, 18 మిరియము 1తు, 19 శొంఠి 1తు, 20 ద్రాక్ష 21 రక్తచందనము 1తు, 22 దుంపలము 1తు, 23 కొడిశపాల విత్తులు 1తు, 24 నల్లసుగంధిపాల 1తు, 25 దాతకీపుష్పం 1తు 26 ఇప్పపువ్వు 1తు, 27 తెల్లమద్దిచెక్క 1తు.

5, 11, 20లుతప్ప మిగిలినవాటి నెండించి వస్త్రకాలిత చూర్ణము శొంఠినిదోరగావేయించి చూర్ణముచేసి కలుపవలయును. ద్రాక్షనునంజతీసి పైచూర్ణములతో బాగుగా నెండించి చూర్ణించి కలుపవలెను. వస్త్రగాలితముచేయగా శేషించిన మొరుమును బాగుగా ఎండబెట్టి దంచి వస్త్రగాలితముచేయుచుండవలెను. చివరకు మిగులు మొరుమునుతీసి వేయవలయును.

మేకపాలు, మానుపసుపుకషాయము సమభాగములు ముద్దగా కాచి బాగుగా ఎండబెట్టి చూర్ణములలోకలుపుకొనవలెను. యిదియే వంటరసాంజనము ఖనిజరసాంజనము సరియైనది దొరకనందున దీనినే వేసుకొనుచున్నాము.

Dose:– 10 నుండి 20 grains

అనుపానము:– తేనె బియ్యపుకడుగు చీనాపంచదార అశోకారిష్టములలో నొకటి.

గుణము:- ఇది స్త్రీలకు కలుగు శ్వేతప్రదరము రక్తప్రదరము ఋతుశూల ఇతర యోనివ్యాధులను హరించును. రజోగర్భాశయ సోత్రశోథకము రసాయనము.

సేవనకాలము:- ఉదయ సాయంకాలములు.

4. ప్రదరాంతకరసము

1 శుద్ధపాదరసము (శుద్ధ ఇంగిలీకమునుండి తీయబడిన పాదరసము) 2 శుద్ధగంధకము, 3 ,, వంగభస్మం 4 ,, రజతభస్మము 5 శుద్ధకఫరి 6 ,, గవ్వభస్మము 7 ,, లోహభస్మము ఈపైఏడువస్తువులు ఒక్కొక్కటి $\frac{1}{4}$ తు. చొ. తీసుకొనవలెను.

నిర్మాణవిధానము:- మొదటరసగంధకముల ఖజ్జలిచేసికొని, వంగ, రజత, లోహభస్మములను కలుపుకొని, కలబందరసముతోనూరి, మిగిలినవస్తువులను వేసుకొనిమరల మూడు దినములు భావనమర్దనలు అనగారాత్రి ఎక్కువగా కలబందరసముపోసి నానబెట్టి మర్దనలుచేసి 1 నుండి 3 గ్రైనులవరకు మాత్రలు కట్టుకొనవలెను. ఇదిపైమందు గుణములనే కలిగియుండును. అనుపానము జీలకఱ్ఱరసము.

5 అశోకఘృతము.

ద్రవము:- 1 అశోకపట్టకషాయము 64 తు, 2 జీలకఱ్ఱ, 3 బియ్యపుకడుగు, 4 మేకపాలు, 5 గుంటగలగరరసము.

కల్కము — 6 జీవనీయగణౌషధకల్కము (ముస్త) దోర కనివాటికి అలబ్ధ ప్రతినిధులు 2తు. 7 సారచెట్టువ్రేళ్లు 2తు 8 చిట్రీకకంప్ప 2తు, 9 వటుకసాంజనము 2తు, 10 అతిమధు రము 2తు, 11 అశోకపట్ట 2తు, 12 బాహ్లిక 2తు, 13 పిల్లి పీచరవ్రేళ్లు 2తు, 14 ఎర్రనేస్ప 2తు, 15 పటికబెల్లము 82తు

స్నేహము :— 16 ఆవునెయ్యి 64తు. ఘృతపాక ముగా తయారుచేసుకొనవలెను.

మాత్ర :— 1/4 తు॥ నుండి 2 తు॥ వరకు.

అనుపానము :— పంచదారకలిపిన పాలులేకగుమ్మ పాలు. సమస్తప్రదరవ్యాధులను హరించును. బలకరము. రసా యనము.

6. కేసరంగారి లోధ్ర.

ఈ ప్రధానముగ లోద్రుగ ఇంకనుఇతరద్రవ్యముల కషా యమునందు మేలైన చక్కెర ఇతరసుగంధద్రవ్యములుచేర్చి మాదీఫలరసాయనముపలె తయారుచేయబడు శ్రేష్టమగురసా యనము. ఇది ప్రదరవ్యాధులన్నిటిని అమోఘముగా నివారించు నేటిప్రసిద్ధికెక్కిన ఔషధరాజము.

ఇక్లేమిగిలినపై పట్టికలోని ఔషధములన్నియు దోష ముల ననుసరించి నిర్ణయింపబడిన అనుపానభేదములచే ప్రదర వ్యాధులన్నిటిని హరించుచున్నవి. విషయవిస్తరభీతిచే వాటి నిర్మాణాదులు ఇట వేర్కొనబడవు.

4. పరిచర్యావిధి Dressing & Nursing.

వ్యాధినివారణమునకు ఔషధ మెంతముఖ్యమో రోగి పరిచర్యాదులుకూడ అంతముఖ్యములు. ఆంగ్లేయుల ఔషధములకన్న మనఋషులచే ప్రసాదింపబడిన ఆయుర్వేదౌషధములు అనేకరెట్లు గుణవత్తరములైనను ఈబాహ్యోపచార విధుల ననుసరించుటచేతనే ఆంగ్లేయవైద్యులకు ప్రాముఖ్యత కల్గుచున్నది.

మన ఆయుర్వేద శాస్త్రముసందుకూడ ఈఉపచారవిధులు ఈ నవీనకాలమున ఏపాశ్చాత్యవైద్యుడు అనుసరించుచుండ నంతచక్కగానే వివరింపబడియున్నవి. స్త్రీలు మాత్రలగుటచే అట్టి స్త్రీవైద్యురాండ్రకే పురుషరోగులకుకూడఉపచర్యాసుఖము కల్గచేయుఅర్హతగలదు.

అందునను ముఖ్యముగ ఇట్టిప్రదరాది స్త్రీవ్యాధులయందు స్త్రీలకు వస్తికర్మ Enema; గర్భాశయయోని మార్గశోధకమగు ఉత్తరవస్తి Douch మున్నగు ఉపచర్యావిధుల నాచరించుటకు Lady Doctor లేడీడాక్టరుకే సంపూర్ణమగు అవకాశము చిక్కగలదు.

ఈపరిచర్యావిధిలో చేయవలసిన డూషు, ఎనీమా, చెమటపట్టించుట మున్నగువిధానములు లోగడ పంచకర్మలలో వివరింపబడినవి.

౬. పథ్యవిధి.

ఔషధము సేవించుచున్నంతకాలమును, మానిన తరువాతను, వ్యాధి మరలరాకుండుటకై ఔషధసేవనము నిల్పివేసిన తరువాతకూడ కొంతకాలమువరకు రోగి పథ్యముగా నుండవలెను. పథ్యమనగా హితము. అనగా శరీరమునకు మేలుచేకూర్చునది. అంతియేగాని పథ్యమనగా ప్రియముమాత్రము కాదు. రోగికి ప్రియమైనది రోగమునకుఅప్రియముగానుండును.

ఈపథ్యవిధి 1 ఆహారపథ్యము 2 విహారపథ్యము అని 2 విధములుగానుండును. పథ్యవిధిలో అపథ్యనిషేధముకూడ అంతర్గతమే.

ప్రదరమునందు ఆహారపథ్యము.

భోజన పదార్థములయందు తీపి, వగరు, చేదులుగల పదార్థములను, నిమ్మరసమును, దబ్బ నారింజ పాతచింతకాయ పాతనిమ్మకాయ ఊరగాయలను, బీర పొట్ల కాకర మున్నగు ఉడుకబెట్టినకూరలు, షష్టికబియ్యపు అన్నము, శాలిగోధుమల అన్నము, బార్లీ వరి పేలాలగంజి, పాతబెల్లము, పొట్టుతోఉన్న నువ్వులు, ద్రాక్ష బత్తాయి, సగ్గుబియ్యము, పాయసము పులగము, పొట్టుతోనున్న పెసరపప్పు, జావలు, ఎండిన వేపపువ్వు, వేపగింజలు, మున్నగునవియు, లఘువు, స్నిగ్ధ, ఉష్ణ, తాజా

పదార్థములు, తేనె, గ్లూకోజ్, హార్లిక్సు మున్నగునవి ప్రదరవ్యాధులయందు స్త్రీలకు పథ్యములు.

అపథ్యములు.

దేహపరిశ్రమ, సంభోగము మద్యము, మలమూత్రాది వేగనిగ్రహము, క్రోధము, దుఃఖము, పగటినిద్ర, రాత్రిజాగరణము, బరువులెత్తుట, గుఱ్ఱము మున్నగువాటిపై మిట్టపల్లములందు సంచరించుట, ఉద్రేకము, చింత, అశుభ్రముగా నుండుట, నదులు మున్నగువాటియందు ఈదుట, ఎక్కువగా నడచుట, బిగ్గరగా అరచుట, మున్నగువాటిని ప్రదరరోగిణి వర్జించవలెను.

భోజనపదార్థములందు కారము, ఎక్కువపులుపు, ఆవ, గుమ్మడి, గోంగూర, కస్త్రీనూనె, క్రొవ్వు నెయ్యి, గురు,తీక్షణ పదార్థములు, పాసినట్టియు, నిల్వయున్నట్టియు, చల్లారిపోయి నట్టియు పదార్థభోజనము, శనగపప్పు, కందిపప్పు మున్నగు వాటిని ప్రదరరోగిణి వర్జించవలెను.

భోజనపదార్థములందు కారము, ఎక్కువ పులుపు,ఆవ, గుమ్మడి, గోంగూర, కస్త్రీనూనె, క్రొవ్వునెయ్యి గురుతీక్షణ పదార్థములు, పాసినట్టియు, నిల్వయున్నట్టియుచల్లారి పోయినట్టి యు, పదార్థభోజనము శనగపప్పు కందిపప్పు మున్నగువాటిని

ప్రదరరోహిణి వర్జించవలయును. పథ్యవిధియందు అనుపానము కూడ పథ్యమే కావున అంతర్గతము. ఔషధమును లేక ఆహారమును అనుసరించి పానము చేయబడునది కావున అనుపానము అని పేరువచ్చినది. ఉదాహరణము మజ్జిగను తీసుకొందము మజ్జిగకు అనుపానము సైంధవలవణము అనుపానము ద్రవరూపమునగాని చూర్ణరూపముగాగాని ఎట్లయినను ఉండవచ్చును. మజ్జిగలో కలిపి అనుపానము సేవించబడిన సైంధవలవణము మజ్జిగలోనున్న ప్రదరహారత్వాది సద్గుణములతోబాటు కొద్దిపాటి గురుత్వాదిగుణములనుహరించి Antidonte పనిచేయుచున్నది.

అనుపానముచే ఔషధగుణము హెచ్చును.

అనుపానప్రయోజనము

శ్లో. అనుపానం కరోత్యూర్జాం తృప్తిం వ్యాప్తిం దృఢాంగతాం
అన్నసంఘాత శైథిల్య విక్లిత్తి జరణానిచ.

అర్థం సులభముగాగ్రాహ్యముకనుక వివరింపబడలేదు.

6 రసాయనవిధి.

వ్యాధి నివర్తించినను ఔషధము మానినను రోగి బలహీనులైయుండును గావున, ఆనీరసము తగ్గి బలము వృద్ధి మరలమనిషినిఎప్పటియట్లుగొల్లాగున జేయుటయే ఈరసాయనవిధి

నఈరసాయనకాలము Period కూడఆరోగ్యపథ్యౌషధ సేవ
ధములపాటింపవలెను. దీనిచేనివర్తించినవ్యాధిపురలక్లకుండును.
ప్రదరవ్యాధి నివర్తించిన స్త్రీకితిరిగిబలముర క్తవృష్టి కలుగుటకై
క్షీరము ద్రాక్షారిష్టము చవనప్రాశలేహ్యము, పూర్ణచంద్రో
దయము అనువాటిలో గొన్నిటిని 5,6 మాసముల పర్యంతము
సేవింపచేయవలెను.

ఆంగ్లేయౌషధములు.

1 రక్తప్రదరము. Menorrhagia

యుక్ట్రాక్టు ఎర్గోటాలిక్విన్ ½ డ్రాము నుండి 1 డ్రాము
ఉదకములోగాని శరబతులోగాని కలిపి రోజుకు 3 పర్యాయ
ములు ఇచ్చిన రక్తప్రదరము నివర్తించును.

ఇంజక్షనులు Ingections

ఎర్గాటిన్ సిట్రేట్; — మాత్ర 1/200 మొదలు 1/100
వరకు ఇంజక్షను చేయవలెను. దీనిచే ఋతుస్రావము కట్టును.
అవసరమైనచో రోజువిడచి రోజు నాలుగైదు ఇంజక్షనులవరకు
చేయవలెను. అధికస్రావముతో బాటు నొప్పులనొప్పియున్నచో
దీనియందు మార్ఫియా కలిపి ఇంజక్టుచేయవలెను. గుండెదుర్బ
లముగా నున్నచో ఎర్గాటిన్ సిట్రేట్ & స్ట్రిక్నైన్ సల్ఫేట్
టాబిలెట్ కరిగించి ఇంజక్షన్ చేయవలయును.

ఎర్గోటాక్సిన్—ఇది హైపోడర్మిక్
(చర్మములో) ఇంజక్షను చేయవలెను. దీనిటాబిలెటు (బిళ్ల) కరగించిచేయవలెను. శక్తి 10/0 గ్రైనులు.

2 బాధకప్రదరము. (Dysmenorrhoea]

లైకర్ కాలోఫైల్ ఎట్కల్ సేటిల్లా 40 మినిములు
లైకర్ సెడ్రిన్ పెర్రీడేవిస్ కంపెనీ 50 మినిములు
అలెట్రిస్ కార్డియల్ 1 డ్రాము
అక్వాక్లోరోఫారం 2 ఔన్సులు

ప్రతిరోజు 1 ఔన్సు రెండేసిసార్లు సేవించిన ముట్టుశూల నివర్తించును.

ఇంజక్షనులు

నొప్పి సహింపరాకుండుచో మార్ఫియా ¼ గ్రైను మాత్రలో ఇంజక్షను ఇవ్వవలయును.

కాటర్నైన్ హైడ్రోక్లోరైడ్:— ఇదిసాధ్వమునుఆపును. తీవ్రముగా నొప్పియున్నచో ¼ గ్రైనుగల టాబిలెట్ కరిగించి ఇంజక్షను యివ్వవలయును.

3. శ్వేతప్రదరము (Leucorrhoea)

జింక్ సల్ఫేట్ 2 తు.లు గోరువెచ్చనినీళ్ళు 1 శేరు కలిపి డూషులు రోజువిడచిరోజు చేయవలెను. యోనియంతయు

మంటగానున్నచో సోడా కార్బనేట్ 1/2 ఔన్సు, వేడినీరు 1½ పైంటు కలిపి డూషుచేయుటచే బాధతగ్గి సుఖముగానుండును.

అమ్మోనియాక్లోరైడ్ 10 గ్రైనులు, లైకర్ సింకోనా హైడ్రోబ్రోం 10 మినిములు, టింక్చర్ నక్సువామికా 10 మినిములు, లైకర్ ఆర్సెనికాలిస్ 4 మినిములు, ఇన్‌ఫ్యూజన్, జన్షన్ 2 ఔన్సులు భోజనము చేసినతరువాత మధ్యాహ్నం రాత్రి రెండుపూటలు ఒక్కొక్క ఔన్సు సేవించిన తెల్లబట్ట కట్టును.

ఇంజక్షనులు :- పై వెజినల్ ఇంజక్షనుల డూష్ వలననే తెల్లబట్టవ్యాధి చాలవరకు తగ్గును.

సిల్వోలు—దీని 10 మొదలు 20% సొల్యూషన్ డూష్ చేయుచుండిన శ్వేతప్రదరముపూర్తిగా తగ్గును. అవసరమైనచో ఋతుశూల రక్తప్రదరము లందలి పైయింజక్షనులు చేయవలయును.

ఇట్లు సమగ్రమగు ప్రదరవ్యాధియొక్క నిదానచికిత్స నవలంబించుటచే వైద్యునకును రోగికిని ఆయురారోగ్యైశ్వర్యములు కలుగుచున్నవి.

శ్లో. భిషజాం ధువృత్తానాం భద్రమాగమశాలినాం
అభ్యస్తకర్మణాం భద్రం, భద్రం భద్రాభిలాషిణాం.

అనుపశ్రి నా శిరంశ్రినః

— సోమరోగము —

పురుషులకు అతిమూత్రవ్యాధి ఎట్లో అట్లే స్త్రీలకు ఈవ్యాధి కల్గుచున్నది.

— సోమరోగ కారణములు —

ఇది స్త్రీలకు మాత్రమే కల్గును. పురుషులకు కల్గదు. ఎక్కువగా పనిపాటలు చేయుట ఎక్కువగా దుఃఖించుట అమితముగా పురుషసంసర్గము చేయుట పెట్టుమందు పెట్టబడుట విషవస్తుసేవనము అతిసారవ్యాధిచే పీడింపబడుట మున్నగుకారణములచే స్త్రీలకు సోమరోగముకల్గుచున్నది.

— సంప్రాప్తి —

పైకారణములచే స్త్రీయొక్క శరీరమంతటను వ్యాపించియుండు జలధాతువు క్షోభించి శరీరమంతటినుండి జారి స్త్రీల యొక్క మూత్రమార్గమునుండి తెలియకుండగనే ఎల్లప్పుడును కారిపోవుచుండును. అందుచేతనే.

శ్లో॥ ఆపస్సర్వశరీరస్థాః క్షుభ్యన్తి ప్రస్రవన్తి చ।
తస్మాత్తాః ప్రచ్యుతాః స్థానాన్మూత్రమార్గం వ్రజన్తిహి॥

అని వైద్యమునందే చెప్పబడినది.

— సోమశబ్ద నిరుక్తి —

జలధాతువు సోము (చంద్రు)నకు సంబంధించినది. అట్టి సోమునకు సంబంధించిన జలధాతువు స్త్రీలమూత్రమార్గముగా

యోనినుండి బయటకు వెడలిపోవు చుండును. కావున స్త్రీలకు మూత్రమేకల్లు ఈవ్యాధికి సోమరోగమని పేరువచ్చినది.

శ్లో. సంధారణాచ్ఛరీరస్య తా ఆపస్సోమసంజ్ఞితాః।
తతస్సోమ క్షయాత్ స్త్రీణాం సోమరోగ ఇతిస్మృతః॥

అని పైవిధముగా చెప్పబడినది. ఈసోమ (జల)ధాతువే శరీరమును ధరించి నిల్చుచున్నది. అట్టి ఈసోమధాతువు శరీరమునుండి క్షీణించిపోవును గావున సోమరోగమని చెప్పబడినది.

ఇట్లు స్త్రీలయొక్క సమస్తశరీరమునుండి బలమునకు ప్రాణములకు ఆధారభూతమయిన ఈసోమధాతువు క్షీణించి పోవుటచే అట్టి స్త్రీలయొక్క శరీరములు క్షీణించిపోయి కృశించి నీరసముగను నిస్సత్తువుగాను పనిపాటలయందు సమర్థతలేక ఆరిపోవుచున్న దీపములవలె నుందురు.

— సోమరోగలక్షణములు —

సోమరోగముచే బాధపడు స్త్రీకి నీటియొక్క రంగుతో సమానమైనరంగు కల్గినట్టియు చల్లనైనట్టియు యేవాసనయు లేనట్టియు నొప్పిలేనట్టియు నిర్మలముగను స్వచ్ఛముగను తెల్లగను ఉండునీటివంటి ద్రవమును ఎడతెగకుండ యోనినుండి బయటకు వెడలుచుండును. దీనిచే మిక్కిలి దుర్బలురాలై అట్లు వెడలుచుండు జలధాతువును ఆపుకొనజాలక మిక్కిలి సిగ్గు పడుచు దుఃఖితురాలై యుండును. ఇట్టి స్త్రీకి శిరోదౌర్బల్యము, నోరు ఆర్చుకొనిపోవుట, ఆవలింతలు, మూర్ఛ, తెలియకుండ

వాగుచుండుట, చర్మముగరుకుగానుండుట యెన్నెన్నిరక
ముల భోజనపదార్థములను భుజించుచున్నను తృప్తి లేకుండుట మున్నగు లక్షణములతో కూడియుండును.

3. మూత్రాతిసారము

సోమరోగమును చికిత్సచేయక ఉపేక్షించుటచే ముదిరిపోయి ఆసోమరోగలక్షణములతోనే నొప్పికూడ ఎక్కువగా మూత్రము యోనిమార్గమున స్త్రీలకు తెలియకుండగనే బయలువెడలి పోవుచుండును. దీనిని మూత్రాతిసారమని యందురు. ఇది స్త్రీసౌఖ్య బలమును హరించి నిర్వీర్యురాలినిగా చేయును.

సోమరోగ చికిత్స

1వ. యో. శ్లో. కదలీనాం ఫలం పక్వం, ధాత్రీఫలరసంమధు
శర్కరాసహితం ఖాదేత్, సోమధారణముత్తమం.

బాగుగా పండి మాగిన అరటిపండ్లగుజ్జు, పండిన ఉసిరిక పండ్లరసము, తేనె, పంచదార, అనువాటిని సమానముగ కలుపుకొని సేవించిన సోమద్రవమును ఆశ్చర్యకరముగ నిలిపి వేయును.

2వ. యో. వేయించినమినుములచూర్ణము నేలగుమ్ముడు చూర్ణము అతిమధురపుచూర్ణము, పంచదార, తేనె వీటిసమానభాగములు పాలలోకలుపుకొని ఉదయముననే సేవించుచున్న యెడల అద్భుతముగ సోమరోగము వెంటనే హరింపబడును.

ఆరోగ్యముగల తల్లికి ఆరోగ్యముగల శిశువు.

స్త్రీలకు ప్రసవమన్న గండము; తొలికానుపున స్త్రీలు మరింత భయపడెదరు. దేహారోగ్యమునకు వలయు ప్రతి యవయవ భాగచలనము పైనను మనస్సున కింతంతయనరాని ప్రభావముండుటచేత, భయపీడితురాండ్రగు స్త్రీలు శరీరారోగ్యమును కోల్పోయి రోజుల కొలది కష్టపడినగాని ప్రసవము కాలేరు. అనారోగ్యమగు పరిస్థితులలోనుండు వారెట్లు రోగముచే బాధపడుదురో అట్లే రోగియగు మాతగర్భమున పెరిగిన శిశువును అనేక వ్యాధులపాలగును. ప్రసవమునకు భయపడుట కూడదు. అవసరమును లేదు. ప్రతి సంవత్సరము లక్షలకొలది శిశువులు జన్మించుచున్నారు. శిశువులును, తల్లులును ఆరోగ్యముగల్గిసుఖముగా నున్నారు. వలయు నియమముల తెలిసికొని వానిబట్టి జాగ్రతగా నడచుకొనిన స్త్రీ ప్రసవమునకు భయపడుటకు మారుగ శుభప్రదమా పండుగగా గణించి సంతసింపగలరు.

తల్లి ఆరోగ్యముగ నుండినగాని శిశువు దృఢముగా నుండుట సంభవము. గర్భము దాల్చినది మొదలు తనఆరోగ్యమును వృద్ధిచేసికొనుటకు తల్లిశక్తికొలది ప్రయత్నింపవలెను. తల్లి బలముగా నుండుటకు తగినంత ఆహారమును తినవలెను.

సామాన్యముగా తినునట్టి పదార్థములనే పుచ్చుకొనవలెను. గర్భిణీస్త్రీలకు 'సూడిద'యని ముచ్చటగా పలురకముల వంటకముల నమర్పించుట మనలో వాడుక; గర్భవతులు మాత్రము వీటిని ఎక్కువగా తినరాదు. మాలిన్యరహితముగా నుండునవియు, సులభముగా జీర్ణమగునవియు, నిలువయుండనవియునగు పదార్థములపుచ్చుకొనవచ్చును. అన్నము, పాలు, కాయకూరలు తినవచ్చును. మాంసము, పప్పుదినుసులను చాలా మితముగా భుజింపవలెను. పండ్లు తినుట మంచిది. కాని మాగిన వాటిని కుళ్ళిన వాటిని ముట్టరాదు.

మసాలాదినుసులు జీర్ణకోశమునకుద్రేకము కల్గించును గాన కూడవు. గర్భవతుల జీర్ణకోశముపై పిండమువలన కొంత ఒత్తిడియుండును. గాన వారికి జీర్ణశక్తి తక్కువ. ప్రతిదినము సకాలమునకు మలవిసర్జన మగుచుండనిచో వైద్యసహాయము నొందుట మంచిది. శరీరమునకు పడనివస్తువుల వర్జింపవలెను. ఈసమయమున భోజనమువలె మితశ్రమయును ముఖ్యాంశముగా గమనింపవలయును.

మనలో జరుగుబాటుగల వారిండ్లలో గర్భవతుల నతిగారాబముగా చూచుచు వారిచే నేపనియు చేయించకుండ సోమరితనమును అలవాటు చేయుట సాధారణముగా జరుగుచున్నది. అవయవముల కదలికచే తగినంత దేహపరిశ్రమ లేకపోవుటవలన జీర్ణశక్తి క్షీణించి వివిధరోగములు జనించును. ఉచితజ్ఞత లేక గారాబప్రేమచే చేయు నీసోమరితనము నలవాటుతోడ

కు ప్రాణవాయువును కలిగించును. గర్భవతులకు తగుమాత్రము దేహపరిశ్రమ యుండితీరవలెను. ఇంట కిటికీలు బాగుగా తెరచిన పరిశుభ్రమయినగాలి వెలుతురు, ధారాళముగా గృహములోనికివచ్చును. అట్టిస్థలమున మామూలు గృహకృత్యముల దీర్చుట గర్భవతులకు తగిన పరిశ్రమయగును. కడుపులోని శిశువునకును పెరుగుటకు మంచి రక్తము కావలసియుండుటచేత గర్భవతులకు ఇతరులకంటె ఎక్కువ పరిశుభ్రమైన వాయువు అవసరము. అందుచే వీరు దినమునకొకటి రెండుగంటలయినను ఇంటి బయట పరిశుభ్రమైనవాయుప్రచారముగల మైదానమున విహరించుట మంచిది. కావలసినంత శుభ్రవాయువు వెలుతురు తగుమాత్రము ఇంటివద్దియున్నచో గర్భవతులకు చికిత్సావశ్యకత యుండనేయుండదు.

ఇక మన దేశములో పొట్టకూటికిగాను ఉదయమునుండి సాయంకాలమువరకు పాటుపడవలసిన కష్టజీవులనేకులున్నారు. వీరిలో గర్భవతులు ప్రసవసమయమువరకును కాయకష్టముబడుచునే యుండవలసి వచ్చుచున్నది. ఆ స్వల్పంపు దార్ఢ్యములో కొంత భాగము శిశువునకును వినియోగింపబడవలసి యుండునుగాన శరీరదార్ఢ్యమునంతయు హీనవృత్తులలో గోల్పోయిన గర్భవతులకు దుర్బలులగు శిశువులు గలుగుదురు. మితిమీరినంతకష్టపడినను మితిమీరినంత కాలము శ్రమపడినను గర్భవతులు వ్యాధిగ్రస్తులై దుర్బలులైన సంతానమునకు సిద్ధపడవలసియుండును. ప్రసవమునకు పూర్వమొక మాసము రోజులు గర్భిణీస్త్రీ

విశ్రాంతితీసుకొనుట శ్రేయస్కరము. జీవనోపాధికై స్త్రీల కిట్టి విశ్రాంతి చేకూర్చుట యసంభవముగా తోచును. కాని ప్రతి మానవుని యారోగ్యమునకైనను సంఘక్షేమము బాధ్యతపడి యున్నది. గావున గర్భవతుల నారోగ్యముతో భరించు బాధ్యత సాంఘికసంస్థలది. గ్రామసంఘములు చందాలవలన కొంత సొమ్ము జమ చేసి యుంచుకొని నిరుపేదలగు గర్భిణీ స్త్రీలకు సాయముచేయుట వారి విధిగా భావించవలెను.

ప్రసవమునకు పూర్వ మొక మాసము బరువుపనుల నేమి యుచేయరాదు ఒకవేళ పిల్లలనైన ఎత్తుకొనరాదు. భావోద్రేకము కలిగించు మాటలు గర్భవతుల చెవిని బడరాదు. వారిమనస్సు నిర్మలముగా నుండి చలనము లేకుండ యుండవలెను. అట్లు కానిచో నెలలు నిండక పూర్వమే ప్రసవమగుటయు ఒకొక్కప్పుడు మూర్ఛరోగము ప్రమాదములు కలుగుచు వచ్చును.

దేహము విశ్రాంతి కోరునప్పుడు నిద్రించవలెను. నిద్ర సౌఖ్యమును విశ్రాంతిని ఇచ్చుటయేకాక దేహమునకు బలము గూడ కలిగించును. నిద్రించునప్పుడు పిల్లల యల్లరివలనను పని మీద దృష్టిచేతను కలతనొందరాదు ధారాళముగాగాలివచ్చు తావుననే నిద్రించవలెను మాట మరువరాదు. గదిలోపల పరున్నయెడల కిటికీలను పూర్తిగా తెరచి యుంచుటవసరము. గర్భవంతు లెంత నిద్రపోయినను పోవచ్చును. శుభ్రమైన గాలి వీచు తావునను మాత్రము నిద్రపోవలెను.

“ పారిశుద్ధ్యము ప్రాణము ప్రాణమునకు” అపరిశుభ్రత వలన నితరులకంటె గర్భవతుల కెక్కువ కీడు సంభవించును. కనుక గర్భవతులు దేహమును బట్టలను సదా పరిశుభ్రముగా నుండునట్లు చేసుకొనవలయును. ప్రతి దినమును శుభ్రముగా దేహమును తోముకుని గోరువెచ్చని నీట స్నానముచేయుట కర్తవ్యము. ఏదినమున కాదినము ఉతికినబట్టలనే ధరించవలెను. ప్రసవమున స్త్రీల పండ్లకు జబ్బుకలుగుటయు ముక్కలుముక్కలుగా నూడిపోవుటయు పుప్పిపన్ను అగుటయు తటస్థించును. కొందరికి పండ్లూడిపోవుటయు అనుభవములోనిదే. పండ్లజబ్బునకు కారణము గర్భవతుల జీర్ణకోశము సరియైన స్థితిలోనుండక అనేక పులుపుద్రవములు జీర్ణకోశములోనికి ప్రవహించుటయే. ఈ ద్రవము లే పండ్లపై పూసియుండును. పండ్లనుదినమునకనేక సారులు శుభ్రముగా తోముకొని కడిగినయెడల అవి పరిశుభ్రముగాను బలిష్ఠముగానుండి ఊడిపోనేరవు.

ఈ నియమముల ననుసరించినగర్భవతికి బలమును ఆరోగ్యమునుగల శిశువునుగాంచ తొందరపడు చుండును. కాని యొకసంగతి ఆమె మరచియున్నది. శిశువునకు పాలుకుడుపుటను గూర్చి యోచించినదా? లేతనోటితో శిశువు పాలు గుడువ వలసినపుడు చనుమొనలు మృదువుగా నుండవలదా? మార్దవముగా లేని చనుమొనల శిశువుకుడిచిన అవి పెట్టి తల్లికి నొప్పి కల్గించదా? కనుక జాగ్రత! ప్రసవమునకు పూర్వమే కొలది

రోజులు చలులకును మొదలగును వేసవైనగాని ఆముదముగాని రుద్దిన వాని పై చర్మము మెత్తబడగలదు.

ఇక పురిటింటిని సిద్ధపరచవలెనుగదా!

2. పురిటిల్లు

ఇంటిలో అనవసరముగ యేమరాయనున్న చిన్నగదినో అంతున్న చెత్తనుతీసి పురిటిగదిగా నుపయోగించుట మంచిది గాదు. శిశువునకుగల చుట్టుప్రక్కలు ఎంత పరిశుభ్రముగా నున్నను చాలదనియే చెప్పవచ్చును. పురిటిగది విశాలముగాను గాలి ధారాళముగా ప్రవహించుటకును వెలుతురు వచ్చుటకును తగిన సౌకర్యములు గలిగి తేమ లేకుండ నుండవలెను. గాలిలో ననేక సూక్ష్మజీవులుగలవు. ఇవికంటికగపడవుగాని వీనిసామర్థ్య మచ్చెరువు కలిగించును. ఇందు కొన్ని అపాయకరములగునవి కలవు. చెత్త, మురికి మొదలగువాని నాశ్రయించుకొని అందు నివాసమేర్పరచుకొని యుండును. వయసుగలిగి బలమైన శరీర ముగలవారు వీని అపాయమునుండి కొంతవరకు తప్పించుకొన గలరు గాని అప్పుడు పుట్టినశిశువు వీనిఘాతకు తాళ లేక పోవును. కనుక పురిటిగదిలో ఇసుమంతయైన చెత్త లేకుండచేసి గోడలకు సున్నము కొట్టించవలెను. ప్రసవము కొలదిసేపటికి కలుగు ననగా గదిని శుభ్రముగా తుడిచి కడిగి ఆరబెట్టి యుంచవలెను. పురిటిమంచము గుడ్డలు నిర్మలముగా నుండవలెను.

ప్రసవమునకు ముందుగ వేడినీళ్ళుగాని యితర ఆహారముగాని తల్లికి యివ్వవలెను. దార్ఢ్యములేకున్న సుఖప్రసవము గలుగదు.

మన దేశమున తెలివైన మంత్రసానులు దొరకుట కష్టము. గర్భిణీస్త్రీకి ఏమాత్రము వ్యాధియున్నట్లు అనుమానముగానున్నను వైద్యుని సలహాతీసికొనుట క్షేమదాయకము. మంత్రసాని దేహము బట్టలు బహుశుభ్రముగా నుండవలెను. ఆమెచే స్నానముచేయించి, శుభ్రమైనబట్టలు కట్టజేసినగాని ఆమెను పురిటిల్లు ప్రవేశింపనీయరాదు. పురిటిలో స్త్రీలకువచ్చు సన్నిపాతజ్వరమునకు సూక్ష్మజీవులే కారణము. సన్నిపాతజ్వరము కలిగిన స్త్రీకల పురిటింటినుండి వచ్చిన మంత్రసాని మూలమున ఈ జ్వరము ఇతరపురిటిళ్ళలో ప్రవేశించును. మంత్రసాని పరిశుభ్రముగానుండుటయత్యావశ్యకము. మంత్రసాని చేతుల కడుగుకొనుటకు సబ్బునీరు అగడిలోనే యుంచవలెను.

శిశువు ఉద్భవించుటతోడనే దానిని కప్పుటకు శుభ్రమయిన కంబళి జాగ్రతపెట్టవలెను. పాతకంబళియయినను నష్టములేదుగాని అదిశుభ్రముగా నుంచవలయును. శిశువునకుస్నానమాడించుటకు కావలసినవి సిద్ధపఱచి యుంచవలెను. శుచియైన పాడిగుడ్డలను శిశువునకై పదిలపరచవలెను.

తల్లి ప్రక్కనే శిశువెల్లప్పుడు పరుండి యుండుటమంచిది కాదు; అది అనారోగ్యమునకు హేతువగును. ఒకప్పుడు ప్రమాదవశమున నిద్రలో తల్లిదొర్లి శిశువుపైబడి శిశువునకపాయము కలిగించుట తటస్థించును. కనుక శిశువునకు ప్రత్యేక

ముగా మంచము నేర్పాటుచేయవలెను. శిశువు తన దగ్గరగా నుండినయెడల తల్లికి కోరికయున్న శిశువునకు వేరుగ పెట్టెతో పొట్టిపక్కలుగల మంచమునుగాని, తొట్టెనుగాని చేయించి యుంచుకొననగును.

పుట్టినతోడనే శిశువునకు చేయవలసిన యుపచారము

పుట్టినతోడనే శిశువును భూమిపై చిన్న గుట్టమీద పరుండబెట్టి యుంచుట మనలో జరుగుచున్నది. ఇట్టి స్థితిలో శిశువు దేహమునకు చలిగాలిసోకి అనేక వ్యాధులు గలిగించును. తల్లి గర్భమున వెచ్చగానున్న శిశువు ప్రపంచమందలి నూతన పరిస్థితులకు క్రమక్రమముగా అలవాటు పడవలెను. గనుక జన్మించుటతోడనే శిశువును శుభ్రమైన పొడికంబళిలో పొదిగి పెట్టవలెను. శిశువును ఇటులుంచినయెడల స్నానము చేయించుట కొంత యాలస్యమైనను ఇబ్బందిలేదు.

శిశువు పుట్టగనే సన్నని శుభ్రమయిన మెత్తని గుడ్డతో శిశువుకండ్లపై జాగ్రతగా తుడవవలెను. గర్భమునుండి వెలువడు మార్గములోనుండు ద్రవము శిశువులకండ్లలోపడును. ఈ ద్రవమందు సూక్ష్మజీవులతో గూడిన మాలిన్యమున్నచో శిశువులకండ్లకు జబ్బుకలుగును. క్రమముగ కండ్లుపోవుటగూడ సంభవించును. ఇట్టి స్వల్ప యుపచారలోపమువలన పసితనముననే అనేకులు గ్రుడ్డివారగుచున్నారు.

శిశువు దేహముపై మాలిన్యము సులభముగా పోవుటకుగాను వంటినిండ ఆముదమును రుద్ది పిమ్మట సబ్బుతోగాని మెత్తని సున్నిపిండితోగాని తోమి స్నానము చేయించవలెను. ఆముదము రుద్దనియెడల మాలిన్యము పోవుటకై శిశువు దేహమునకు నొప్పిపుట్టునట్లు తోమవలసివచ్చును. అట్లు తోమినను మురికిపూర్తిగా పోనేపోదు. చల్లని గాలివీచు తావున శిశువును స్నానము చేయించరాదని తల్లులు సదా జ్ఞప్తియందుంచుకొనవలయును. స్నానము చేయించుటలో మొదట కండ్లను ముఖమును కడిగి తుడువవలెను. పిమ్మట తలను తోమి తుడిచియుంచవలెను. తరువాత దేహమును స్నానము చేయించ వలెను. స్నానానంతరము దేహమున యేమాత్రము తేమయు లేకుండునట్లు చక్కగా బిడ్డను తుడువవలయును. స్నానమునకు పూర్వమెన్నడును బిడ్డల కాహారమీయరాదు. బిడ్డశరీరముకంటె కొంచెము వేడిగానుండు నీటస్నానము చేయించవలెను. ఊపిరి తిరుగకుండునట్లు నీటిని బిడ్డపై పోయరాదు.

బిడ్డకు తల్లిపాలను పీల్చుకొను వరకు ఏ ఆహారమును మందును ఈయరాదు. కొందరు శిశువులు తల్లిపాలను పుట్టిన కొన్ని గంటలకుగాని కుడువరు. అయినను ఇబ్బందిలేదు. పాలు త్రాగుటలేదని ఆవుపాలను, ఆముదమును త్రాగించకూడదు. తల్లిపాలె బిడ్డకు సరియైన ఆహారము, ఔషధము. తల్లిపాలలో సుఖవిరేచనము గావించు గుణముగలదు, మూడవరోజు వరకు సరిగా పాలు త్రాగకున్నను భయపడ నవసరములేదు; శిశువు

కొంత ఆకలి తీరినంతవఱకు నుంచిన పిమ్మట స్తనములు పుష్పాలు మెదడ కయిన ఆహారమును శిశువు తీర్చక శిశువు ఏడ్చుచుండుట తల్లి పాలవలననే బిడ్డ ఆహారమును పొందునట్లు చేయుట శిశువునకెంతయు శ్రేయము.

శిశువు నొప్పి కలుగకుండ హాయిగ సౌఖ్యముగా నిద్రింపనిమ్ము. దినమునకు 22 గంటలు శిశువు నిద్రపోవును. పగలు రెండుగంటల కొకసారియు, రాత్రివేళ మూడుగంటల కొకసారియు బిడ్డకు పాలుకుడపవలెను. ఏడ్చినప్పుడెల్లను పాలనీయక సరియైన వేళలనే యివ్వవలెను.

4 శిశుపోషణము

తమ బాధలను భావములను కోరికలను విశదపరుపలేని నోరెరుగని శిశువుల పోషించు భారము పూర్తిగ తల్లులదైయున్నది. తనంతట తాను ఉపచారము చేసికొనుటకు శిశువునకు బొత్తిగా శక్తిచాలదు. శిశువుల యభివృద్ధి తల్లుల సంరక్షణావిధానము ననుసరించి యుండును. కనుక శిశువులనెట్లు సంరక్షించి పోషింపవలెనో తల్లులు తెలిసికొనుట ముఖ్యావసరము.

శిశువుల ఎముకలు దార్ఢ్యములేక కొంత మెత్తగనుండును. క్రమముగా దినములు గడచినకొలది యవి దృఢపడును. మెత్తగానుండు శిశువుల ఎముకలు ఎట్లువంచిన నట్లు వంగి యుండగలవి కాన శిశువు దేహమును వంకర టింకరలగానుండు స్థితిలోనుంచిన, ఆవంకరలే పెద్దఅయినపుడు స్థిరముగా నిలిచి అంగవికారమును కలిగించును. శిశువును చిన్నగా పక్కపై

పెట్టరాదు యుంచరాదు. వచ్చినవారందరును శిశువును ముద్దుగా ఎత్తుకొనుచుందురు. శిశువు నెత్తుకొనుటలో ఆచారము. ఎత్తుకొనవలయు విధాన మెరుగని వారికి ఇయ్యరాదు. అట్లునారు శిశువునెత్తుకొనిన వెను ప్రూసలు యథాస్థానమును తొలగుటయు వంగిపోవుటయు సంభ వించి శిశువునకు గూని యేర్పడును, శిశువు నెత్తిపై మాడు అతి సున్నితముగా నుండును. ఇచ్చట ఎముక కప్పియుండకపోవుటచే ఇచ్చట ఏమాత్రము ఒత్తిడి కలుగకూడదు. 'మాడు' క్రిందనే మెదడు ఉండుటచేతను మెదడున కపాయముకలిగిన ప్రాణము పోవునని యు గుర్తించి, మాడునందున్న కేమాత్రము ఒత్తిడి లేకుండ చూచుచు తడుచు ఈస్థలమున నూనె పూయుచుండ వలెను.

శిశువుల యభిప్రాయములను కష్టసుఖములను వారియేడ్పు వలన తెలిసికొనవచ్చును; కాని ఇట్లుసరిగా తెలిసికొనుటకు తల్లులకు తెలివితేటలును అనుభవజ్ఞానమును ఉండవలెను. శిశువు ఏడ్చినప్పుడు దానికి ఆహారము కావలెననియు లేక రోగ ముకలిగినదనియు సాధారణముగా తలంచుచున్నారు. 'బాలా నాం రోదనంబలం;' సుఖముగా నున్న బిడ్డలు వారి అవయవ ముల పెంపుకే కొంచెము ఏడ్చుటవసరము. ఆకలిఅయినప్పుడు హీనస్వరముతో ఏడ్పు ప్రారంభించి కొంతసేపటికి పెద్దపెట్టున ఏడ్తురు. వేళ్ళను చప్పరించుకొనుటవలన కూడ శిశువునకు ఆకలి గొనినట్లు గ్రహించవచ్చును. అజీర్తిబాధవలన కూడ బిడ్డలు ఏడ్చుచుందురు. ఆహారమిచ్చి యెంతసేపయినదియు కనిపెట్టి

ఆకలి [illegible] నిర్ధారణ [illegible]నవలెను. నొప్పి, [illegible] గింగిరు [illegible]. పరుండియున్న [illegible] తాకిన [illegible] యేడ్చును. అందు నిట్టి [illegible] సరిగా [illegible] ఇదే రీతిగ చాలసేపు ఏడ్చినను, [illegible] హీనస్వరముతో నేడ్చినను, శిశువు అనారోగ్యముగా నున్నదని గ్రహించి వెంటనే వైద్యుని పిలిపించి చికిత్సచేయించవలెను.

శిశువు [illegible] ఆరోగ్య లక్షణముల వ్యాధి లక్షణములను గుర్తించు [illegible] కొండవలెను. ఆరోగ్యముగానున్న బిడ్డ [illegible], హాయిగా ఊపిరి విడచును. నెమ్మదిగా [illegible] ఆహారము పుచ్చుకొనును; వసువు [illegible] సాఫీగా [illegible] విసర్జనము చేయును; [illegible] బిడ్డ [illegible], [illegible] వెచ్చగను తడిగాను ఉండును.

బిడ్డకు [illegible] వాంతులు విరేచనములు, మలబద్ధకము [illegible] వెంటనే వైద్యుని సహాయము [illegible] విడచుట, నిద్రలో ఉలికిపడి కాలుసేతులు [illegible] కొనుట; బిడ్డదేహమున, ముఖ్యముగా తలపైన [illegible] దేహమంతటి కండరములు కదలుచుండుట ఇవి వ్యాధి లక్షణములు గాన, వీనిలో నేదైన బిడ్డయెడ కాన్పించిన అలక్ష్యము చేయకుండ చికిత్స చేయించవలయును.

అన్నప్రాశనము ఉదయమున బిడ్డకాహారమిడక పూర్వము గాని, సాయంకాలము పరుండబెట్టుటకు పూర్వముగాని స్నానము చేయించవలెను. స్నానము చేయించుటలో పైన నొకచో నుదహరించిన రీతిని గమనించవలయును. ఆహారమిడిన తోడనే బిడ్డకెప్పుడూ నీళ్ళుపోయరాదు. నీళ్ళు పోయునప్పుడెల్లను ముందుగ కళ్ళను కడిగి శుభ్రపరచవలెను. వ్రేలునకు శుభ్రమైన గుడ్డపీలిక చుట్టుకొని దానితో బిడ్డనోటిని శుభ్రము చేయుటయు, నిర్మలమైన గుడ్డనుపేని దానితో ముక్కులోను (ఇంకొకపీలికతో) చెవిలోను తిరిప్పుట జరుగవలెను. ఒక్కొక్క ముక్కురంధ్రమునకును, చెవికిని, కంటికిని వేర్వేరు గుడ్డపీలికలు నుపయోగించి పిమ్మట ఆపీలికల పారవేయవలెనుగాని తిరిగి ఉపయోగించరాదు. బిడ్డ తలపై పచ్చనిపొట్టు (చుండు) ఉన్నటులనుమానమున్న రాత్రి తలకు బాగుగా నూనెపోసి స్నానమయినపిమ్మట పొట్టు ఊడిపోవునట్లు కుంచెతో మెల్లగా రాయవలెను. చుండు అంతయు పోవువరకు ప్రతిదినము ఇట్లేచేయుట మంచిది.

తల్లిపాలే బిడ్డకు దైవమేర్పరచిన యాహారము. బిడ్డకు ఆరోగ్యముగా పెరుగుటకు వలయు పదార్థము లన్నియు సరియైనపాళ్ళుగా తల్లిపాలలో నున్నవి. మనదేశమందు సామాన్యజనులలో దాయీలచే పాలనిప్పించు దురాచారము లేకుంట కొంతయదృష్టమే. ఆవుపాలు కొంతసేపటికి పులిసిపోవును. తల్లిపాలు చెడిపోకుండును. తల్లిపాలుచే పెరిగినబిడ్డ బలముగలిగి ఆరోగ్యముగా నుండును. బిడ్డయేడ్చినప్పుడెల్ల పాలియ్యక పగలు రెండేసి గంటలకును రాత్రి మూడేసి గంటలకు ఇవ్వవలెను.

రాత్రిపూట పాలిచ్చుటలో వ్యవధి యెక్కువయినను ప్రమాదము లేదు. వేళపట్టున పాలీయకుండ ఇష్టము వచ్చినప్పుడెల్లనిచ్చుచుండిన బిడ్డ జీర్ణశక్తి చెడిపోవును. పగలు బిడ్డ నిద్రించుచున్నను వేళకు లేపి పాలియ్యవలెను. ఒక స్తనములోని పాలు పూర్తిగ అయ్యేవరకు ఆ స్తనమునే కుడువవలెను. పాలు కొంచెముగానున్న యెడల మార్చిమార్చియివ్వవచ్చును. తల్లి ఆరోగ్యముగా నున్నగాని ఆమె పాలు ఆరోగ్యకరముగా నుండవు కనుక తల్లి తన ఆరోగ్యమును తన క్షేమముకొఱకేగాక పిల్ల క్షేమముకొరకుకూడ కాపాడుకొనవలెను. తల్లి రోగములు పాలమూలమున శిశువునకు వ్యాపించును. గనుక తల్లివ్యాధిగ్రస్తురాలిగా నున్నపుడు ఆమె పాలను బిడ్డ త్రాగుట హానికరము. ఒక సంవత్సరము గడచిన శిశువునకు స్తన్యపానమీయరాదు; అప్పటికి బలమైన ఆహారము శిశువునకవసరము. బలమునిచ్చునవియు, సులభముగా జీర్ణమగునవియును అగు ఆహారపదార్థముల నీ వయసున శిశువున కియ్యవలెను. ఎప్పుడైననియు మితకాలముననే ఆహార మియ్యవలెను. ఆహారములమధ్య వ్యవధి నెక్కువ చేయవచ్చును.

అప్పుడు పితికిన ఆవుపాలలో దుమ్ము ఈగలు యేమియు పడకుండ చూచి బాగుగా కాచి త్వరగా చల్లారబెట్టి బిడ్డలకు స్తన్యపానము మానినతరువాత నీయవచ్చును.

సరియైన ఆహారమును సరియైన వేళల నీయకపోవుటచే బిడ్డలకు విరేచనములు, వాంతులు, బాలరోగము మొదలయిన

వ్యాధులు పుట్టుచున్నవి. ఎండకాలములోను జ్వరము తగిలి నప్పుడును, బిడ్డకు దాహముగనుగాన శుభ్రమైన పాత్రిలో బాగుగకాచి చల్లారబెట్టిన నీటిని ఆహారమునకును ఆహారము నకును మధ్య నిచ్చుచుండవలెను.

శిశువు శరీరమును వెచ్చనిబట్టతో కప్పవలెను. రక్తము లోనిఉష్ణమును కాపాడుటకిది యవసరము. శిశువునకు సౌఖ్య ముగా నుండుటకును, శరీరాభివృద్ధికి వలయు అవయవ సంచలన మునకాటంకము లేకుండునట్లును, మెత్తని తేలికయైన బట్టలనే శిశువును కప్పుటకుపయోగించవలెను.

శిశువులు సుఖముగా నిరాటంకముగా నిద్రించుటకేర్పా టుచేయవలెను. శిశువునకు ప్రత్యేకము చిన్ని మంచముండుట మంచిది. మెత్తని గుడ్డలతో దానిపై పరుపు నమర్చవచ్చును. ఈగలు, దోమలు బాధింపకుండ మంచమునకు సన్నని గుడ్డ తెర వేయవలెను. ఊయలలోనుంచి ఊపుచు శిశువును నిదుర బుచ్చుట మంచి యలవాటు కాదు. ఊపుటకు అలవాటుపడిన శిశువు ఊపకుండిన నిదురపోనేరదు; నిదురలేకున్న అనారోగ్య ముకలుగునని చెప్పనవసరములేదు.

శిశువు నెల్ల వేళలపరిశుభ్రమైనతావునయుంచుటచాలా ముఖ్యము. ధారాళముగావీచుశుచియైనగాలిశిశువునకత్యవసరం. తేమస్థలము చలిగాలి ఇవి సాధారణముగా మనశిశువులకుకలు గురొంపకు కారణములు. రొంప కలిగినపుడు ఆముదమును త్రాగించుట ముఖ్యము. విరేచనముల్లచే బాధపడు శిశువులకు ఆముదము మేలుచేయగలదు.

మన దేశమున ప్రసవము స్త్రీలకొక గొప్పగండసమయముగా పరిగణింప బడుచున్నది. ప్రసవావేదనము దుర్భరమగుటయు, బహుకష్టముమీద ప్రసవించుటయు, పిమ్మట తల్లియు శిశువు అనేకవ్యాధులపాలయి తరుచుగా మృతినొందుటయు తటస్థించు చున్నది. ఇతర దేశములతో పోల్చిచూడ మనదేశమందు శిశుమరణము మిక్కుటముగా ప్రబలియుండుట స్పష్టమగును. ఇట్టి విచారకరమగు దేశస్థితికి హేతువుల నరసిన నవి రెండుగా కాన్పించును.

గర్భిణీ స్త్రీలు గమనింపవలసిన ఆరోగ్యవిధానమును, ప్రసవానంతరము శిశువును కాపాడు విధులను, పిమ్మట శిశు పోషణోచిత మార్గములను, మన దేశీయులు గ్రహింపలేదు. ప్రజాభివృద్ధికిని అందుపై నాధారపడియున్న దేశక్షేమమునకును మూలమగు నిట్టిప్రాముఖ్య విషయమున నజ్ఞానులుగానుండుట కడు దుఃఖకరము. శాస్త్రపరిజ్ఞానము లేకయే మంత్రసానులుగా వ్యవహరించుచున్న మూఢులిట్టి స్థితిని మరింత పాడుబరచుచున్నారు. దొరతనమువారు మనల నీ దుస్థితినుండి తప్పించుటకై ప్రసవాలయముల స్థాపించినారు. మంత్రసానితనమునకు అత్యావశ్యకమగు శాస్త్రజ్ఞానమును అనుభవసహితముగా నొసంగు తర్ఫీదునిచ్చు సౌకర్యముల నేర్పరచియున్నారు. ఇట్టి మహోపకారబుద్ధితో నెంతయో ద్రవ్యము దొరతనమువారు వెచ్చించుచున్నప్పటికి మూలలనున్న పల్లెటూళ్ళ ప్రజలు వీని

లాభము లింకను పొందలేకున్నారు. అయినను సాధారణముగా ప్రసవపు సందర్భమున గలుగుచున్న ఇక్కట్లపాల్పడకుండ వేయి సూత్రసూత్రముల జనసామాన్యమందు ప్రచారము చేయుట యుక్తమని యాలోచించి యిట్టి సమావేశములను ఉత్సవములను ఏర్పాటు చేయుటకు దొరతనము వారు మిగుల శ్రద్ధవహించి యున్నారు.

మనదేశమందు స్త్రీలలో విద్యావ్యాప్తి తక్కువగా నుంటచే శిశుసంరక్షణా విధానమున వారు అజ్ఞానమున బడి యుండి దేహశ్రమ ననుభవించి ప్రాణాపాయమునకును లోనగుచున్నారు. అదియును గాక స్త్రీలకిట్టి విషయములందైనను మనలో స్వాతంత్ర్యమీయకుండుట కడుశోచనీయము. పరిశుభ్రమైన గాలి పీల్చుకొనుట విహారము సల్పుటకైన వారు నోచుకొనలేదు. తల్లుల ఆరోగ్యసౌఖ్యములే శిశువుల ఆరోగ్య సౌఖ్యములకు మూలకారణములను నదికూడ గ్రహింపకున్న వారు స్త్రీలలో ననేకులున్నారు. పసిపాపల నరయునట్లు స్త్రీలుగమనించవలయు సూత్రముల బోధించి వారి యజ్ఞానమును బాపిప్రసవమునకును శిశుసంరక్షణమునకును తగు దృఢమ సౌకర్యముల నేర్పరచుట ప్రతిమానవుని విధియైయున్నది

ఈవిషయమున గొంత జ్ఞానం గల్గిన స్త్రీ పురుషులు కూడ అజాగ్రతచే నిర్లక్ష్యముచే వారికి తెలిసిన విధానముల నవలంభింపక తెలియని వారితో సరిసమానులగు చున్నారు.

ద్రవ్యము కొరకు భూసంపాదన కొరకు పగదీర్చుకొనుటకు అధి కారస్వీకారమునకు ఎన్నిపాట్లనో పడుటకు వెనుదీయరు గాని కుటుంబవృద్ధికిని దేశక్షేమమునకును ఆధారమైన శిశురక్షణకై స్వల్పద్రవ్యమైన ఖర్చుపెట్టుటకు చేతులురావు. 'చంటిబిడ్డయె యింటిదైవము' కనుక; శిశువునెడ నిర్లక్ష్యముజూపి తగు శ్రద్ధ తీసికొనకుండుట మహాపాతకమని వేఱుగ చెప్పవలెనా: ప్రసవ శిశురక్షణ విషయమును తెలిసిన విధానమును ఆచరణలోనికి దెచ్చినచో వారిబిడ్డలు బాగుండుటయేగాక తెలియని జనులకు వస్తుపాఠమును బోధించి వారి నుద్ధరించిన వారగుదురు. ఇంతియే గాక అవకాశము గలిగినపుడెల్ల మనకు తెలిసిన యంశములను ప్రచారము చేయుట ధర్మము. ఇట్లు చేసిన కొలది కాలములో జనసామాన్యమున కీవిషయముల చక్కని ప్రబోధముకల్గి శిశువులయెడల వారు జాగ్రతవహించి శిశుమరణమును వారింప సమర్థులగుదురు.

సమాప్తము.

స్త్రీలకు స్తన్యము (చనుపాలు) తయారయ్యే విధానం!

"దేవుడు సర్వత్రా ఉన్నాడంటారుగదా, గుళ్ళోకి వెళ్ళటం ఎందుకు?" అన్నాడట ఒక పెద్ద మనిషి శ్రీరామ కృష్ణ పరమహంసను. "అక్కడ సులభంగా లభ్యమయ్యేచోటు గనుక! పాలు రక్తంగా- రూపం శరీరమంతా ప్రవహిస్తున్నా, పాలకోసం రొమ్ము దగ్గరకే చేరతావేం!" అన్నారు. పాలు, రక్తంనుంచి ఎలా యేర్పడతాయో చూద్దాం.

1 స్తన్యమునకు గుండెకాయనుంచి రక్తం తెచ్చే రక్తనాళిక.

2 పొట్టపైన పాలజీర.

3 పాలు ఉత్పత్తి చేసే గ్రంధులు, తిత్తులు

4 పాలు పోగయ్యేచోటు.

5 చన్ను.

6 చన్ను చిగుర్ని మూసి, తెరచే కండరాలు.

7 పాలొచ్చే రంధ్రం.

8 చర్మం.

పాలు, బిడ్డల పోషణకై సృష్టికర్త యేర్పరచిన అపూర్వమైన సంపూర్ణ ఆహారం. స్తన్యము పెరగటానికి, పాలు ఉత్పత్తి అవటానికి, చూలి, ఆచూలితో వచ్చే అనేక మార్పులు కారణం.

స్తన్యము— స్తనమంటే రక్తం తెచ్చిన సారాలనుంచి పాలు తయారుచేసే యంత్రం. ఇది రెండు అరలుగా ఉంటుంది. ఏ అరలో తయారైన పాలు దాని చంటి ద్వారా బయటికి రావాలి. స్తనం నిండా పాలనుత్పత్తిచేసే గ్రంథులు (alveoli) అనే చిన్న గ్రంధులూ ఉంటాయి. వీటికణాలు శిథిలమైపాలు తయారవుతున్నాయి అనుకునేవారు ఒకప్పుడు. కుడుచుతున్నప్పుడే ఈపని జరుగుతుందనికూడా అనుకున్నారు. ఇటీవల ఈ ఊహాలు తప్పని ఋజువైంది. పాలు ఉత్పత్తియై స్తనములో ఉంటాయి, పిల్చగానే వచ్చేస్తాయి.

రక్తం యీపాలు ఉత్పత్తిచేసే గ్రంథులకు అందటం ఒకపని, ఆరక్తంలోని పదార్థాన్ని యిది 'పాలలో ఉండే పదార్థాలు'గా మార్చటం ఒకపని. గుండెలోయు రక్తం, స్తనంకు వచ్చే పెద్ద రక్తనాళం ద్వారాను, చిన్న కోటానకోట్ల పాయల ద్వారాను స్తనములో ప్రతిగ్రంధికి వెళుతుంది. స్తనంనుంచి తిరిగి వెళ్లిపోయే రక్తం మూడుమార్గాలద్వారా వెళుతుంది. ఒకటి, స్తనంకు ప్రక్కనే ఎత్తుగా జీరలాగ కనబడే నాళం అందరూ చూచే ఉంటారు; ఇది ఎంతబాగా ఉంటే అంతపాలు యెక్కువ అని అంటూనే ఉంటారు. మిగిలిన రెండూ లోపల నుంచి వెళతాయి, బయటికి కనిపించవు.

రక్తాన్ని రెండు ముఖ్యభాగాలుగా చూడొచ్చు. 'ప్లాస్మ' అనే ద్రవం, అదిద్రవంలో తేలివెళ్ళే 'కణాలు' (ఎర్రవి తెల్లవి). రక్తంలో నూటికి 60 పాళ్లు ప్లాస్మాయే. పాలు [illegible]

నుంచే ఉత్పత్తిపోతాయి. పాలు ఉత్పత్తి కావాలంటే 400 రెట్లు రక్తం, స్తనంగుండా ప్రసారం జరిగితేగాని కావని కను క్కున్నారు శాస్త్రజ్ఞులు.

పాలలోని పదార్థాలు—పాలలో, పాలచక్కెర, మాంసకృత్తు పదార్థాలు ప్రత్యేకమైనవి; ఇవి యితర ప్రకృతి వస్తువులలో లభించే టటువంటివి గావు. రక్తంలోకూడా యివి యీ రూపంలో ఉండవు. అంటే ఈవింత పదార్థాలు పాలగ్రంథుల్లో, రక్తం తెచ్చిన పదార్థాలనుండి, యేర్పడవలసినవే. పాలు ఉత్పత్తిచేసే కణాలయొక్క పొరల్లో జరుగుతుంది యీ పని.

(i) పాలచక్కెర (lactose) — పాలలోనున్న సూక్రోను (sucrose) పంచదారనుంచి రేర్పడాలి.

(ii) స్తనంలో మాంసకృత్తు పదార్థాలు—

ఇవి ముఖ్యంగా మూడు. ప్రోటీన్సు, కేసీను, లాక్టాల్బుమెన్. లాక్టోగ్లొబ్యులిన్ అనేదికూడ కంకోటి ఉంటుంది. వీటిలోకి మొదటిదే యెక్కువ. రక్తంలోనున్న మాంసకృత్తు పదార్థాల్ని పగలగొట్టి వాటిల్లో (అమైనో ఆసిడ్సుఅనే) భాగాల్ని మళ్లీ కలిపి, పాలగ్రంధులు, పై రెండు— మూడు పదార్థాలు తయారుచేస్తాయి. నాల్గోది రక్తంలోనుంచి అలాగే ప్రసవమైన 1, 2 రోజులవస్తుంది. పాలలో ఈనాల్గోది యెక్కువగా ఉంటుంది, నూటికి (10-15 పాళ్లు) వారంరోజులకు యిది నూరు పాళ్లలో 1/10 వంతుకు వచ్చేస్తుంది. బహుశా ఇదే పైరెండు, మూడు ద్రవ్యాలు యేర్పడ్డానికి పనికిరావచ్చు.

(iii) ఖనిజాలు— ఇవి రక్తంలో నుంచి వచ్చినవే గాని, గ్రంథులు కొన్నిటిని ఆపి, కొన్నిటినే పాలలోకి రానిస్తాయి.

(iv) విటమిన్లు—యివి తిండినిబట్టి రక్తంలోకి, రక్తాన్నుంచి పాలలోకి వస్తాయి. ముఖ్యంగా 'ఎ', 'డి' విటమిన్లు యెక్కువ.

స్తన్యంయొక్క రసాయనిక సంఘటన చూస్తే—

(నూటికిపాళ్లు	నీరు.	మాంసకృత్తు పదార్థాలు.	క్రొవ్వు పదార్థములు	చక్కెర పదార్థాలు
తల్లిపాలు...	88	1	4	7
ఆవుపాలు...	87½	3⅓	3½	4½
గేదెపాలు...	81	4⅓	8½	5
మేకపాలు...	85	3⅔	5½	4½
వెన్నతీసినపాలు	92	2½	1/10	4½

1/10, 7/10, 8/10, 8/10, 7/10 ఖనిజాలు.

ఎ. బి. డి. లు విటమిన్లు ఉంటాయి.

శ్రీమద్ధన్వంతరయేనమః.

కాయకల్ప చికిత్స అను రసాయన చికిత్స

కాయకల్ప చికిత్స.

ఆయుర్వేదమునందు చెప్పబడిన ఈకాయకల్పచికిత్స చాల అద్భుతమైనది. ఇది అనుభవపూర్వకముగ చేయబడిన వివరములు ఈక్రింద తెలుపుచున్నాము.

1 వ కేసు — 1 వ భాగము

వ్యాధి వివరములు.

రోగి తహసీల్దారు పనినుండి తన ఏబదియైదవయేట పింఛను తీసుకొనెను. 937 ఏప్రియల్ నెలలో చలిజ్వరము ప్రారంభమయ్యెను. కొలది దినములలో నేత్రదోషప్రకోపము గలిగి ఆరోగ్యము చాలా పాడయ్యెను. మిక్కిలి నీరసముకలుగ సాగెను. ఏడుపౌనుల తూకము ఒక్కసారిగ తగ్గిపోయెను. బొత్తిగ ఆకలిలేకుండెను.

అనేకవైద్యులు డాక్టర్లు వైద్యముచేసిరి. కాని ఏమియు గుణము కలుగలేదు. నీరస మేమాత్రము తగ్గలేదు. తూకము హెచ్చలేదు. ప్రతిదినమునకు, ఆయాసము కల్గసాగెను.

ఇంతలో సెప్టెంబరు నెలవచ్చెను. మలేరియాజ్వరము వ్యాపించసాగెను. అసలేరోగి దుర్బలుడు పైగా మలేరియా తగులుకొనెను. తీవ్రముగా జ్వరమురాసాగెను. వారం పదిరోజు

లలో జ్వరతీవ్రత తగ్గినను [illegible] మిగిలెను. ఇంకో 7 పౌన్లు తూకం తగ్గినాను. [illegible] మాత్రం మిగిలియుండెను. [illegible] పోయెను.

తూకం బాగా తగ్గిపోయి 1 [illegible] అయ్యెను. అప్పుడు చిన్న పట్టణమునందు వుంటిని. అక్కడున్న [illegible] ఎన్నో వైద్యములు చేయించినను కొంచెము [illegible] లేదు. అంతట వెంకటాచలపురము వచ్చి వేసితి.

ఇక్కడ శ్రీ [illegible] వరిస్థితులచే నా ఆరోగ్యము [illegible] కొలది గామార్పు గలిగెను. 1, 2, పౌనుల తూకము హెచ్చితిని. కొలది దూరము తిరుగాడసాగితిని. అంతలో [illegible] అగు రంగాచార్యులుగారు నన్ను చూచుటకు [illegible]. [illegible] వ్యారునందలి ఆయుర్వేదాచార్య శ్రీ [illegible] దొడ్డయాచార్యులుగారిచే చికిత్స చేయించుకొనుటకు [illegible].

7, 8, సంవత్సరములనుండి శ్రీ ఆచార్యుల వారితో నాకు మిక్కిలి పరిచయముండెను. ఆయన [illegible] అయినను అనేక వైద్యములు చేయించుకొని [illegible] వారి యుండుటచే ఇంతవరకును వారి సంగతి నాకు [illegible]. మిత్రులు తెలుపగనే వెంటనే వారి శరణు జొచ్చితిని. శ్రీ ఆచార్యులవారు అత్యంత ప్రతిభాశాలురు అగు వైద్యులు. వారిబుద్ధి [illegible]. సాటిలేని అనుభవము గలవారు. శ్రీ ధన్వంతరి [illegible] అవతారము. వారిని దర్శించినంతనే మిక్కిలి ఆదరముతో పరీక్షించి

ఔషధమునొసగిరి. 3, 4, రోజులు ఔషధము సేవించిన తరువాత నాకు క్షీరప్రయోగ చికిత్స చేసెదమనియు ఇందుచేపూర్తి ఆరోగ్యముచేకూరి యువకునివలె నైపోదువనియు సెలవిచ్చిరి. అంతట తత్ చికిత్సకు ప్రారంభించితిని.

8-12-1937 వ తేదీన ఒకగదిలోనన్ను ప్రవేశింపజేసి "త్రాగగల్గినన్నిపాలు త్రాగుచుండుమనియు పాలుకాచి, ఒక పొంగురాగానే దింపుకొని గోరువెచ్చగనైన తరువాత చక్కెర గాని, తేనెగాని కలుపకుండగనే గట్టిపాలు త్రాగుచుండవలసినది అని ఏర్పాటుచేసిరి.

నన్ను ఉంచినగదియొక్క కిటికీలు, తలుపులు, మూయించివేసిరి. గాలితగులరాదని జెప్పిరి. నన్ను ప్రవేశపెట్టిన గదినే అనుకొనియున్న ప్రక్కగదియందే మలమూత్రముల విసర్జించుటకు ఏర్పాట్లుచేసిరి. కపిలగోక్షీరముతప్ప ఇంకేమియు జలమునుసహితము ముట్టరాదని నిషేధించిరి.

ఈస్థితిలో నివసించుచుండగా నేను మొత్తము 40 దినముల వరకు ఆగదియందే వుంటిని. మొదటిదినము ఉదయముఔషధము సేవించి కొంచెముసేపటితరువాత 3 గిద్దలుపాలు త్రాగితిని. పిదప 3, 4, గంటలు తరువాతకొంచెము కొంచెము పాలు త్రాగుచుంటిని. ఆదినమున మొత్తము 2 1/2 శేర్లపాలు త్రాగితిని. ఉదయమున సాయంకాలము రాత్రిపరుండబోవునపుడు, కాశీసిందూరము, అభ్రకసిందూరముకలిపిన చ్యవనప్రాసావలేహ్యము అరతులముచొప్పున రోజుఒక్కంటికి 3 సార్లుసేవిం

చుచుంటిని. రెండవరోజునుండి క్రమముగా హెచ్చించుచు పదకొండవరోజు వచ్చునప్పటికి రోజు ఒక్కంటికి నేను మూరు పది శేర్ల పాలు త్రాగసాగితిని. అయినప్పటికికూడా ఇంకను పాలు ఎక్కువగా త్రాగవలెను. అని శ్రీ ఆచార్యులవారు కోపపడు చుండిరి. ఔషధము వాసినస్వల్పమే. వ్రేపాననైనా పెద్దగ్లాసెడు పాలు త్రాగినతరువాత వాపుగంటు, లేక అరగంట బదాలు కుండగనే ఇంకొక పెద్దగ్లాసుపాలు త్రాగవలెనని కోరిక కలిగించుచుండెడిది.

శ్రీఆచార్యులవారు చెప్పినదేమన ఉదయమున పాలు త్రాగుటకు ఏమాత్రము ఇచ్ఛ లేకుండునో ఆరోజున రెండు రెండున్నర శేర్ల పాలు ఒక్కసారిగా త్రాగింపుమని నాచే చేయించినచో మరల పాలమీద రుచి కలుగును. ఈ ఔషధము నందు గొప్ప లక్షణము ఆ గుణము స్పష్టపడెను. పాలు త్రాగ కున్నచో గొంతు ఆర్చుకపోనాగడిన. ఇందువలనే పాలు త్రాగనిదే వుండలేకపోయెడి వాడను. శీతలోదకము త్రాగుటకుగాని చివరకు ముట్టుకొనుటకుగాని నిషేధించిరి. ఔషధమును నాగదిలో పెట్టినప్పుడే శౌచాదికర్మలకుకూడా వేడినీరు నాగదియందు పెట్టుచుండిరి.

శ్రీ ఆచార్యులవారు బ్రహ్మాండమైన క్షీరప్రయోగము కొందరకు చేయించుతురని వినియుంటిమి. ఔషధముయొక్క బలముపై లోకాతీతమైన పరిమాణమునందు పాలు త్రాగింతురు. ఒకరోగికి రోజు ఒక్కంటికి 28 శేర్లపాలు త్రాగించి వ్యాధినివృత్తి చేసినట్లు నాతో చెప్పిరి. నామిత్రులు ఒకరి

కుమారునకు ఈ ధ్యానే వి వైద్యము చే [illegible] సంవత్సరమున రోజుఒక్కంటికి 4, 16, శేర్ల [illegible] గ చ 40 దినములలో సంపూర్ణ ఆరోగ్యవంతుని చేసిరి ఒకసారి [illegible] రోజుఒక్కంటికి 20 శేర్లపాలు ఈమధ్యనే [illegible] చేసిరి. ఎముకలగూడుగానుండెడి ఆయన 40 దినములలో 20 పౌనులు తూకము హెచ్చెను.

కాని నేనురోజు ఒక్కంటికి పదిశేర్లనుమించి, పాలను త్రాగజాలకుంటిని. ఇదియుకృత్ పాడగుటచే యిట్లు [illegible]న్నదని శ్రీ ఆచార్యులవారు తెలుసుకొని పాలుయింకను ఎక్కువగా త్రాగుమని నిర్బంధపెట్టమానిరి. ఆరోజులలో నాకు రోజును 10, 12 విరేచనములగుచుండెడివి. అయినను 10, 12, దినములు పాలుత్రాగిన తరువాతినుండి రోజు 1కి ½ 1పౌను చొప్పున నాతూకము హెచ్చసాగెను. ఇట్లుఒకవిధముగా [illegible] 40 దినములుపూర్తియై 27—1—38 తేదిన శ్రీ ఆచార్యులవారు నాకు పథ్యమిచ్చునాటికి నాబరువు 15 పౌన్లు అభివృద్ధియయ్యెను. శరీరమునకు బాగుగా కండపట్టెను. జీవకళ హెచ్చెను. రక్తము పట్టెను. పథ్యమిచ్చిన మొదటిరోజున 2 తులముల పాతబియ్యపుఅన్నము, కందికట్టు, అల్లపుపచ్చడి యివ్వబడెను. క్రమక్రమముగా నాఆహారము మెల్లమెల్లగా హెచ్చించి 10 రోజులగునాటికి యీ యాహారమే తృప్తియగువరకు కడుపునిండునట్లుగ తిననిచ్చిరి. 11 వ దినమున ఉదయము వేపనీటితో

స్నానముచేసి సాయంకాలమున కాలినడకను శ్రీ యాచార్యుల వారి యాస్పత్రి కేగితిని.

విశాఖపట్నములో నున్నప్పుడు నాకు జ్వరముతగ్గి పోయినతరువాత లోగడ అక్కడి వైద్యుడు విడవకుండ 36 రోజులు మందుతో బాటు మజ్జిగత్రాగించి యుండెను. బహిరంగముగ గాలియందు తిరుగమనెను. రాత్రిళ్ళు ఆరబయిట పడుకొనమనెను. మజ్జిగతో బాటు ఆయాఋతువులందలి కమలాఫలములుమున్నగు రుచిగలఫలములను తినిపించెను. అయినను ఏమియు నీరసముతగ్గలేదు. అంతట డాక్టరు వైద్యము ప్రారంభించితిని. నారాయణ మేకగుండెయొక్క శేరువ, హేలీవట్ లివర్ ఆయిల్ యింకను యితర బలవర్ధకమగు టానిక్కులు సేవింపజేసిరి. ఏమాత్రమున్ను బలము పట్టలేదు.

లోగడ స్వర్ణపర్పటివంటి ఔషధరాజము వైద్యులు నాచేసేవింప జేసినను ఆకలిని శోషరోగమును పుట్టింపజాలక పోయిరి 36 దినములువిడవకుండ సేవించినను తక్ర (మజ్జిగ) ముచే తయారుచేయబడిన శోత్రారిష్టము మున్నగునవి రక్తవంత మైనను జీర్ణశక్తిని కల్గించలేకపోయినవి. డాక్టర్లయొక్క ఔషధములు, టానిక్కులు నీరసము నేమాత్రము తగ్గింపలేక పోయినవి. ఆరోగ్యముగానున్న స్థితిలో కూడ అర్థశేరుపాల కంటెఎక్కువ జీర్ణముకాని నేను శ్రీఆచార్యులవారి ఔషధ ప్రభావముచే రోజు 1కి 10, 12, విరేచనములగుచున్న పరిస్థి

తిలో కూడ రోజు 1కి 10 శేర్ల పాలు ఎట్లుజీర్ణింపజేసుకొంటినో నాకే చాల ఆశ్చర్యమగును.

దీనిచే శ్రీఆచార్యులవారి విలక్షణమగుబుద్ధి ఆయుర్వేద జ్ఞానము, అనుభవము తెలియగలవు. ఇదియొక గూఢమగు రహస్యము. ఇంతకుముందు బాగాగాలితగులు ఆరోగ్యస్థలమున నివసించుచు రసవత్తరములగు ఫలములను సేవించుచుయేమాత్రము ఆరోగ్యలాభము పొందజాలనని నేను మూయబడినగది యందు గాలివెలుతురు సహితము కానరాని పరిస్థితిలో 40 దినములు ఉంచబడి చక్కని ఆరోగ్యమును పొందుటయేగాక 15 పౌన్లుతూకముకూడ హెచ్చితినన్న అద్భుతముగాకమరేమి! నవీనడాక్టర్లు ప్రాచీనవైద్యులు, విద్యాధికులమని గర్వించుచు ప్రతివారును యీ అద్భుతమగు విషయముపై పరిశోధనలను సల్పినచో లోకమునకెంతయో మేలుచేకూరగలదు.

ముఖ్యముగ ఆయుర్వేదము గొప్పదని ఒప్పుకొన్నను పాశ్చాత్యవిధానములపై దీనియందు మార్పులు జరుపబడవలెనని తలచు డాక్టర్లును, వైద్యులును యిట్టిపరిశీలనములను చేయవలసియుందురు. లోకమునందు ఆరోగ్యమే ప్రధానమైనది. 100 టికి 60 వ్యాధులు ఆరోగ్యసూత్రముల నుల్లంఘించుటచేతనే లేక ఉపేక్షించుటచేతనే కలుగుచున్నవి. పాశ్చాత్యవ్యామోహమున ప్రవహించిపోవుచుండుట వలన ప్రయోజనము లేదు, మనవైద్యశాస్త్రమును బాగుగమథనముచేయవలెను. ఇది

అనగా "ఆయుర్వేదగుళుకందలి క్షీరవృక్షయోగవు చమత్కార చికిత్స" అనుటకేమియు సందేహములేదు.

ఈవిధముగా భోజనము మొదలుపెట్టినతరువాత, క్రమ క్రమముగా బలముకలుగసాగెను. బలకర ఔషధములు కూడ తీసుకొనుచున్నప్పటికిని ఎండాకాలమున కొంచెము తూకము తగ్గసాగితిని. అందుచే ఆరోగ్యమునకై నీలగిరివెళ్ళితిని. నీరసము కూడనుండుటచే త్రోవలో ఆరబయట రాత్రినిద్రపోవుటచే చలిగాలి తగిలి జలుబుచేసెను. నీలగిరిచేరగనే తీవ్రముగా జ్వర ముతగిలెను. శ్రీ ఆచార్యులవారికి ఈవిషయము అంతయు ఉత్తరముద్వారా తెలుపుకొంటిని. రోగి చూడనిదే ఔషధము ఇవ్వజాలనని సమాధానమునచ్చెను. మే నెలవుఎండలో నీల గిరినుండి కొవ్వూరుప్రయాణముచేయుట నావంటి రోగికి అసా ధ్యము. అందుచే అక్కడనే డాక్టరును కుదురుచుకుంటిని. కొన్నాళ్ళకు జ్వరము తగ్గెను కాని నీరసముతగ్గలేదు. నీలగిరి వెళ్ళుటకుముందు పండిత మదన్‌మోహన్ మాలవ్యాగారు చేయించుకొనిన కాయకల్ప చికిత్సవిషయమై అనేక రకరకము లగు సత్యాసత్యావార్తలను పత్రికలయందు చదివితిని. శ్రీఆచా ర్యులవారికి వ్రాసి కనుగొనగా నాకుకూడ కాయకల్ప చికిత్సను చేయుంచుకొనుటకు అర్హతగలదనియు కాని మరల శీతాకాల మందు గాని ఇదినడుపుటకు వీలులేదు అనియు తెలిపిరి. అందుచే అప్పటివరకును వూరకుంటిని.

నీలగిరియొక్క శీతోష్ణపరిస్థితులచే నీరసముమాత్రము తగ్గసాగెను. తూకము మాత్రముఏమియు హెచ్చలేదు. దేహ మున వుత్సాహముకూడ లేకుండెను. ఇంతలో సిందోము దేళీ

యుండగు డాక్టరుచే మందుఇప్పించుకొనగా కొంతలాభకారి అయ్యెను. గాని బలము మాత్రముపట్టలేదు. ఆయాసము గుండెదుడుకు తగ్గలేదు. వ్యాధితిరగబెట్టునేమోయను భయము గూడగలుగసాగెను.

దీపావళి రోజులలో కొవ్వూరువెళ్లి శ్రీఆచార్యులవారిని దర్శించితిని వారితో కాయకల్పచికిత్స విషయము మాట్లాడి తిని. అంతటవారు శరీరపటుత్వమునకును వ్యాధినివారణము నకును కాయకల్పచికిత్స తప్పకచేయించుకొనదగినదని సెలవు ఇచ్చిరి. కాయకల్పచికిత్సనే శాస్త్రమునందు రసాయనచికిత్స యందురు.

— 2 వ భాగము —

కాయకల్పచికిత్స.

కార్తీకమాసమునందు కాయకల్పచికిత్స చేయించు కొనుటకు నిర్ణయింపబడెను. కాని కావలసిన వస్తువులను కొంచెముకష్టపడి బంధుమిత్రులసహాయముతో సమకూర్చు కొనవలసివచ్చెను.

చరకసుశ్రుతవాగ్భటాది ఋషి ప్రణీతసంహితలయందలి మతంప్రకారము కాయకల్పచికిత్స రెండువిధములు. 1 కుటీ ప్రావేశికము, 2 వాతాతపికము.

మొదటిదానియందు కుటీరమున వశించియు, రెండవ దానియందు బహిరంగప్రదేశమున వెల్తురునందుండియురసాయ నౌషధము సేవించవలెను. "యజ్జరావ్యాధినాశకమ్ తద్ర సాయనమ్" అనగా ముసలితనమును వ్యాధులను నశింపచేయు నది రసాయనము. పై రెండింటిలో కుటీప్రావేశికము శ్రేష్ట

మయినది. అందుచే దానినే చేయించుకొన నేను నిర్ణయించు కొంటిని. అందు మొదట కుటీరమును గురించి తెలిపెదను.

కు టీ ర ము.

మామూలుగా కుటీరమనగా తాటియాకులయిల్లు. కాని యిక్కడ ఆ అర్థముతీసుకొనకూడదు ఎందుచేతనన అమర కోశమునందు "వాసఃకుటీద్వయోఃశాలాసభా" అని చెప్పబడి యున్నది. ఇక్కడకూడ అట్టికుటీరమనగా, గృహమనియే గ్రహింపవలయును. చరకాదిగ్రంథమునందు కూడ ఇట్లేవర్ణింప బడియున్నది.

కాయకల్పచికిత్స (రసాయనవిధి) కై మూడుగర్భములు గల కుటీరము నిర్మించుకొనవలెను. ఒకకుటీరములోపల రెండవ కుటీరము రెండవదానిలోపల మూడవకుటీరము. 4 వైపులను పైన క్రిందను, మూయబడిన గదులుగల గృహమునకు త్రిగర్భ కుటీరమని పేరు. అవియెట్లన మొదటిశాలయొక్క గర్భము అనగా లోపలిభాగము 12 అడుగులు వెడల్పు 15 అడుగులు పొడవు. 10 అడుగులఎత్తుఉన్నచో ఆ శాలకి ఇవతలిశాల 24 అడుగులు వెడల్పు 30 అడుగులు పొడవు. 20 అడుగుల ఎత్తుకలిగియు, దానికి ఇవతలగా కట్టబడుశాలయొక్క ఆవరణ (మూడవది) వెడల్పు 36 అడుగులు. పొడవు 46 అడుగులు ఎత్తు 30 అడుగులు పరిమాణముగలిగి నిర్మింపబడవలెను. మూడింటికిని ప్రత్యేకముగా కప్పులు వుండవలెను.

ఇట్టి కుటీరము కరువు, దుర్భిక్షము, సాంక్రామికవ్యాధులు లేని గ్రామసమీపమున నిర్మింపబడవలెను. ఆప్రదేశము పరిశుభ్రముగా నుండవలెను. ఉత్తరముఖముగగాని, తూర్పు

ముఖముగానిదుస్సు, పొగ, సర్పములు, వృశ్చికములు మున్నగు విషజంతువులు లేనిచోట నిర్మింపబడవలెను. కుటీరము గోడలు వెడల్పుగను దృఢముగను వుండవలయును. సుందరముగ నిర్మింపబడవలెను.

ఈ కుటీరము ఎండకాలము, వర్షాకాలము, చలికాలము, ఇతర అన్ని ఋతువులలోనుకూడ ఉపయోగించుటకు, వీలుగ నిర్మింపబడవలెను. వర్షముగాని, ఈదురుగాలిగాని, ఎండగాని, మంచుగాని, చలిగాని కుటీరమున ఇసుమంతయు ప్రవేశించకుండునట్లు కట్టుదిట్టముగా కట్టబడవలెను. మనుష్యుల హడావిడి కోలాహలము, సందడి, మోటార్లు, బండ్లు, రైళ్ళు ఇతర ఇంజనుల ధ్వనులు, ఏమాత్రము చుట్టుప్రక్కలనుండనిచోట ఈ కుటీరము కట్టబడవలెను. స్త్రీలు, ధూర్తులు, తుంటరులు, పిల్లలు మొదలగువారు చుట్టుప్రక్కల నుండరాదు. కుటీరము లోపల యెవరును ప్రవేశింపకుండ గట్టికట్టుదిట్టమును చేయబడవలెను.

కాయకల్పచికిత్సకు కావలసిన వస్తుసామగ్రి పరిచారకులు కపిలగోవులు వగైరా అన్నియు మరల తడుముకొన వక్కరలేకుండ సర్వసిద్ధముగా నుండవలెను. ఈకుటీరమునకు సమీపమునందలి గృహములందు ఇట్టి చికిత్సావిధానములందు అనుభవముగల ఇద్దరు, ముగ్గురు, వైద్యులు మన సుఖమునుకోరు పండితబ్రాహ్మణులు మనలను పరిశీలించుచు మన యోగక్షేమముల భారము వహించి చికిత్స పూర్తియగువరకు నివసించు ఏర్పాట్లు చేయవలెను.

రూ॥ 200—0—0లు ఖర్చుపెట్టి నాగరకు నెదుర్లు వాస
ములు, మట్టిముగ్గుగువాటితో నిర్మింపబడిన కుటీరము చలి
కాలమునకు బాగుగనేయుండినను మధ్యకురిసిన తీవ్రమగువానలు
లోపలగూడ కురిసి కొంతయిబ్బంది గలిగించెను. అందుచే ఇట్టి
బాధలు యేవియు కలుగకుండ కట్టుదిట్టముగా కుటీరము నిర్మిం
పబడుట చాల ముఖ్యము.

కాయకల్పచికిత్సకై ప్రధానముగ 3 వస్తువులు శ్రేష్ఠ
మైనవిగా చూచుకొని యెక్కువ పరిమాణములో ముందుగనే
జాగ్రత్తపెట్టుకొనవలెను.

1 మంచి ఉశిరికపండ్లు, 2 పరిశుభ్రమగు ఆవునెయ్యి,
3 శ్రేష్ఠమగు పట్టుతేనె. సాయంకాలము పితికిన కపిలగోవు
యొక్క క్షీరము రాత్రి పెరుగుగాతోడుపెట్టి ప్రాతఃకాలముననే
వెన్న తీసి ఏదినముకాదినముకాచి నెయ్యి తయారుచేయు
చుండిరి. శ్రేష్ఠమగు ఉసిరికపండ్లు, మంచిపట్టుతేనెలను సంపా
దించిజాగ్రత్త పెట్టితిమి.

పై విధముగ నిర్మింపబడిన త్రిగర్భయగు కుటీరమున
రాగద్వేషాది మానసిక వికారములను విడచి వమన, విరేచ
నాదిపంచకర్మలచే కాయము (శరీరము) ను శుద్ధిగావించుకొని
తిరిగి బలముకలిగినతరువాత రసాయన [కాయకల్ప] చికిత్స
యందిచ్ఛగలవాడనై ధైర్యమును ధరించి స్థిరమగు నిశ్చయము
తోడను, విశ్వాసముతోడను కులదేవతనుపూజించి బ్రాహ్మ
ణులను వైద్యులను దక్షిణాదికములచేసంతృప్తులగావించి ఉత్త

రాయణమునందలి శుక్లపక్షమున శుభదినమునందు ప్రవేశించి తిని. ప్రవేశించుటకుముందు శిరస్సు మీసములు, గడ్డములు, చంకలునున్నగువోట్ల పూర్తిగ పరిశుభ్రముగ క్షురకర్మనాచ రించుకొంటిని. హస్తపాదముల నఖములను చక్కగా తీసి వేయించుకొంటిని. శాంతచిత్తముతో ప్రపంచమునందలి ప్రతి జీవియడల కళ్యాణమును వాంఛించుచు రసాయనచికిత్సకు కుటీ రమున ప్రవేశించి ప్రారంభించితిని. శాస్త్రమునందుకూడ ఇట్లే చెప్పబడినది.

—: శరీరశుద్ధి :—

[పంచకర్మలు] శరీరశుద్ధికి 5 సాధనలుగలవు. 1. స్నేహనక్రియ 2. స్వేదనక్రియ 3. వమనక్రియ 4. విరేచన క్రియ 5. వస్తి [ఆస్థాపన] క్రియ. అనునీవైదును శరీరశుద్ధికి చేయబడిన పంచకర్మలైయున్నవి. వీటినే సంశోధనములని కూడ యందురు. ఇందు మొదటి రెండును స్వతంత్రక్రియలుకావు. చివరిమూడు ప్రధానకర్మలకు నివి రెండును సహాయిక కర్మలై యుండును. శ్రీ. పం. మదనమోహనమాలవ్యాగారికి కూడ యిట్లే కాయకల్పచికిత్సకుముందు నావలెనే యీపంచకర్మలు చేయబడెను. శ్రీమాలవ్యాగారికి త్వరగా కాయకల్పచికిత్స చేయవలసివచ్చుటచే అవకాశములేనందున సంక్షిప్తముగస్వల్ప కాలములో చేయించబడెను. ఇట్లుచేయుటచే శాస్త్రమున చెప్పిన ఫలము సంపూర్ణముగ కలుగకుండుటకవకాశముగలదు. మురికి సంపూర్ణముగపోవునట్లు శుభ్రముచేయబడకుండ వస్త్ర

మునకు యెట్లురంగు అంటదో అట్లే పంచకర్మలచే శాస్త్రవిధి ప్రకారము సమముగ శరీరశుద్ధిచేసుకొనకున్నచో రసాయనచికిత్సచే కలుగవలసినంతపూర్తిలాభము కలుగ జాలదని వాగ్భటమున స్పష్టముగ వ్రాయబడియున్నది.

సంశోధనమునకు శరీరమును 3 భాగములుగ ఆయుర్వేదశాస్త్రము విభజించుచున్నది.

1. జత్రూర్ధ్వభాగము అనగా మెడకు పైభాగమున నుండు కంఠము నోరు, ముక్కు చెవి, కన్ను, శిరస్సు మున్నగు మెడశిరస్సులు గలభాగము.

2. అనేక ముఖ్యావయవములుగ ఉరోభాగము (thorax ఉరోగుహ)

3. ఆమాశయము, ప్రేగులుమున్నగు అంగములుగల ఉదరగుహ (abdomin) అనునవి.

ఔషధప్రయోగముచేతగాని, లంఘన [ఉపవాస]ము మున్నగు వానిచేగాని శరీరముశుద్ధముచేయబడుటకు వీలుండగా ద్రావిడ ప్రాణాయామమువలె యీ 5 విధములగు శోధన కర్మలు కష్టపడి ఎందులకు చేయవలెను. అనుశంకకలుగవచ్చును. దీనికి సమాధానము చరకమునందిట్లు చెప్పబడినది.

శ్లో. దోషాః కదాచిత్ కుప్యంతి జితాలంఘనపాచనైః।
జితాసం శోధనైః యేతు। న తేషాంపునరుద్భవః.

లంఘనపాచనాదులచే జయింపబడిన కఫాదిదోషములు ఆయాదోషప్రకోప కారణములను పొంది మరల ప్రకోపింప

వచ్చును. కాని వమనాది శోధనకర్మలచే జయింపబడిన శ్లేష్మాదిదోషములు మరల యెన్నటికిని ప్రకోపింప జాలవు. అని చెప్పబడినది.

1. స్నేహన క్రియ

వమనాది త్రివిధముఖ్య శోధనములకు యుండు స్నేహన కర్మ డిశంబరు 8వ తేదీన ప్రారంభించితిని. ఇది క్షీరప్రయోగమునకు తరువాత ఒక సంవత్సరము అనంతరము ప్రారంభింపబడెను. ఈ స్నేహనకర్మకు ముఖ్యము అగు ద్రవ్యములు 1 ఘృతము (నెయ్యి) 2 తైలము (నువ్వులపప్పునూనె) క్రొవ్వు 4 మజ్జ (మూలుగ ఎముకలలో చమురు) అనునవి అయియున్నవి. వీటిలో ఒకదానిని బలము ఋతువుమున్నగువాటిని అనుసరించి ప్రయోగించవలెను.

1 ఉత్తమబలముగలవారికి 1 దినమునందు 6 గంటలకు ఒకసారి చొప్పున ఘృతపానము చేయించవలెను.

2 మధ్యమబలముగలవారికి దినమునందు 12 గంటలకు ఒకసారి ఘృతపానము చేయించవలెను.

3 స్వల్పబలము గలవారికి రోజునందు 24 గంటలకు ఒకసారిమాత్రమే ఘృతపానము చేయించవలెను.

డిశంబరు 8 వ తేదీన ప్రాతఃకాలమున దంతధావనానంతరము 8 గంటలకు 15 తులముల (చెటాకు) పరిశుభ్రమగు నెయ్యి త్రాగింపబడెను. ఘృతపానము తరువాత దప్పిక వేసినప్పుడు ఉష్ణజలము (వేడినీరు) త్రాగునట్లు ఏర్పాటుచేసిరి.

పగలు నిద్రించనీయలేదు. విశ్రాంతిగా ఏపనియు చేయకుండ ఉంచిరి.

12 గంటలు తరువాత ఆకలి బాగుగా వేయసాగెను. అప్పుడు పెసరపప్పు, బియ్యమునందువేసి తయారుచేయ బడిన పులగమును ఒకమాదిరి తృప్తియగునట్లు భుజింపజేసిరి. రెండవ దినమున నేతిమోతాదు రెట్టింపుచేయబడెను. 24 గంటలకు ఒకసారిమాత్రమే నాచేఘృతపానము చేయించుచుండిరి. ఎందుచేతనన నేను స్వల్పబలముగలవాడను. మూడవనాటి నుండి 7 దినములవరకు 24 గంటలకు ఒకసారి 30 తులముల నెయ్యి త్రాగించుచుండిరి. 7 దినముల తరువాత ఘృతము అలవాటు (సాత్మ్యము) అయిపోవును. కావున స్నేహానప్రయోజనము సిద్ధించదని శాస్త్రమునందు చెప్పబడియుండుటచే 8వ దినమునుండి ఘృతపానము నిలిపివేయబడెను.

2. స్వేదనక్రియ

8వ దినమున స్వేదనక్రియ జరుపబడెను. చరకుడు తన గ్రంథమున 13 రకములులగు స్వేదములను చెప్పియున్నాడు. అందు నాచే కుంభీస్వేదమును చేయించిరి. గతరాత్రి క్రొత్తగా పెరికి సంపాదింపబడిన 1 తిప్పతీగె, 2 నేలవేము, 3 చేదుపొట్ల 4 పచ్చిపసుపు, 5 దుంపరాష్ట్రము అను 5 ద్రవ్యములు తెచ్చిరి. ప్రాతఃకాలము 4 గంటలకే ద్రవ్యములు కచ్చాపిచ్చిగాదంచి మరుగుచూయున్న నీటిలో వేసి బాగుగా పొంగులువచ్చుచున్నప్పుడు మంచముక్రింద నిప్పుకుంపట్లపై పెట్టిరి. ముంజ (రెల్లు)

త్రాటితో నేయబడిన మంచమైయుండెను. దానిపై సావకాశ ముగను పరుండబెట్టిరి. బాగుగ కంబళీలతో ఆవిరిపోకుండు నట్లు నాపైకప్పిరి. అడుగున కంపట్లు తీసివేసి అదివరకు కొలిమిలో బాగుగ యెర్రగా కాల్చబడిన లోహపువుండలను ఆ మరుగుచున్న నీటియందు వేసిరి. అంతట ఆవిరి బాగుగ అర గంటసేపు పట్టించిరి. నేత్రములకు ఆవిరి తగలకుండా కాపాడుటకై నేత్రములకు అరిటిఆకుముక్కలుపెట్టి కట్టిరి. వళ్ళుఅంతయు చెమటలు కారునంతవరకు ఆవిరిపట్టించి ఒకగంటతరువాత చెమటఅంతయు కారిపోయినతరువాత పరిశుభ్ర వస్త్రముతో నాశరీరమును తుడిచి అనంతరము వేడినీటితో స్నానముచేయించిరి. స్వేదనకర్మానంతరము కూడ మధ్యాహ్నము పులగముపెట్టిరి.

౩. వ మ న క్రి య

మరునాడు ప్రాతఃకాలమున శరీరశుద్ధికి ప్రధానకర్మ యగు వమనకర్మ ప్రారంభింపబడెను. షుమారు 8 గంటల సమయమున పీకవరకు వేడివేడిపాలు ఇంక త్రాగలేను అను వరకు త్రాగించిరి. పిమ్మట మ్రంగచూర్ణమును తేనెలోకలిపి ఉష్ణజలముతో త్రాగించిరి. కొంతసేపటిలో డోకులు అగుట ప్రారంభమయ్యెను.

ఒకసారి వాంతి అయినతరువాత మరల బాగుగ పాలు త్రాగించుచుండిరి. మరల వమనము అగుచుండెను ఇట్లు షుమారు 16 శేర్లపాలు త్రాగింపబడెను. 7, 8 పెద్దడోకులు

అయినవి. సుమారు 2, 3 శేర్ల శ్లేష్మము డోకులుద్వారా వెడలిపోయినపిమ్మట పిత్తము [పసరు] కనుపించగనే డోకులు వెంటనే ఆపివేయబడెను. ఎందుచేతనన ఆయుర్వేదమునందు పిత్తము (పసరు) డోకులలో కనుపించునంతవరకు వమనకర్మయు, కఫము, (నురుగు) కనుపించునంతవరకు విరేచనకర్మయు చేయింపవలయును అని హద్దు ఏర్పరుపబడెను. అట్టులైన వెంటనే నిలిపివేయవలెను.

అధికముగ వాంతులు అయినచో నాలుక లోపలకు ముడుచుకొని పోవుటగాని బయటకు వ్రేలాడబడి పోవుటగాని సంభవించును. నాలుక మరల అప్పుడు సరిగానగుటకై ఇంకొక మనషి రోగియెదుట, కూర్చొని పుల్లని నిమ్మకాయను నాకు చుండవలెను. వమనకర్మానంతరము ధూమపానము చేయించి చాపపై నన్ను పరుండబెట్టిరి. వమనకర్మచేయుటచే శరీరమున నీరసముగలుగును. దానిని పోగొట్టి మరల బలమును కలిగించు టకు సంసర్జనక్రమము అనగా పథ్యవిధానము నవలంభించవల యును. ఈ సంసర్జనక్రమము 2విధములు. 1 పేయాదిక్రమము 2 తర్పణాదిక్రమము.

నాకు మొదటిదిఅగు పేయాదిక్రమము చేయించిరి. ఈ క్రమమునననుసరించునప్పుడు రోజులు రెండుభాగములుగా చేతురు, వాటినే అన్నపానము అందురు. మొదటి అన్నపాన మునందు వమనముచేయించిరి. 2 వ అన్నపానమునుండి ఖిలఅన్న

పానములువరకు అనగా 1 1/2 రోజు అన్నముగంజి పల్చనిది త్రాగింపబడెను. దీనిని ఆయుర్వేదమున యవాగుఅందురు.

తరువాత 3 అన్నపానములవరకు పల్చనిజావ (విలేపి) త్రాగించిరి, పేరునకు మాత్రము కొంచెము, నెయ్యి ఉప్పునంచుకొనుటకు యివ్వబడెను. పిమ్మట మరి 3 అన్నపానములవరకు కొంచెము పెసరపప్పుతోగూడిన అన్నము భుజింపజేసిరి.

అటుతరువాత 3 అన్నకాలములవరకు మాంసరసముతో అన్నము పెట్టవలెనని చరకుడు చెప్పియున్నాడు. కాని శ్రీఆచార్యులవారు సాంప్రదాయముననుసరించి పప్పు, అన్నము, మెంతికూర, అల్లపుపచ్చడి ఇచ్చిరి. ఈక్రమముననుసరించునంతకాలము అనగా వారమురోజులు ఉష్ణజలముతా గుచుంటిని. చరకమతానుసారము యవ్రథాన్యపుబియ్యము నుపయోగించవలెను. కాని అవి లభించుటకష్టము అగుటచే పాతబియ్యపుఅన్నము పుపయోగింపబడెను. ఈవిధముగా 6 దినములు గడచినతరువాత మామూలుభోజనములోనికి క్రమముగదింపుచు కొంచెము కొంచెము అన్నపరిమాణము హెచ్చించుచు 14 వ రోజువచ్చునప్పటికి లఘువు, పుప్పు, తీపి, మున్నగు అన్నిరకముల ఆహారములు సేవింపచేయసాగిరి.

4. విరేచనక్రియ.

పైవిధముగా సంసర్జనక్రమముపూర్తిఅయిన తరువాత విరేచనకర్మకు ప్రారంభించిరి, ఈసందర్భమున పూర్వముచలె

మొదటి 5 దినములవరకు స్నేహనక్రియ (ఘృతపానము) చేసి తిని 6వ దినమున స్వేదన (చమటపట్టుట) క్రియ చేయబడెను. ఈ 6 రోజులు పులగముమాత్రమే తినుటకు ఇచ్చుచుండిరి!

తరువాత 7వ రోజు విశ్రాంతినిచ్చి 8వ దినమున, ప్రాతఃకాలమున 4 గంటలకు—

1 కరక్కాయ చూర్ణము. 2 సైంధవలవణము. 3 ఉశిరికపప్పు చూర్ణము. 4 పాతబెల్లము. 5 వసచూర్ణము. 6 వాయువిడంగముల చూర్ణము. 7 పసుపు చూర్ణము. 8 పిప్పళ్ళచూర్ణము. 9 శొంఠిచూర్ణము.

వెరసికి అరతులము సమానభాగములుకలిపి ఉష్ణజలములో కలిపి త్రాగింపబడెను. ఉదయము 7 గంటలనుండి అనగా ఔషధమిచ్చిన 3 గంటలతరువాతనుండి విరేచనములు కాసాగెను. సుమారు 10, 11, గంటలవరకు అరగంట అరగంటకు విరేచనములు కాసాగెను. 30 విరేచనములుమించరాదు విరేచనమునందు మొదట, కఫము (నురుగు) కనుపించినంతనే విరేచనములనాపివేయవలెను.

మొదటిదినమున తగినన్ని విరేచనములు కాలేదు. కావున మరునాడు మరలతిరిగి ఆ ఔషధమే త్రాగింపబడెను. కఫము (నురుగు) కనుపించినంతనే విరేచనములు ఆపివేయబడ్డెను. ఇదిమొదటి అన్నకాలము. ఇక 2 వ అన్నకాలము నుండి రెండు రెండు అన్నకాలముల తరువాత సైంధవము

అనుసరించి [illegible] ...మా... [illegible] 8. రోజుల [illegible] ...ట్టికి
[illegible]

[illegible] ...యు.

[illegible] ...రించుటకు ముందు పూర్వో[illegible], [illegible] చేయించిరి. తరువాత నశ్యౌషధము తయారుచేయబడెను.

1 శొంఠిచూర్ణము. 2 పిప్పలిచూర్ణము. 3 పాతబెల్లపుపొడి. 4 [illegible] 5 [illegible]చూర్ణము. 6 ఇప్పసత్తు. 7 కట్టెలపుమూర్ణము. 8 [illegible]లచూర్ణము. 9 కుంకుమపువ్వు.

రోహితమత్స్యము [illegible] ...చే [illegible]చూర్ణములను మర్దించి నశ్యౌషధమును తయారుచేసిరి.

దీనిని గొట్టముద్వారా [illegible]లోనికి ఊదవలసి ఉండెను. కాని శ్రీ ఆచార్యులవారు గొట్టముక్కరలేకుండగనే పొడుముపీల్చినట్లు నాచేపీల్పించిరి. పీల్చగనే తుమ్ములురాసాగెను. నేత్రములు నీటిచే నిండిపోయెను. ఔషధఘాటునసాళమునంటెను. ముక్కురొంపచే నిండిపోయెను. గొంతుకలో నొప్పి పుట్టెను. పడిశె లక్షణములన్నియు కనిపించసాగెను.

ఔషధమును ఒక్కసారిమాత్రమే పీల్చితిని. దానిప్రభావముమాత్రము 3 దినములవరకు వదులలేదు. 3 రోజులతరువాత జలుబు లక్షణములన్నియు తగ్గిపోయెను. యీ 5, 6 రోజులు లఘుభోజనమివ్వబడుచుండెను.

—: [illegible] యః —

[illegible] స్త్రీయ [illegible], అనుభవపూర్వకము [illegible] య డి [illegible] మరల బలముకలి [illegible] మన్నము నేటితో [illegible] 4, 5. రోజులలోనే శరీరము బలిష్టముగను, తేజోవంతముగను అయ్యెను.

—: కాయకల్ప చికిత్స :—

(రసాయన చికిత్స.)

[illegible] విధులు [illegible] 2 [illegible] ముహూర్తము 2 గం॥ల సమయము [illegible] ములతో యున్న నన్ను లోపడ [illegible] రము [illegible] ప్రవేశింపజేసిరి. ఆదినమునుండియే రసాయనము సేవింపసాగితిని.

ఈకాయకల్ప చికిత్స చేయించుటకు ఇదే ప్రథమమనియు అందుచే దీనిలో [illegible] అనుభవము కలుగలేదనియు, అయినను శాస్త్రమునందు సంపూర్ణముగ ఈకాయకల్ప (రసాయన) చికిత్సావిధానము చెప్పబడియుండుటచే దానిప్రకారము చేయించుచుంటిమనియు అందుచే భయపడనక్కరలేదనియు శ్రీఆచార్యులవారు ముందుగనే నాతో చెప్పియుండిరి. దీనిచేతనప్పక ప్రయోజనము తప్పకచేకూరగలదనియు ఎప్పటికిని హానిమాత్రము కలుగజాలదనియు తెల్పిరి. శ్రీఆచార్యులవారికి ఆయుర్వేద

మునందు అచంచలమైన విశ్వాసముగలదు. నాకు శ్రీ ఆచార్యులవారిపై అచంచలమగు విశ్వాసము, శ్రద్ధాభక్తులు గలవు. అందుచే వారుచెప్పినప్రకారము నడుచుకొనుటకు ఎల్లప్పుడును సంసిద్ధుడనై యుంటిని.

ఆయుర్వేదమునందలి మూలగ్రంథములందును ముఖ్యముగ వాగ్భటిని అష్టాంగహృదయమునందు కాయకల్పచికిత్స యందు ఉపయోగించుటకై ఎన్నో ఔషధయోగములు చెప్పబడినవి. విధానములుగూడ అనేకములు చెప్పబడినవి.

కొన్ని ప్రయోగములు పూర్తిఅగుటకు సంవత్సరకాలముగూడ పట్టునవిగలవు. వాగ్భటుని ఆమలకీరసాయనము అన్నింటిలో శ్రేష్టమయినది. ఈఔషధనిర్మాణవిధి అష్టాంగ హృదయమున చక్కగ వివరింపబడినది.

ఆమలకీ రసాయన నిర్మాణవిధి.

రోగ రహితమును కృమిరహితమును అంతలేతగనుగాక అంతపుల్ల పెరిగిపోయినదియుగాకుండు మోదుగ [ఫలాశ] చెట్టును సమూలముగాపెరికి దాని మ్రానుపై (కాండము) పై నుండి క్రిందకు రెండుమూర్ల ప్రదేశములో పెద్ద ఉసిరికపండ్లు పట్టునంత గుండ్రనిరంధ్రము చేయవలెను. లోపల ఆరెండు మూరలగాడి పొడుగునా ఒకదానిపై నొకటిచొప్పున 28 పెద్ద ఉసిరికపండ్లు పెట్టవలెను. ఆమోదుగచెక్కతోడనే ఆగాడియందలి ఉసిరికపండ్లపై మూయవలెను,

[illegible] ను [illegible]
లుగల సరస్సు [illegible]
[illegible] వలెను. [illegible]
బెట్టవలెను. [illegible] పిడి
కల నిష్ఫలో [illegible]
200 [illegible] సరి [illegible].
కాలవలెను.

ఉపయమే [illegible] ఉ [illegible] యముగా
ఉసిరి [illegible] ను [illegible]
చికిత్స చేయించుక [illegible]
తర్వాత శ్రేష్ఠమగు గో [illegible] ము
[illegible] పుష్పాలు
మాత్రను [illegible] చేయ
వలెను. [illegible]
గోక్షీరము త్రాగి చవలెను. [illegible]
కూడ [illegible] సిద్ధము.

[illegible] చేయుటచే 11 వ [illegible] ల్పచికిత్స
చేయించుకొను [illegible], [illegible], [illegible]
పోవును. ఇట్లు ఒకమండలము [illegible] అది
[illegible] వృద్ధుడైనను [illegible] ను
మరల యువకుడై [illegible] పుము [illegible] మేధా ల
వాడై బలవంతుడై [illegible] టీరముచ [illegible] డు.

కాయకల్ప చికిత్సకు [illegible]

కాయకల్ప చికిత్సను చేయించుకొను [illegible]

సుశ్రుతుడు వాగ్భటుడు కూడ చెప్పియున్నారు. పూర్వవ
వయస్సునందు మధ్యవయస్సునందును కూడా యీచికిత్సను
చేయించుకొనవచ్చును. 16 సంవత్సరములవరకు బాల్యావస్థయు,
60 సంవత్సరములవరకు మధ్యవయస్సనియు, వాగ్భటునిమతము
కాని సుశ్రుతుడు 16 సం. రం. నుండి 25 సం. రం. వరకుపూర్వ
వయస్సనియు 40 సం. రం. నుండి 60 సం. రం. వరకు మధ్య
వయస్సనియు చెప్పియున్నాడు. ఈవయస్సులు, కలికాలము
ననుసరించి వైవిధముగ పూర్చబడినవి. 70 సం. లు. వారు
కూడా కాయకల్పచికిత్సకు అర్హులని వైద్యశాస్త్రకర్తలువ్రాసిరి.
శ్రీఆచార్యులవారి మతము కలికాలపు మతమే.

శరీరశుద్ధిచేయబడిన తర్వాత నేను 29-1-39 నుండి
7-4-39 వరకు కుటీరమునందుండి యీ కాయకల్పచికిత్సను
సేవించితిని. ఈ వృత్తాంతము, చాలచిత్రముగనుండును.

నేను అన్నింటికంటె లోపలిగది యందుంచబడితిని.
దీనిలో చీకటిమయముగానుండెను. అందుచే రాత్రింబగళ్ళు
ఈగదియందును బయటిరెండు ఆవరణలయందును కూడా
ఒక్కొక్కఆవునేతిదీపము రాత్రింబవళ్ళు వెలిగించబడుచుండెను.
బయటి ఆవరణయొక్క ద్వారము తూర్పుదిక్కునకు, మధ్యఆవ
రణపుద్వారము ఉత్తరదిక్కునకును అన్నింటికంటె లోపలి ఆవ
రణద్వారము తూర్పువైపునకును ఉండెను. అందుచేగాలి, వెలు
తురు ఏమాత్రములోపల ప్రవేశించుటకు వీలులేకుండెను. ఇత
రుల నెవరినిలోనికి రానివ్వకుండిరి. ఎందుచేతననగ గోడయందలి

సూక్ష్మఛిద్రములనుండి వచ్చు స్వల్పవాయువు సహితము ఇత రుల ఉచ్ఛ్వాసనిశ్వాసములచే దూషింపబడరాదు.

నేను ప్రాతఃకాలపు చమపులుకానీ చేయవలసినంతవరకు బయట ఒకటిరెండు అంతరాలలో ప్రాతఃకాలము రెండు గం టలు మతగ్రంథములు, మంత్రములు, పఠింపబడెడివి. మధ్యా హ్నము సుమారు ఒకగంటసేపు భాగవతము, సాయంకాలం కొంతసేపు రామాయణము పఠింపబడెడివి. నేను మాత్రము లోపలినామూడవగదిలోనేయుండి పీటనిని వినుచుంటిని.

నేనుఖద్దరుధోవతి ధరించెడివాడను. ఖద్దరు దుప్పటినే కప్పుకొనుచుంటిని. కొన్ని దినములవరకు రాత్రిపూట కరచి (కుర్చీ మీదనే) మంచముపైననే కంబళికప్పుకొని నిద్రించెడువాడను. తర్వాత కొన్నాళ్లకు నవారుమంచము ఇవ్వబడెను.

ఆచార్యులవారు ఉమనైష్ఠికబ్రహ్మచారి శిష్యులగు శ్రీ యుత లక్ష్మీనరసింహ సోమయాజులుగారిని వీరభద్ర శాస్త్రిగారిని నాసేవలకై ఏర్పాటుచేసిరి. శ్రీవీరభద్రశాస్త్రి గారు ప్రతిదినము ప్రాతఃకాలమున ఔషధమును, తయారుచేయుచుండెడివారు. దానిని శ్రీలక్ష్మీనరసింహ సోమ యాజులుగారు పరిశీలించిన పిమ్మట నాకుఇవ్వబడుచుండెను. శ్రీ సోమయాజులుగారు ప్రతిదినము ఆరోజుఅంతయు చేయ వలసిన కార్యవిధానమును ఉపదేశించుచుండిరి. వారు చింత లన్నియు విడిచి లోకకల్యాణమును వాంఛించుచుండవలెనని చెప్పిరి. నేను మనస్సునందే భగవంతుని ప్రార్థించెడివాడను. మనస్సునందే గీతాశ్లోకములు పఠించెడివాడను.

నా యింకాలము శ్రీశాస్త్రిగారు సోమయాజులుగారు ఇద్దరునుకలసి ఉనుచూచెడివారు. ఆదినము నడచినస్థితిగతులన్ని టిని తెలిసికొని రాత్రి శ్రీఆచార్యులవారికిచెప్పుచుండెడివారు. అప్పుడప్పుడు నాయొక్క సంగీకరించి శ్రీఆచార్యులవారు స్వయముగా నన్నుచూచుటకువచ్చుచుండెడివారు. కొవ్వూరునకు రెండుమైళ్ళదూరములో నాకొరకై ఈకాయకల్పచికిత్సా నిమిత్తము లోపడచెప్పినవిధముగా ఈకుటీరము నిర్మింపబడెను. ఇది ఒకతోటయందుండెను. ఈతోటయందు ఒక పెద్దదగు ప్రహరీనాల్గువైపులనుండెను. ఈప్రహరీకి 150 గజముల దూరములో ఈకుటీరము నిర్మింపబడెను. ఈతోటయందే నాలుగైదు చిన్నచిన్న బంగాళాలుకలవు. వీటిలో ఒక్కొక్క దానియందు వీరభద్రశాస్త్రిగారును బ్రహ్మపౌరాణికులును ఇతరపరిచారకులను నివసించుచుండిరి. దానియందే తమగృహమునందు వీర భద్రశాస్త్రిగారు ఔషధాలయమును ముఖ్యముగా నాకొరకై పెట్టినయుంచుచుండిరి.

నేను కాయకల్పచికిత్సకై కుటీరమునందు ప్రవేశించిన దినమునవుడకపెట్టబడిన 16 పుశిరికాయలు 3 తులములకపిలఆవు నేయి. 4 తులములు పరిశుభ్రమగు తేనెలనుకలిపి సేవింపచేసిరి. పైన 8 పావుసేర్లు పిల గోక్షీరము త్రాగించిరి. రాత్రిభోజనికి అన్ని పాలు త్రాగితిని.

రెండవదినమున పుడయముపుడకపెట్టిన 20 పుశిరి 20 పుశిరికాయలు. 3తులములు కపిలగోఘృతము. 4 తుల

ములు తేనెలనుకలిపి సేవించితిని. ఒనాడు పగలు సుమారు శేరున్నర కపిలగోక్షీరము త్రాగితిని.

మూడవదినమున 23 పెద్దఉసిరికపండ్లు 3 తులములుకపిల గోఘృతము 5 తులములు తేనెతో సేవింపజేసిరి.

పగలు కపిలగోక్షీరము త్రాగితిని. కాని ఆరాత్రియే అపరిమితముగా వర్షముకురిసెను. అందుచే బయట 2 గదులు కురవసాగినవి. నాకుకూడ కొంచెము జలుబుచేసెను. రొంపచే ముక్కు కారసాగెను. నాడి తీవ్రత హెచ్చెను. ఇది రసాయన చికిత్సాప్రభావముచే శరీరమునకుగలుగుచున్న మార్పు అని మొదట అనుకొంటిని. అందుచే కంగారుపడలేదు.

కాని త్వరలోనే అజీర్ణలక్షణములు కనుపించసాగెను. తేనెను అధిక మోతాదుతో సేవించుటచే ఈఅజీర్ణము కలిగినది అని గ్రహించితిమి. తేనెవలన కలిగిన అజీర్ణము కష్టసాధ్యముఅని ఆయుర్వేదమున చెప్పుచుండుటచే అందరు చాల కంగారుపడిరి. శ్రీఆచార్యులువారు రసాయనసేవను కొంతకాలమువరకు నిలిపివేయించిరి.

వారు కాశీసింధూరమును ఇవ్వసాగిరి. అంతట అపరిమితముగా ఆకలిహెచ్చిపోయెను. అందుచే మరలపాలు త్రాగించిరి. కొన్నిదినములు తరువాత స్వల్పమోతాదుతో మరల క్షీరరసాయనమును సేవింపసాగితిని.

అజీర్ణముచే దేహము దుర్బలమైనది. నీరసము హెచ్చెను. నిద్రపట్టకుండెను. రాత్రిఅంతయు మేల్కొనియే గడుపుచుం

టిని. అయినను నాపట్టుదలను విడువలేదు. దీనికి పరమేశ్వరుని దయను శ్రీఆచార్యులవారి ఆశీర్వాదములు కారణములు 30 దినములు విడవకుండుగ రసాయనచికిత్స చేయించుకొని మరి కుటీరమునుండి బయటకువచ్చెదను. ఈలోపుగా ఏమయినను సరే. పట్టువిడవనను నిశ్చయముతోనుంటిని. వృత్రాసురుని వధించుటకై దధీచిమహర్షి వజ్రమును నిర్మించుటకై ఇంద్రునకు తన శరీరమునందలి ఎముకలను అర్పించునట్లె రసాయనచికిత్సకై నాశరీరము శ్రీఆచార్యులవారికి సమర్పించుకొని యుంటిని.

ఈవిధముగా అన్నిటికంటె లోపలికుటీరములో గర్భగుడిలోవలె 53 రోజులు వున్నతరువాత 23 మార్చి 1939 తే॥ శ్రీఆచార్యులవారి ఆజ్ఞపై 2వ కుటీరము (అవరణ)లోనికివచ్చితిని. ఇచ్చట గాలివెలుతురు కొంచెము హెచ్చుగా నుండెను 8 రోజులు ఈ 2వ ఆవరణయందువుంచి 31 మార్చి 1939 న తేదీన శ్రీఆచార్యులవారు నన్ను బయటిఆవరణలోనికి తీసుకు వచ్చిరి.

ఇక్కడకురాగానే సంసర్జన క్రమముప్రారంభింపజేసి, [అనగా క్రమముగా ఔషధము పథ్యము విడచి మామూలు ఆహారములోనికి దిగుట) 4, 5, రోజులలో మామూలు భోజనములోనికి తీసుకవచ్చిరి. క్షురకర్మచేయబడెను. అభ్యంగ స్నానము చేయించిరి.

7 ఏప్రియల్ 1939వ తేదీన భగవదర్శనము చేయించి శ్రీఆచార్యులవారు నన్ను కుటీరములోనుండి బయటకు శ్రీ వీరభద్రశాస్త్రిగారి మకాములోనికి తీసుకొనివచ్చిరి. 4, 5, రోజులు అక్కడవున్న తరువాత ఏప్రియల్ 13 వ తేదీన నా స్వంతపనిపై బెజవాడ వెళ్ళితిని. 15 దినములు తరువాత ఏప్రియల్ 28న మద్రాసువచ్చివేసితిని. 13 మే 1939తే॥న అక్కడనుండి బందరువచ్చితిని. అనంతరమున కొన్నిదినములకు మరల మద్రాసునకు చేరితిని.

కుటీరమునుండి బయటకు వచ్చునప్పటికి శరీరము దుర్బలముగా కనిపించినను శరీరమునకు ఒకవిధమగు ఎరుపుతనము కాంతి ఉండెను. అప్పుడు నన్ను చూచిన నామిత్రులు నాశరీరమునుచూచి పుట్టినదిమొదలు ఇంతవరకు ఎప్పుడు ఇంత తేజోవంతముగా లేనని ఆశ్చర్యపడసాగిరి. ఇది రసాయన చికిత్సయొక్క స్వభావమైయుండెను. అపరిమితముగా ఆకలి హెచ్చెను. జీర్ణశక్తి వృద్ధిఅయ్యెను. అందుచే ఆశ్చర్యకరముగా తూకము హెచ్చసాగెను. మూడునాలుగు నెలలు ఇట్లువేగముగాతూకం హెచ్చసాగితిని.

మొట్టమొదట రోగగ్రస్తుడనై మ ద్రా సు నుం డి, కొవ్వూరు శ్రీఆచార్యులవారివద్దకు చికిత్సకొరకైవచ్చినప్పుడు నాతూకము 50 పౌనులుమాత్రమే ఉండెను. అట్టిది 30 దినములు ఆహారమునూనివేసిననుకూడ ఈకాయకల్పచికిత్స చేయిం

చుకొని(రసాయనచికిత్స) కుటీరమునుండి బయటకువచ్చి తూచు కొనగా 108 పౌనులు తూకముండెను. ఎంతఆశ్చర్యకరము ఈకాయకల్ప చికిత్సావిధానముయొక్క మహాప్రభావము వర్ణనాతీతము. ఇప్పుడు 160 పౌనులవరకు పెరిగితిని.

వాశిష్ఠుడు తనగ్రంథమున వ్రాసినకాయకల్ప[రసాయన] చికిత్సాఫలము పూర్ణముగా అంతయు లభించకున్నను 20సంవత్సరముల క్రితము నాకున్నశక్తి బలము ఉత్సాహము, శరీరకాంతి యౌవనము,ఉండెడిదో అంతకెక్కువగా నాకులభించినవి. ఇప్పుడు నావయస్సు 59 సం॥ల 8నెలలు పొడుగు 5 అడుగుల 10 అంగుళములు షష్టిపూర్తికానున్న నావయస్సులో ఇంతతూకము పెరుగుటచరమాశ్చర్యకరమైనవిషయము. నాస్వానుభవముచే ఈ రసాయన[కాయకల్ప]చికిత్సావిధికనుక నిర్విఘ్నముగా చివరకు కొనసాగినచో శాస్త్రవచనము చెప్పబడిన సంపూర్ణమగుఫలము తప్పకలభించి తీరునని చెప్పగలను. రసాయనచికిత్సా ఫలము అతి శయోక్తిగను, అలంకారార్థముగను వ్రాయబడియుండ లేదు. అనితప్పక అష్టఫలితమునుచేకూర్చుటలో సందియ మిసుమంతయులేదు.

నాకు లభించిన ఈపునః యౌవనలాభము, ఆరోగ్యలాభము శ్రీఆచార్యులవారికి నాపైగల అనుగ్రహమేకారణము. ఇదిఅంతయు వారిఆశీర్వచన ఫలితము ఇంతకుమించి శ్రీఆచార్యులువారు నాపైచూపు అనుగ్రహమేమియుండును! వీరిఋణము

నుండి నేనెప్పుడు విముక్తుడను కాజాలను, జన్మలో వీరి ఉపకారమును మరువజాలను. ఇట్లే వీరి ప్రియశిష్యులగు శ్రీసోమయాజులు, వీరభద్రశాస్త్రిగార్ల ఉపకారము నాజీవితమున మరువజాలను. ఈకుటీరనిర్మాణమునందును ఇతరసామగ్రివగైరా సంపాదించుటయందును తోడ్పడిన నామిత్రులకందరకును నేను మిగుల ఋణపడియున్నాను.

[2 వ కేసు — 3 వ భాగము]

కాయకల్ప, లేక రసాయన చికిత్స.

పంచకర్మ ప్రారంభము

29-6-1938 ఉ॥ 9 గంటలకు,

స్వేదకర్మ చేయగా ఆవిరి యెక్కువఅయినందున రాత్రి 5 గంటలకు శరీరముయావత్తు నొప్పులుగాయున్నది.

30—6—38 ఉ॥ 5 1/2 గం॥

విరేచనమునకు "అభయాది మోదకము" తీసుకొంటిని. నేను ఈ తేదీని తూకము తూచుకొంటిని. తూచుకొనగా 127 పౌనుల 20 తులములుంటిని. ఈ ఉదయమున పదకొండుగంటలకు 6 విరోచనములయినవి, 12

గంటలకు ఉసిరికపచ్చడి పెసరకట్టుతోను భోజనముచేసి పాలుపుచ్చుకుంటిని. రాత్రికూడ ఉసిరికపచ్చడి నిమ్మకాయచారు పాలుతోను భుజించితిని.

1—7—1938 ఉ॥ 8 గం.

ఎనిమా చేసుకొనగా ఒకవిరేచనమయినది మధ్యాహ్నము ఉసిరికపచ్చడి నిమ్మకాయచారు, పాలు రాత్రి కూడా ఇట్లె భుజించితిని.

2—7—1938 ఉ॥ 9 గం.

గంజిపుచ్చుకొని వాంతిఅగుటకు మ్రింగకాయ చూర్ణము వేడినీళ్ళతో పుచ్చుకుంటిని. పుచ్చుకొనగా కొద్ది శ్లేష్మముతోకూడిన వాంతి అయినది. మధ్యాహ్నము 1 గంటకు ఉసిరికపచ్చడితో భోజనముచేసి పాలుపుచ్చుకొంటిని. రాత్రికూడ ఇట్లె భోజనము చేసితిని.

3—7—1938 ఉ॥ 8 గం.

శొంఠి, సైంధవలవణమునూరి మంచినూనెలోవేసివడబోసి నస్యముచేసితిని 12 గంటలకు గోధుమజావ నేయివేసి పుచ్చుకొంటిని.

6—7—38 వ తారీకున తిరిగి నేను తూనిక తూచుకొనగా మామూలుకంటె 45 తులములు తగ్గినాను. ఛాతీ యొక్క కొనుకొలత 37 అంగుళములు. పంచకర్మలు అయిన రోజునుంచి ఉదయాస్తమానములు వాగ్భటఘునందు చెప్పినరీతిని, కరక్కాయ, ఉసిరిక, వస,

పసుపు,వాయువిడంగములు, పిప్పళ్ళు సైంధవలవణము, శొంటి, బెల్లము ఈవస్తువులను సమభాగముగా చూర్ణించి, పూటకొక తులమువంతున ఉష్ణోదకముచే కుటీ ప్రవేశదినపర్యంతం పుచ్చుకొంటిని. ఆహారముకూడ పంచకర్మలు పూర్తిఅయిన 3—7=1938 తారీకు మొ॥ కుటీప్రవేశ దినప్రారంభంవరకు గోధుమజావయందు నేయివేసి మధ్యాహ్న సాయంకాలములు పుచ్చుకొంటిని.

కుటీప్రవేశ ప్రారంభము

శుక్రవారం ది. 8_7_1938.

ది. 8-7-1938వ తారీఖున కుటీరములో గురుబ్రాహ్మణ గోవులను కుటీరమును ప్రదక్షిణజేసి తదుపరి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, అశ్వనీదేవతలకు పూజయుచేసి, మహాన్యాసపూర్వకముగా రుద్రాభిషేకము ఈ 40 రోజులు ఉదయము 7 మొదలు 12 వరకు చేయుటకు సద్బ్రాహ్మణుని నియమించితిని. అట్లువారు చేయుట ప్రారంభించినారు. మధ్యాహ్నము ప్రతిరోజున భగవద్గీత అర్థసహితముగ చెప్పుటయు ప్రారంభించిరి. ఆహారము ఉదయము 9 గంటలకు ఒకశేరు కపిలగోవు పాలు పుచ్చుకొనుచున్నాను. సాయంకాలము 7 గంటలకు మామూలుగా శేరుపాలు పుచ్చుకొనుచున్నాను. చ్యవనప్రాస

యను లేహ్యము రెండుతులములు చొ॥న ఉదయము 8 గంటలకు మధ్యాహ్నము 4 గంటలకు పుచ్చుకొనుచున్నాను. ఈ మందు పుచ్చుకున్న తరువాత 2 ఔన్సులు వెన్నతో, 2ఔన్సుల తేనె కలిపి పుచ్చుకొనుచున్నాను.

శనివారము 9-7-38.

ఈరోజున మామూలుగా మందును, పాలు మొదలయినవిపుచ్చుకొనగా అజీర్తిచేసి రెండు విరేచనములయినవి. విరేచనములు కట్టుటకు మందు పుచ్చుకుంటిని. కొద్దిగా నీర్సముగా యున్నది. మధ్యాహ్నము ఔషధము మామూలు మోతాదులో అర్ధభాగము వేసుకుంటిని. వెన్న, తేనె అర్ధభాగమే పుచ్చుకుంటిని పాలుకూడ తక్కువగానే పుచ్చుకుంటిని.

ఆదివారము 10-7-1938.

ఈరోజున 1 విరోచనమయినది. రాత్రి యెంతమాత్రము నిద్దురపట్టలేదు. ఉదయము మాత్రము నిద్దురపట్టినది. అజీర్తిహరించుటకు మందుకూడ పుచ్చుకుంటిని.

సోమవారము 11-7-1938.

ఈరోజున మామూలుకంటె పాలుతగ్గించి పుచ్చుకుంటిని. రాత్రి నిద్దుర బాగుగాపట్టినది. విరోచనము 2 అయినవి. అజీర్తి హరించుటకు ఈరోజునకూడ మందు వేసుకొంటిని.

12—7—1938 తేదీ మంగళవారము.

ఈరోజున రెండువిరేచనములయినవి. ఈరోజున మూడు

గ్లాసులపాలు పుచ్చుకొంటిని. అజీర్తి హరించుటకు మందుపుచ్చుకోనందున నీరసముగాయున్నది. అలోపతి డాక్టరుయగు పిళ్ళారిశెట్టి తాయారావుగారు పరీక్షించి ఆరోగ్యముగా యున్నదనిచెప్పి వెళ్ళినారు రాత్రి రెండు గ్లాసులపాలనే పుచ్చుకొంటిని.

13 7 1938 తేదీ బుధవారము.

ఈరోజున ఉదయము విరేచనము కట్టుటకు (మైనం) మాత్ర వేసుకుంటిని. మందువేసుకున్న తరువాత కలరామాత్రలు వేసుకుని తొమ్మిది ఔన్సులు గ్లాసుతో 3గ్లాసుల పుచ్చుకొంటిని. కలరామాత్రవల్ల ఒక విరోచనముమాత్రమే అయినది పగలంతయు నిద్దురపట్టలేదు. రాత్రిమాత్రము నిద్దురపట్టినది. ఇదివరకు కాచినపాలు పుచ్చుకొంటిని. ఈరోజున పచ్చిపాలనేత్రాగితిని. బాగుగానేయున్నది. రాత్రి రెండు గ్లాసుల పాలుపుచ్చుకొంటిని.

14 7 1938 తేదీ గురువారము.

ఉదయము అయిదుగంటలకు విరేచనమయినది. ఏడుగంటలకు మందుపుచ్చుకొంటిని. 10 గంటలకు 3 గ్లాసులపాలు పుచ్చుకొని అజీర్తిమాత్ర వేసుకున్నాను. రాత్రి కూడ ఇట్టి ప్రకారమునే ఆచరించితిని.

15 7 1938 శుక్రవారము.

ఉదయమయిదు గంటలకు విరేచనమయినది. రాత్రి బాగుగా నిద్దురపట్టినది. ఉదయముననే విరేచనము కట్టుటకుమాత్ర వేసుకుంటిని. తదుపరి మందువేసుకొని అజీర్తిమాత్ర వేసుకొంటిని. 10 గంటలకు 3 గ్లాసు స్నరపాలు పుచ్చుకొంటిని. వెంటనే అజీర్తిమాత్రే వేసుకుంటిని. యీపగలంతయు నిద్దుర పట్టలేదు. కుటీప్రవేశ దినమునుండి వర్షము కురియుట చేతనో మరి ఇతరకారణముచేతనో దాహము వేయుట లేదు. రాత్రి మూడుగ్లాసులపాలు పుచ్చుకొని అజీర్తి మాత్ర వేసుకొంటిని.

16 7 1938 శనివారము.

రాత్రి 1 గంటకు విరోచనమయినది. అంతవరకు నిద్దుర పట్టలేదు. తదుపరి నిద్దురపట్టినది. ఉదయముమామూలుగా విరోచనమయినది. అజీర్తిగా యున్నందున ఈ రోజున వెన్న ఔన్సుమాత్రమే తింటిని. పాలుమూడు స్నరగ్లాసులు పుచ్చుకొంటిని. మధ్యాహ్నము రెండు గంటలకు ఒక పెద్దవిరేచనమయినది. కలరామాత్ర వేసుకున్నాను. సాయంకాలము లేహ్యము, వెన్న, తేనె అజీర్తి చేసినందున తినుటమానివేసితిని. పాలుమాత్రం గ్లాసుపాలు పుచ్చుకుంటిని.

17 7 1938 ఆదివారము.

రాత్రి పదిగంటలకు నిద్దురపట్టినది. ఉదయము 3 గ్లా

సులు పాలుపుచ్చుకుంటిని. మందు మామూలుగానే సేవించితిని. మధ్యాహ్నము 2 గంటలకు ఒక విరేచన మయినది. ఉదయము కూడ కొద్దిగా నిద్దుర పట్టినది. సాయంకాలము వెన్న అర్ధభాగమునే సేవించితిని. పాలు 3 గ్లాసులు పుచ్చుకొంటిని.

సోమవారము 18-7-1938.

రాత్రి 1 గంట లగాయితు 5 వరకు నిద్దురపట్టినది. ఉదయ మయిదుగంటలకు విరేచన మయినది ఉదయము 7 గం. మామూలుగా వెన్న మొదలగునవి. పుచ్చుకుంటిని. 10 గంటలకు మూడున్నరగ్లాసులు పుచ్చుకుంటిని. సాయంకాలముకూడా మందు పాలు మామూలుగానే పుచ్చుకుంటిని.

మంగళవారము 19-7-1938.

రాత్రి 12 గంటలకు అజీర్తి విరేచనమయినది. ఉదయము అజీర్తివిరేచనముగాక బాగుగానే అయినది. ఉదయముమందు 7 గంటలకు వేసుకుంటిని. తదుపరి వెన్న తేనె కూడ పుచ్చుకుంటిని 10 గంటలకు3 గ్లాసులున్నర పాలుపుచ్చుకుంటిని రాత్రి 2 గంటలు మొదలు 7 గం. వరకు నిద్దురపట్టినది. సాయంకాల మూఁడుగంటలకు విరేచనమయినది. తదుపరి అజీర్తి కనుపించినది. కలరామాత్ర వేసుకుంటిని. రాత్రి 9 గంటలకు కడుపుపొంగినది. శుంఠి, సైంధవలవణము, జీలకర్ర పిట్లచూర్ణము పుచ్చుకొనగా తగ్గినది.

బుధవారము 20-7-1938.

రాత్రి 9 గంటలు లగాయితు 4 గంటలవరకు నిద్దుర పట్టినది. ఉదయము మామూలుగా మంచి విరేచనమయినది. 7గం.కు మందు పుచ్చుకొని పరుండగా 9 గం. వరకు నిద్దుర పట్టినది. 10 గం. పాలు మూడుగ్లాసులవరక్కు పుచ్చుకుంటిని. మధ్యాహ్నము మూడుగంటలకు అజీర్తి విరేచనమయినది. కలరామాత్ర వేసుకున్నాను. సాయంకాలము మందు వగైరా మామూలుగా సేవించితిని.

గురువారము 21_7_1938.

రాత్రి 10 గంటలు లగాయితు ఉదయము 5 గం.వరకు నిద్దురపట్టినది. ఉదయము మామూలువిరేచన మయినది. తదుపరి 7గం. మందుపుచ్చుకొంటిని. అప్పటినుంచి 10 గం. వరకు నిద్దుర బాగుగా పట్టినది. పాలు మూడున్నర గ్లాసుల పుచ్చుకుంటిని. మధ్యాహ్నము 3 గం. అజీర్తి విరేచన మయినది. తరువాత కలరామాత్ర వేసుకుంటిని. మందు వగైరా అన్నియు మామూలుగానే సేవించితిని.

శుక్రవారము 22_7_1938.

రాత్రి బాగుగా నిద్దురపట్టినది. ఉదయము మామూలువిరేచనమయినది. మధ్యాహ్నము అజీర్తివిరేచనము అగు చుండుటవలన ఆవిరేచనము కాకపోవుటకు కలరామాత్రవేసుకుంటిని. మందు, వెన్న, తేనె, పాలు మామూలుగానేపుచ్చుకుంటిని. సాయంకాలము మామూలుగానే ఔషధము మున్నగునవి సేవించితిని.

శనివారము 23-7-1938.

రాత్రి 10 గం. లగాయితు బాగుగా నిద్దురపట్టినది. ఉదయము మామూలు విరేచన మయినది. తదుపరి కలరా మాత్రి వేసుకొంటిని. ఈమాత్ర వేసుకొనుటవలన పగటి పూట నిద్దురపట్టుటలేదు. 4 గం.కు విరేచనమైనది. తదుపరి కలరామాత్ర వేసుకుంటిని. ఉదయాస్తమానములు మందు మున్నగునవి మామూలుగానే పుచ్చుకుంటిని.

ఆదివారము 24-7-1938.

రాత్రి 10 గం. లగాయితు నిద్దురపట్టినది. ఉద మామూలుగనే విరేచనమైనది. ఉ. 8 లగాయితు వరకు నిద్దురపట్టినది. 3 గ్లాసులు పాలున్ను మందు ఉదయాస్తమానములు సేవించితిని.

సోమవారము 25-7-1938.

రాత్రి సామాన్యముగా నిద్దురపట్టినది. ఉదయము విరేచనమైనది. మధ్యాహ్నము విరేచనమైనది. ఉదయాస్తమానములు మందు మున్నగునవి సేవించితిని.

మంగళవారము 26-7-1938.

రాత్రి సామాన్యముగా నిద్దురపట్టినది. ఉదయము మామ్మూలుగా విరేచనమైనది. ఉదయము సామాన్యముగా నిద్దురపట్టినది మధ్యాహ్నము విరేచనము కాలేదు మందు మున్నగునవి సేవించితిని.

బుధవారము 27-7-1938.

రాత్రి 3 గం. లగాయితు 6 గంటలవరకు నిద్దురపట్టినది ఉదయము విరేచనమైనది. 8 గం. లగాయితు 10 గం. వరకు నిద్దురపట్టినది, నిన్న సాయంకాలము ఈ వేళ ఉదయము, విరేచనము కట్టుటకు మాత్ర వేసుకోనందున 3, 3½ గం, 2 విరేచనము లయినవి. మాత్ర వేసుకొంటిని. సాయంకాలము మందు, తేనె, వెన్న అర్థభాగముగనే పుచ్చుకొంటిని గ్లాసు పాలు పుచ్చుకుంటిని.

గురువారము 28-7-1938

రాత్రి సామాన్యముగా నిద్దురపట్టినది. ఉదయము సామాన్యముగా నిద్దురపట్టినది. 12 గం.కు విరేచనమైనది. ఉదయాస్తమానములు పాలు మున్నగునవి సేవించితిని.

శుక్రవారము 29-7-38

రాత్రి బాగుగా నిద్దురపట్టినది. ఉదయము విరేచనమైనది, ఉదయముకూడా బాగుగానే నిద్దురపట్టినది. మధ్యాహ్నముకూడా నిద్దురపట్టినది. ఉదయాస్తమానములు మందు సేవించితిని. సాయంకాలము 5 గం.కు అజీర్తి విరేచనము పెద్దది అయినది.

శనివారము 30-7-38.

రాత్రి 2 గంటలు నిద్దురపట్టినది ఉదయము విరేచనమయినది. 2 గంటలకు అజీర్తివిరేచన మయినది, ఉదయాస్తమానములు వెన్న, తేనె మానివేసితిని, మందు పుచ్చుకుం

టిని- విరేచనముకట్టుటకు 2 పూటలు మాత్రలువేసుకుంటిని పాలు పుచ్చుకొంటిని-

31-7-38 ఆదివారము

రాత్రి సామాన్యముగా నిద్దురపట్టినది. ఉదయాస్తమానములు మందు తీసుకుంటిని. తేనె వెన్న మానివేసితిని. అందుచే ఉదయము మాత్రమే విరేచనమయినది. పాలు మామూలుగానే పుచ్చుకుంటిని. పగటిపూట 3 గం. నిద్దురపోతిని. విరేచనము కట్టుటకు రెండుపూటలు మందు సేవించితిని.

1-8-1938 సోమవారము

రాత్రిరెండున్నరగంటలు నిద్దురపట్టినది. కాలవిరేచనము ఉదయమయినది. ఉదయాస్తమానములు వెన్న తేనె మానివేసి లేహము తీసుకుంటిని. విరేచనము కట్టుటకు మాత్ర వేసుకొనలేదు. పాలు మామూలుగానే పుచ్చుకుంటిని. పగటిపూట 2 గం. నిద్ధురపట్టినది.

2-8-1938, మంగళవారము

రాత్రి 3గం. నిద్దురపోతిని. ఉదయము కాలవిరేచనము గట్టిగా అయినది. ఈ 3రోజులు వెన్న తేనె మాని వేసినందున అజీర్తిచేయక బాగుగానే యున్నది. ఇదివరకు వెన్న తేనె లేహము వేరువేరుగా సేవించుచుంటిని. అందుచే అజీర్తిచేయుచున్నదనితలచి ఈమూడు వస్తువులను వెన్న తేనె 1కి ఔన్సు చొ॥న లేహము

మామూలు ప్రకారం బాగుగాకలిపి ఉదయాస్తమాన ములు పుచ్చుకుంటిని. పాలు మామూలుగానే పుచ్చు కుంటిని. సాయంకాలము 6గం అజీర్తి విరేచనమైనది.

3-8-1938 బుధవారము

రాత్రి 3గం. మొదలు 6 గ. వరకు నిద్దురపట్టినది. ఉదయము కాలవిరోచనమయినది. 8గం. మొదలు 10 గం.వరకు నిద్దురపట్టినది. రాత్రి క్రితం శని, ఆది, సోమవారములు తేనె, వెన్న మానివేసినందున అజీర్తి లేదు. నిన్న మామూలుగా కలిపిపుచ్చుకొనగా అజీర్తి చేసినది. అందుచే అజీర్తి చేయుగుణము వెన్నయం దున్నదని తలచి వెన్నమానివేసి తేనె ఉదయాస్తమాన ములు పుచ్చుకుంటిని. పాలుపూటకు 4 గ్లాసులు చొ॥ 2 పూటలు పుచ్చుకుంటిని. క్రితం నాలుగురోజులనుంచి విరోచనము కట్టుటకు మందు వేసుకొనలేదు.

4-8-1938 గురువారము

రాత్రి నిద్దురపట్టలేదు. ఉదయము కాలవిరేచనమయి నది. 8 గం. మొదలు 12 గం. వరకు నిద్దురపట్టినది. ఉదయాస్తమానములు పాలు 4 గ్లాసులచొ॥ పుచ్చు కుంటిని. తేనె, లేహము మామూలు ప్రకారము పుచ్చుకొంటిని.

5-8-1938. శుక్రవారము

రాత్రి 4 గం. మొదలు 7 గంటలువరకు నిదురపట్టినది. ఉదయము విరేచనము బాగుగా కాలేదు. ఉదయము తేనె

లేహముమామూలుగానే పుచ్చుకుంటిని పాలుకూడ నాలుగు గ్లాసులు పుచ్చుకుంటిని. సాయంకాలము ఉదయముమువిరేచనము కానందున వెన్న ఔన్సు తేనె ఔన్సు లేహము పుచ్చుకుంటిని. పాలు 4 గ్లాసులు పుచ్చుకుంటిని.

6-8-1938. శనివారము

రాత్రి 9 గం. అజీర్తివిరేచనమయినది. రాత్రి 4 గంటలు నిదురపట్టినది. ఉదయము కొద్దివిరేచనమయినది. తేనె 2 ఔన్సులు పాలు ఉదయాస్తమానములు మామూలుగానే అనగా 4 గ్లాసులు చొ. న పుచ్చుకుంటిని.

7-8-1938. ఆదివారము

రాత్రినిద్దురపట్టలేదు ఉదయము మామూలు విరేచనమయినది. పగలు 2 గం. నిద్దురపట్టినది. ఉదయాస్తమానములు తేనె 2 ఔన్సుల చొ. న పాలు 4 గ్లాసుల చొ. న పుచ్చుకుంటిని.

8-8-1938. సోమవారము

రాత్రి 4లగాయితు 5½ గం వరకు నిద్దురపట్టినది. ఉదయము మామూలు విరేచనమయినది. ఉదయం 9 గం.నుండి ఒంటిగంటవరకు నిద్దురపట్టినది. ఉదయాస్తమానములు మందు పాలు తేనె నిన్నటి ప్రకారమునే సేవించితిని.

9-8-1938. మంగళవారము

రాత్రి 2 గంటలు నిదురపట్టినది. ఉదయము కాలవిరేచనమయినది. పగటిపూట 4 గం. నిదురపట్టినది. పాలు

పూటకు 4 గ్లాసులచొ॥ 2 పూటలు పుచ్చుకొంటిని తేనెమందు కూడ మామూలు ప్రకారముగానే పుచ్చుకుంటిని.

10-8-1938 బుధవారము.

రాత్రి 4 గంటలు నిద్దురపట్టినది ఉదయము కాలవిరే చనమయినది. పగటిపూట 4 గంటలు నిదురపట్టినది. పాలు మందుమామూలుప్రకారనే తేనె ఉదయము మాత్రము తీసుకుంటిని.

11-8-1938. గురువారము

రాత్రియెంతమాత్రము నిద్దురపట్టలేదు. ఉదయము విరేచనమయినది. ఉదయము 8 1/2 లగాయితు 2 వరకు నిదుర పట్టినది తేనె పాలు ఔషధము మామూలుప్రకారము నేపుచ్చుకుంటిని.

12-8-1938. శుక్రవారము

రాత్రినిదురయెంతమాత్రము పట్టలేదు ఉదయముకాల విరేచనమయినది. 10 1/2 గం లగాయితు 1 1/2 వరకునిద్దుర పట్టినది. పాలు తేనె లేహ్యము ఉదయాస్తమానములుమామూలుప్రకారమే పుచ్చుకుంటిని.

13—8—1938 తేదీ శనివారము.

రాత్రి 1 గంటకు నిద్దురపట్టినది. ఉదయము కాలవిరే చనమయినది. పగలు 4 గంటలు నిద్దురపట్టినది. పాలు తేనె, లేహ్యము మామూలుప్రకారం పుచ్చుకుంటిని.

14 8 1938 తేదీ ఆదివారము.

రాత్రి ఎంతమాత్రము నిద్దురపట్టలేదు. ఉదయము కాల విరేచనమయినది. ఉదయము 11 గంటలవరకు కాళ్లు చేతులులాగుట, నిద్దురపట్టకపోవుట, కడుపులో ఉడుకు ఎక్కువ వ్యాకులముగా మనస్సుయుండుట మూత్రము వెళ్ళకుండుట ఉండగా ఒక బత్తాయిపండు పుచ్చుకుంటిని. తదుపరి రమారమి 2 గంటలునిద్దురపట్టినది. ఈగుణములు గలుగుటకు యెండలుతీక్ష్ణముగాయుండుట చేతయని యూహింతును.

15 8 1938 తేదీ రాత్రి నిద్దురపట్టలేదు. ఉదయము కాల విరేచనమయినది. ఈరోజుఉదయము నిన్నటిరోజుగుణ ములు కనుపించి ఇదివరకుకంటె యెండ ఉడుకు యెక్కు వగాయున్నందున ఉదయము 11 గం॥లకు 2 బత్తాయి కాయలు పుచ్చుకుంటిని. పుచ్చుకొనగా మూడుగంటల వరకు బాగుగా నిద్దురపట్టినది.

16 8 1938 తేదీ మంగళవారము.

రాత్రి 2 గంటలులోపుగా నిద్దుర పట్టినది. ఉదయము కాలవిరేచనమయినది. పగటిపూట 2 గంటలు నిద్దుర పట్టినది. పాలు తేనె లేహ్యముమామూలు ప్రకారమే పుచ్చుకుంటిని.

17 8 1938 తేదీ బుధవారము.

రాత్రి 1 గంట నిద్దురపట్టినది. ఉదయము కాలవిరేచన మయినది. తెల్లవారుఝామున 3 గం.కు కుటీరమును విడచి ఇవతలకు వచ్చివేసితిని. 10 గం.కు నిమ్మకాయ

చారు, పాతఉసిరిక పచ్చడి, ధనియాల కారం, శొంఠి పొడుము వేసుకొని అన్నము తింటిని. రాత్రికూడా అదేప్రకారము భోజనము స్వల్పముగా చేసితిని. ఈరోజున తూకము వేయగా కుటీప్రవేశ సమయమందు తూచిన తూనికకు 15 తులములు తగ్గితిని.

18 8 1938 గురువారము

గతరాత్రి 10 గం. లగాయతు ఉదయంవరక్కు నిద్ర గాఢంగా పట్టినది. యీరోజున ఉదయం బీరకాయ కూర, చారు, మజ్జిగ వేసుకుని భోజనముచేయగా నిన్న టికంటే కొద్దిగా అన్న హితవు కలిగినది.

ఈప్రకారము క్రమక్రమముగా వారం రోజులకు మామూలు భోజనమువలె ఆవ, గుమ్మడి నూనెలతో వెనుకటి రీతి భుజించుచు 4 రోజులు గడచినపిదప సైకిలిమీద తిరుగు చుంటిని. సెప్టెంబరు 1 వ తారీఖున తూనిక వేయగా 3 పౌ. 15 తులములు బరువు హెచ్చినది. తిరిగి 15-9-38 తారీఖున తూచుకొనగా 3 పౌనులు బరువు పెరిగితిని. బయటకు వచ్చి నది మొదలు సైకిలి ప్రయాణముచేయుటవలనగాని లేనియెడల చాలవరకు బరువు హెచ్చియుండును. ఇట్లు తిరుగుచున్నను శరీరకాంతి మునుపటికంటె చాలవరకు హెచ్చినది. రక్తము పూర్తిగాపట్టి అపరిమితమగు జఠరాగ్ని పుట్టినది. ఇదివరకు 2, 3 మైళ్లు సైకిలిమీద తిరిగినయెడల చాల ఆయాసముగా యుండెడిది. ఇప్పుడు రోజు 1కి 50, మైళ్ళవరకు ప్రయాణము చేసిన ఏవిధమయిన ఆయాసము గలుగుటలేదు. వయస్సు 53 వ సంవత్సరము.

అనుబంధము 3.

శ్రీ

ప్రసవవైద్యము.

అను

ప్రసూతితంత్రము

లోని యంత్ర - శస్త్ర చిత్రములు.



1 అంకుశముఖ శలాకాయంత్రము.




2 ముకుళాగ్రము యంత్రము.




3 నాడీయంత్రములు.




4 కోలాస్థిదలముఖ యంత్రము.




5 మసూరదళముఖ యంత్రము.




·6 బడిశముఖ యంత్రము.




7 ధూమనాడీ యంత్రము.



8 బడిశ శస్త్రము.




9 సఖ శస్త్రము.



10 దంతశంకు శస్త్రము.



11 వేతసపత్రశస్త్రము.




12 సర్పముఖయంత్రము



13 దకోదర నాడీయంత్రము



14 పరిమార్జనయంత్రము



15 సూచీ శస్త్రము.




16 వ్రణవస్తి యంత్రము.




17 ముద్రికా శస్త్రము.



18 శరపుంఖ యంత్రము.



19 కుఠారికా శస్త్రము.




20 ఉత్పలపత్రిక శస్త్రము.



వ్రీహిముఖ శస్త్రము.




22 త్రికూర్చికా శస్త్రము.



౨౩ ఋక్షముఖస్వస్తిక యంత్రము.



24 సింహముఖస్వస్తిక యంత్రము.





25. దకోదరనాడీ యంత్రము.



[illegible]

డా॥ ముదుంబ లక్ష్మీదేవి గారి వంశవృక్షము

మరంగంటి లక్ష్మీనరసింహాచార్యులు గారు — భార్య రంగమ్మగారు
(గ్రంథకర్త్రి పితామహులు) (గ్రంథకర్త్రి పితామహి)

- ...దాచార్యులు ...గారు (...వివాహి... ...సంతానం...)
- పార్థసారధి ఆచార్యులు గారు (గ్రంథకర్త్రి తండ్రిగారు) భార్య [illegible]మ్మగారు
- డా. శేషాచార్యులు గారు భార్య సీతమ్మ గారు
- న. చ. [illegible]మ్మగారు
- న. చ. లక్ష్మీ[illegible]మ్మగారు

పార్థసారధి ఆచార్యులు గారి సంతానం:

- డా॥ ముదుంబ లక్ష్మీదేవి గారు (గ్రంథకర్త్రి) ...ర్తగారు డా. ముదుంబ కొండ...ఆచార్యులు గారు గ్రంథకర్త
- రంగనాయకమ్మగారు
- డా. రామచంద్రాచార్యులు గారు
- డా. కృష్ణమాచార్యులు గారు
- సుభద్రాదేవి గారు
- శ్రీనివాసాచార్యులు గారు
- [illegible] వల్లిగారు
- అమృత[illegible] గారు

డా॥ ముదుంబ లక్ష్మీదేవి గారి సంతానం:

- ...రంగనాయకీదేవి గారు [గ్రంథకర్తల పుత్రిక]
- నరసింహ పార్థసారథి ఆచార్యులు గారు [గ్రంథకర్తల పుత్రుడు]

డా॥ ముడుంబ దొడ్డయాచార్యులుగారి వంశవృక్షము

ముడుంబ దొడ్డయాచార్యులుగారు — భార్య సీతమ్మగారు
[గ్రంథకర్త పితామహులు] [గ్రంథకర్త పితామహి]

- నరసింహాచార్యులుగారు [గ్రంథకర్త తండ్రిగారు] భార్య వెంకటమ్మగారు (గ్రంథకర్త తల్లిగారు)
- కృష్ణమాచార్యులు గారు
- శేషాచార్యులు గారు
- రంగాచార్యులు గారు
- వంగల రాఘమ్మగారు
- చింత[illegible] వెంకటమ్మగారు

నరసింహాచార్యులుగారు – వెంకటమ్మగారు సంతానము:

- డా॥ ముడుంబ దొడ్డయాచార్యులుగారు (గ్రంథకర్త) భార్య డా॥ ముడుంబ లక్ష్మీదేవిగారు [గ్రంథకర్త్రి]
- నరసింహాచార్యులుగారు
- వంగల సీతమ్మగారు
- [illegible]చార్యులుగారు ([illegible])
- పోలేటి సత్యవతీదేవిగారు
- [illegible]హాచార్యులుగారు
- [illegible]చార్యులుగారు

డా॥ ముడుంబ దొడ్డయాచార్యులుగారు – డా॥ ముడుంబ లక్ష్మీదేవిగారు సంతానము:

- [illegible]దేవిగారు (గ్రంథకర్తల పుత్రిక)
- నరసింహకృష్ణ[illegible]చార్యులుగారు (గ్రంథకర్తల పుత్రుడు)

మా వైద్య గ్రంథములు

భిషక్, వైద్యవిద్వాన్, విశారద, యల్. ఐ. యం. మున్నగు వైద్యపరీక్షల కుపయోగించునట్టియు, వైద్యమునందు అనుభవమును సంపాదించునట్టియునగు గ్రంథములు.

అపరేషను వైద్యము

అను

శల్యతంత్రము

([illegible]) వెల. రు. 3—0—0

పై పరీక్షలకు "శల్యతంత్రము" [illegible]గల గ్రంథము.

ఆయుర్వేద శల్యతంత్రము మొదలు చివరి వఱకు విడిపడినవిస్మృత భాగము, అర్శస్సు, భగందరము, బుద్దమున్నగు సమస్త వ్యాధులఅపరేషనులు పూర్తిగా ప్రాచీనాయుర్వేద వైద్యులకు తెలియునట్టు తెలుగులో వివరింపబడినవి. అనంతరము పాశ్చాత్య శస్త్రవైద్యమున లేని జలూకా (జలగ చికిత్స) క్షారచికిత్స దాహ (మాడిపువ్వులు) చికిత్స మున్నగు విధానములు వివరింపబడినవి.

చివర సుమారు 40 అనుభవ శస్త్రచికిత్సలును, శవపరీక్ష (పోస్టుమార్టం) కేసును, మెడికల్ స్టోర్సులలో దొరకు శస్త్రఇంజక్షను, డ్రెస్సింగు, స్ప్లింట్సు, ఎనిమా, డూష్, మూత్రికస్లీ, పిచికారి వగైరా పరికరముల పేర్లు, వాటి ఉపయోగములు, ఖరీదులు వగైరాల పట్టీలను, శాస్త్రాది పరికరముల బొమ్మలును గలవు. అపరేషను వైద్యము చేయుటకు కావలసిన [illegible] [illegible] [illegible]రమును ఇచ్చివేయబడినది. అపరేషనులు చేయు విధానములు

వికారముల శోధనలు, జాగ్రత్తలు, ఉపచారములు, పథ్యాపథ్య వివరములు సమస్తము వివరింపబడినవి. ౩౫౨ పేజీల గొప్ప అపూర్వమైన వైద్యగ్రంథము. తెలుగులో ఇట్టి గ్రంథము ఇంతవరకు వెలువడియుండలేదు.

౨ ఇంజక్షను చికిత్స రు ౩-౦-౦

ఇంజక్షను వైద్యమును ఆయుర్వేద వైద్యులకు అలవరచునట్టి ఇంజక్షను గ్రంథము. ఇంజక్షను భేదములు, ఏయేవ్యాధులందు ఏయే ఇంజక్షనులు చేయవలసినదియు, ఇంజక్షను చేయువిధానములు, ఇంజక్షను ఉపకరణములు, ఇంజక్షను ఏంపూల్సు (చిన్న గాజుబుడ్లు) టాబ్లెట్లు (ఇంజక్షను బిళ్ళలు) ఇంజక్షను పొడర్లు వాటి ఉపయోగములు, అవి దొరకు స్థలములు వగైరాలును, వ్యాధివారీగా ఆయా ఇంజక్షనులు మున్నగు అన్ని విషయములను సంపూర్ణముగా వివరింపబడినవి. ౩౬౦ పేజీల గొప్ప గ్రంథము. తెలుగు భాషయందు ఇట్టి ఇంజక్షను గ్రంథము లేదు.

౩ కాయ చికిత్స రు ౩ ౦ ౦

చరక, సుశ్రుత, అష్టాంగహృదయ, భావప్రకాశాది గ్రంథములలోని చికిత్సలు వివరింపబడినవి. పంచకర్మలు, ఉపకర్మలు, ఆయుర్వేద, అల్లోపతీ పద్ధతుల సహితముగ సమస్తవ్యాధుల చికిత్సావిధానములు, ఔషధములు మున్నగు సమస్తవిషయములు వివరింపబడినవి.

4 రోగ విజ్ఞాన శాస్త్రము రు 300

మాధవ నిదానములో లేని త్రివిధోపాయములు, అష్టస్థాన పరీక్షలు, లక్షణ నిదానమును, ప్రతివ్యాధికిని ఆయుర్వేద, ఆంగ్లేయౌషధములు, సాధ్యాసాధ్యత్వ నిరూపణ, అరిష్టాద్యనేక విషయములు; థర్మామీటరు, స్టెతస్కోపు లెక్కించుటను మున్నగు అనేక వివరణములును గలవు.

5 శారీర శాస్త్రము రు 300

శ్రీ గణనాథసేనగారి ప్రత్యక్ష శారీరస్థవిషయ, చిత్రపట, ఆయుర్వేద అల్లోపతి సిద్ధాంత సహితము.

6 ద్రవ్యగుణ జ్ఞాన శాస్త్రము రు 300

అన్ని ఓషధీ ద్రవ్యముల నామగుణాదులు, ధాన్య, పప్పు, లోహ పదార్థాదికముల గుణాదులు, ఆయుర్వేద-ఆంగ్లేయ తోలయమానాది సమస్త విషయములు గలవు.

7 కాయకల్ప చికిత్స రు 300

శ్రీ మాలవ్యా పండితునకు హిమాలయ పర్వత ప్రాంతములందలి సిద్ధ యోగి చేయించిన కాయకల్పచికిత్స అంతరమును తెలియునట్లు వివరింపబడినది.

[illegible] ప్రయోగ్య[illegible] అనుభవపూర్వకముగా సిద్ధులచే చేయ
బడిన చికిత్సావిధానము కూడ ఇందు వివరింపబడినది.

ఈ గ్రంథములో [illegible] గుహాస్థులచే చేయబడిన, రసా
యన పద్ధతులతో కూడ [illegible] పాశ్చాత్యులు [illegible]
చేసిన పద్ధతులు వివరింపబడినవి. ఇట్టి [illegible] గ్రంథము ఇంతవరకు ఎవరి
చేతను వ్రాయబడియుండలేదు.

8	అగద తంత్రము	రు 3-0-0
9	రస తంత్రము	రు 3-0-0
10	ఆరోగ్యశాస్త్రము	రు 3-0-0
11	ప్రసూతి తంత్రము	రు 3-0-0
12	కౌమార భృత్యము	రు 3-0-0
13	వ్యవహార ఆయుర్వేదము	రు 3-0-0
14	శాలాక్యతంత్రము	రు 3-0-0
15	ఆయుర్వేద సంహితా చికిత్స	రు 3-0-0
16	ప్రాక్టికలు అను [illegible]	రు 3-0-0

చిరునామా:—

డా. [illegible] దొరస్వామినాయుడు

రేణిగుంట P. O. చిత్తూరుజిల్లా.

శ్రీనివాస ప్రెస్, రాజమండ్రి.